
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ప్రకాశం
ఆదివారం 13, ఆగస్టు 2017



పెళ్లి సందడి

- శ్రావణమాసంలో ముహూర్తాలు
- కళకళలాడుతున్న మండపాలు
- కళ్లు చెదిరే అలంకరణలు
- ఖర్చుకు వెనుకాడని ప్రజలు

వివరాలు సెంటర్ స్ప్రెడ్‌లో..



16

ఐపీఎస్ కాకుంటే రైతునయ్యేవాడిని!



భార్య అలివేలు అంకిత, కుమారుడితో ఎస్పీ సత్య ఏసుబాబు

- అమ్మానాన్నలే స్ఫూర్తి.. వారి ఆనందమే సంతృప్తి
- పుస్తకమే నేస్తం
- జాగింగ్ చేయడం ఇష్టం
- వృద్ధ దంపతుల కృతజ్ఞతలు కన్నీరు పెట్టించాయి
- 'ఆంధ్రజ్యోతి'తో ఎస్పీ బూసారపు సత్యఏసుబాబు



ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఒంగోలు

'అమ్మానాన్న అంటే ప్రాణం! వారే నాకు స్ఫూర్తి! వారిలాగానే మంచి రైతునవుదామనుకున్నా! ఎదిగే కొద్దీ నాలో పెరిగిన సామాజిక స్పృహ నన్ను సివిల్స్ వైపు అడుగులు వేయించింది! ఐపీఎస్‌కు ఎంపిక కాకపోయి ఉంటే మంచి రైతునయ్యే వాడిని!' అని జిల్లా ఎస్పీ బూసారపు సత్య ఏసుబాబు చెప్పారు. పోలీసు అధికారిగా ఉన్నప్పటికీ తన మనసు ఎప్పుడు వ్యవసాయంపైనే ఉంటుందని తెలిపారు. తన ప్రాథమిక విద్యాభ్యాసం నుంచి ఇప్పటి వరకూ జీవితంలో చోటు చేసుకున్న సంఘటనలు, కుటుంబ నేపథ్యం, అభిరుచులు, అలవాట్లు, సంతృప్తినిచ్చిన సంఘటనలను ఆయన 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో పంచుకున్నారు. ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి.

మాది తూర్పుగోదావరి జిల్లా పి.గన్నవరం మండలంలోని నరేంద్రవరం అనే ఒక మారుమూల గ్రామం. సాధారణ రైతు కుటుంబం. స్వగ్రామంలోని కెనడీ కాన్వెంట్‌లో 1998లో ప్రాథమిక విద్యాభ్యాసం ప్రారంభించాను. ముంగండిలో ప్రాథమికోన్నత

మిగతా 15వ పేజీలో

ఇసుకలో మస్కా



రామాయపాలెం రీచ్‌లో డ్రోజర్‌తో జల్లెడపై పోస్తున్న ఇసుక

- అమలు కాని నిబంధనలు
- యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు
- అనధికారికంగా రీచ్‌లు
- పలు చోట్ల యంత్రాల వినియోగం
- అమలు కాని నూతన ధరలు
- ఇష్టారాజ్యంగా వసూళ్లు
- పట్టించుకోని అధికారులు

15లో

ఇసుక విధానం మారింది. ధర నిర్ణయం జరిగింది. కానీ, జిల్లాలో మాత్రం పాత పద్ధతే కొనసాగుతోంది. ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారం అద్దంకి పట్టణానికి రూ. 700కు చేరాల్సిన ట్రక్కు ఇసుకకు ట్రాక్టర్ యజమానులు రూ. 1200 వసూలు చేస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో అయితే మరింత బాదుతున్నారు. మరోవైపు జిల్లావ్యాప్తంగా సర్కారు అనుమతించిన రీచ్‌లు 11 ఉండగా 100 ప్రాంతాల్లో అక్రమ క్వారీయింగ్ జరుగుతోంది. అధికారిక రీచ్‌లలో నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలను వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్రమ రవాణా, అధిక వసూళ్లను అడ్డుకోవాల్సిన అధికారులు ఆదిశగా చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది.

కుప్పకూలిన కర్నూలు

- తొలి ఇన్నింగ్స్‌లో 103 పరుగులకే ఆలౌట్
- రాణించిన ప్రకాశం బౌలర్లు
- 8 వికెట్లతో సత్తా చాటిన నవీన్

16లో



39 బస్ స్టేషన్‌లలో మినీ థియేటర్లు



- 21లోగా టెండర్లకు దరఖాస్తులు
- అర్హత ఉన్న వారికి 21 రోజుల్లో అనుమతి
- ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శశిధర్

2లో

రైతుకు బీమా కరువు

◆ నిలిచిన పథకాలు



వేటపాలెం: రైతులకు ఆసరాగా నిలిచే పలు పథకాలు నిలిచిపోయాయి. నాలుగేళ్లుగా పాడి పశువులకు బీమా సౌకర్యం అమలు కావడం లేదు. దీంతో పశువులు ప్రమాదవశాత్తు కానీ, వివిధ వ్యాధులతో కానీ మరణిస్తే రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది.

క్షీరసాగరం, పశువుల బీమా అమలయ్యేది ఇలా...

క్షీరసాగరం, పశువుల బీమా పథకాల కింద ఒక్కో రైతుకు రెండు గేదెలకు బీమా సౌకర్యం వర్తిస్తుంది. పశువులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు బీమా పరిహారం రైతులకు అందుతుంది. క్షీరసాగరం పథకంలో 6, 7 నెలల గర్భం ఉన్న ఆవులు, గేదెలకు బీమా సౌకర్యం వర్తింపచేసే వారు. అయితే ఈ రెండు పథకాలూ సక్రమంగా అమలు కావడం లేదు.

బేడ్ పాలక్ బీమాకు మంగళం

గొర్రెల పెంపకందారులకు కేంద్ర ప్రభు త్వం అమలు చేసే బేడ్ పాలక్ బీమాకు మంగళం పాడేశారు. ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2014లో అమలు చేసింది. గొర్రెలు, మేకలు మేపుతూ యజమాని ప్రమాదవశాత్తు మృత్యువాత పడితే వారి కుటుంబానికి భేడ్ పాలక్ బీమా ఆసరాగా నిలిచేది. యజమానుల పిల్లలకు కూడా ఈ బీమా వర్తించే ది. అయితే ఈ పథకం రద్దుతో గొర్రెలు, మేకల పెంపకందారులు ఆందోళన చెందుతున్నారు.

మండలం పరిధిలో జీవాలు...

వేటపాలెం మండలం పరిధిలో తెల్ల పశువులు 512, నల్లపశువులు 6,873, గొర్రెలు 9,350, మేకలు 265, కోళ్లు 10,066 ఉన్నాయి.

ఎలాంటి ఉత్తర్వులు రాలేదు

పశువైద్యాధికారి పుష్పలత



పశువులకు బీమా చేయించాలని ప్రభు త్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. సబ్సిడీ గేదేలు, ఆవులు, ఎద్దుల వివరాలు, బీమా పథకాల గురించి రైతులు అడుగుతున్నారు. ప్రస్తుతం క్షీరసాగరం పథకం కింద దాణాను మాత్రమే రైతులకు అందజేస్తున్నాం. ప్రధానమంత్రి బీమా యోజన బ్యాంకు ల్లో ప్రవేశపెట్టిన తరువాత బేడ్ పాలక్ బీమా అమలు చేయడం లేదు.

39 బస్‌స్టేషన్లలో మినీ థియేటర్లు

◆ 21లోగా టెండర్లకు దరఖాస్తులు

◆ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శశిధర్

ఒంగోలు వ్యవసాయం: ఆర్టీసీ బస్‌స్టేషన్ల ఆవరణలో మినీ థియేటర్ల ఏర్పాటుకు 15 ప్లస్ 10 సంవత్సరాలు (25) అగ్రిమెంట్‌తో స్థలాలు లీజుకు ఇచ్చేందుకు టెండర్లు పిలుస్తున్నట్లు ఆర్టీసీ కమర్షియల్ అండ్ ప్రాజెక్ట్సు డైరెక్టర్ ఆర్.శశిధర్ అన్నారు. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ చాంబరులో శనివారం సాయంత్రం టెండర్‌దారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ 2016 జీవో నెంబర్ 122 ప్రకారం 4,000 చదరపు అడుగుల లోపు విస్తీర్ణంలో 199 సీట్లకు పరిమితం చేస్తూ మినీ థియేటర్‌ను నిర్మించుకోవచ్చని, తదనుగుణంగా ఆన్‌లైన్ టెండర్లను పిలిచినట్లు చెప్పారు. ఈ నెల 21లోగా టెండరు దరఖాస్తులు దాఖలు చేసుకోవాలని తెలిపారు. దీని కోసం సెక్యూరిటీ డిపాజిట్‌గా రూ.5 లక్షలు, దరఖాస్తు ఫీజు రూ.11,500లు టెండర్‌దారు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. టెండర్ వేసే వ్యక్తి తన వార్షిక టర్నోవర్ కోటి రూపాయలు ఉండాలని, అతని నెట్ ఎసెట్ వ్యాల్యూ రూ.50 లక్షలు ఉండాలన్న నిబంధన ఉందన్నారు. టెండర్ రాని వ్యక్తికి సెక్యూరిటీ డిపాజిట్ మొత్తాన్ని వెంటనే తిరిగి చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ థియేటర్‌ను 15 మీటర్ల ఎత్తుకు లోబడి, 20 శాతం స్థలాన్ని పార్కింగ్ కోసం కేటాయిస్తూ మూడు మీటర్లు మూడు వైపులా సెట్ బ్యాక్‌తో నిర్మించాల్సి ఉంటుందని తెలిపారు. తమ అంచనా కన్నా టెండర్ తక్కువ ధరకు కోడ్ చేస్తే తిరస్కరించే అధికారం ఆర్టీసీకి ఉందన్నారు. గతంలో థియేటర్ నిర్మాణానికి అనుమతులు రావాలంటే ఎనిమిది ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు పొందాల్సి ఉండేదన్నారు. నేడు ఆ పరిస్థితి లేదన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఈడీ శశిధర్

జాయింట్ కలెక్టర్ 21 రోజుల్లోనే అర్హత కలిగిన వారికి అనుమతులు ఇస్తారని తెలిపారు. దరఖాస్తులు కూడా జాయింట్ కలెక్టర్ ద్వారానే ఆన్‌లైన్‌లో చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సినీ థియేటర్లలో ఇతర వ్యాపార ప్రకటనల బోర్డులు పెట్టేందుకు వీలులేదని, ఇతర సినిమా హాళ్లలో ఉండే వ్యాపారాలు అయిన ఫుడ్ కోర్టులు, కూల్ డ్రింక్స్ తదితర అన్నింటిని నిర్వహించుకోవచ్చన్నారు. సైకిల్ స్టాండ్ కూడా ఏర్పాటు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కె.ఆదాం సాహెబ్, డిప్యూటీ సీటీఎం (ఎం అండ్ సీ) శేషయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ప్రభాకర రెడ్డి, ఏటీఎం కమర్షియల్ శ్రీమన్నారాయణ ఆయన వెంట ఉన్నారు. టెండర్ కోసం వచ్చిన కందుకూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఒంగోలు అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ అయినాబత్తిన ఘనశ్యాం, హైదరాబాద్ నుంచి సిద్దిక్, సాయికృష్ణ, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శిద్దా దంపతులకు సుజనా శుభాకాంక్షలు

◆ ఎంపీ కేశినేని నాని, జిల్లా నాయకుల హాజరు

◆ అల్పాహారం అందించిన శిద్దా కుటుంబం

ఒంగోలు కార్పొరేషన్ : రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు షష్టి పూర్తి మహోత్సవ సందర్భంగా సైన్స్ అండ్ టెక్నాలజి కేంద్ర సహాయ మంత్రి వై.వి.సుజనాచౌదరి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ప్రత్యేక హెలికాప్టర్‌లో ఒంగోలు విచ్చేసిన సుజనాచౌదరి, విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని నానిలు శిద్దా నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావుతో పాటు, ఆయన సతీమణి లక్ష్మీపద్మావతి, తనయుడు సుధీర్ సుజనా చౌదరిలకు ఘనంగా స్వాగతం పలికారు. తమ కుటుంబసభ్యులను పరిచయం చేసిన శిద్దా తన వియ్యంకుడు శ్రీనివాసరావును ఆయనకు పరిచయం చేశారు. అనంతరం శిద్దా కుటుంబసభ్యులు అందించిన అల్పాహారాన్ని స్వీకరించిన సుజనా విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం ఒంగోలులో జరిగిన శిద్దా షష్టిపూర్తి మహోత్సవ వేడుకలకు రావాల్సి ఉందని, అయితే పార్లమెంట్ సమావేశం, ఉపరాష్ట్ర పతి వెంకయ్యనాయుడు ప్రమాణ స్వీకారం ఉన్నందున హాజరు కాలేకపోయానన్నారు. శిద్దా దంపతులు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖ, సంతోషాలతో జీవించాలని ఆయన ఆశీర్వదించారు. ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ నిజాయితీ కలిగిన మంచి మనిషి శిద్దా అన్నారు. ఆయనను కలుసుకోవడం సంతోషంగా ఉందని, మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఎమ్మెల్యేలు డాక్టర్ స్వామి, ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి, యువ నాయకులు కరణం వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్, లిడ్‌క్యాప్ ఛైర్మన్ గూడూరి ఎరిక్షన్‌బాబు, డెయిరీ ఛైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ మన్నం శ్రీధర్‌బాబు పలువురు సుజనా చౌదరి వెంట ఉన్నారు. కార్యక్రమంలో భాగంగా శిద్దా కుటుంబసభ్యులు విచ్చేసిన అతిథులను శాలువాలు కప్పి గౌరవించారు. అనంతరం సుజనాచౌదరితో పాటు, కేశినేని నానిలు బీజేపీ మాజీ అధ్యక్షుడు, పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పాటిబండ్ల గోపాలస్వామి నివాసానికి వెళ్లి పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సుమారు గంటన్నర పాటు సుజనాచౌదరి పర్యటన సాగగా, అనంతరం ఏబీఎం కళాశాల వద్ద నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో తిరిగి విజయవాడ బయలుదేరి వెళ్ళారు.



శిద్దా దంపతులకు బొకే ఇచ్చి శుభాకాంక్షలు చెబుతున్న కేంద్ర సహాయ మంత్రి సుజనాచౌదరి



పాటిబండ్ల గోపాలస్వామితో మాట్లాడుతున్న సుజనాచౌదరి

కేంద్ర మంత్రి సుజనా చౌదరికి ఘనస్వాగతం

ఒంగోలు క్రైం : విజయవాడ నుంచి హెలికాప్టర్‌లో ఒంగోలు విచ్చేసిన మంత్రి సుజనా చౌదరికి ఏబీఎం కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి, ఆయన తనయుడు కరణం వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్, శిద్దా సుధీర్‌బాబు, పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ మన్నం శ్రీదర్, ఆర్డీవో కె.శ్రీనివాసరావు, పలువురు అధికారులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఉదయం 11 గంటలకు వచ్చిన ఆయన తిరిగి 12.15కు అదే హెలికాప్టర్‌లో విజయవాడ వెళ్ళారు. ఆయన వెంట విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని తదితరులు ఉన్నారు.

జిల్లాకు భారీ వర్ష సూచన

అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్ : రుతుపవనాల ప్రభావంతో జిల్లాలో రానున్న 48 గంటల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ ఆదేశించారు. ఆ మేరకు శనివారం రాత్రి పత్రికా ప్రకటనను విడుదల చేశారు. కోస్తాతీర ప్రాంత అధికారులతో పాటు అన్ని మండలాల స్థాయి అధికారులు మండల కేంద్రాల్లోనే ఉండి పరిస్థితులను సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాజ్‌వేలు, లో లెవల్ బ్రిడ్జిల వద్ద పరిస్థితులను గమనించి ప్రయాణాలు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ 1077, ఫోన్ నెంబరు 08592-281400ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రెస్టారెంట్లలో మద్యం అమ్మితే కఠిన చర్యలు

ఎక్సైజ్ ఎస్సై కోటేశ్వరరావు

అద్దంకి: రెస్టారెంట్లలో మద్యం అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ ఎస్సై కోటేశ్వరరావు హెచ్చరించారు. ఆంధ్రజ్యోతిలో శనివారం ప్రచురితమైన బార్లా...రెస్టారెంట్లు అనే కథనానికి ఎక్సైజ్ అధికారులు స్పందించారు. అద్దంకి సర్కిల్ పరిధిలోని అద్దంకి మండలం ధర్మవరం, బల్లికురవ మండలం ముక్తేశ్వరం, సూరేపల్లి తదితర గ్రామాల్లో దాడులు నిర్వహించి మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్న అనుమానం ఉన్న ప్రాంతాల్లో పరిశీలించారు. అద్దంకి పట్టణంలోని అన్ని వైన్ షాపులలో తనిఖీలు చేసి లూజు విక్రయాలు చేయరాదని హెచ్చరించారు. దర్శి రోడ్డులోని గుండ్లకమ్మ సమీపంలో మద్యం షాపు పక్కన రెస్టారెంటు నిర్వహిస్తున్న నేపథ్యంలో పరిశీలించి రెస్టారెంట్ నిర్వాహణ నిలిపివేయించినట్లు తెలిపారు. మద్యం షాపులకు పక్కనే ఉన్న రెస్టారెంట్లలో కూడా ఎట్టి పరిస్థితుల్లో మద్యం అమ్మకాలు అనుమతించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. గ్రామాలలో మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం వస్తే తక్షణమే దాడులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ధర్మవరంలో బెల్ట్ షాపుల వద్ద కలిగే అనర్థాలను ప్రజలకు వివరిస్తూ చైతన్యం చేసేందుకు ర్యాలీ నిర్వహించారు. అక్రమ మద్యం విక్రయాలను నిలిపివేసేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని సూచించారు.

సోషల్ మీడియాలో వేధిస్తున్న యువకుడి అరెస్టు

టంగుటూరు: సోషల్ మీడియాలో బాలికను వేధింపులకు గురిచేస్తున్న యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సింగరాయ కొండ సీఐ భీమానాయక్, టంగుటూరు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. టంగుటూరుకు చెందిన 17 ఏళ్ల బాలిక తన కుటుంబ సభ్యులతో కలసి తిరుపతి వెళ్లింది. అదే సమయంలో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన చింతపల్లి బాబూవర ప్రసాద్ తన స్నేహితులతో కలసి తిరుపతి వెళ్లాడు. దేవస్థానంలో ఆ బాలికను చూశాడు. గోత్రనామాలు చదివే సమయంలో ఆ బాలిక పేరు తెలుసుకున్నాడు. ఫేస్‌బుక్ ద్వారా ఆమెకు పరిచయమయ్యాడు. తాను ఎస్సై కుమారుడినని, కోటీశ్వరుడినని నమ్మబలికాడు. ప్రేమపేరుతో ఆమెను సొంతం చేసుకోవాలని పథకం వేశాడు. బాలిక అభ్యంతరం చెప్పడంతో బలవంత పెట్టాడు. తనను కాదంటే ఆత్మహత్యకు పాల్పడతానని బెదిరించాడు.



వివరాలను వెల్లడిస్తున్న సీఐ భీమానాయక్, వెనుక నిందితుడు

తాను పేదింటి ఆడపిల్లనని, మేము ముగ్గురు ఆక్కాచెల్లెళ్లమని, ఏదైనా జరిగితే కుటుంబం పరువు పోతుందని, తమను వదిలివేయాలని బతిమాలింది. అయినా తనను ప్రేమించాల్సిందేనని భయపెట్టాడు. స్నేహం ముసుగులో బాలిక నుండి ఆమె పూర్తి సమాచారం తెలుసుకున్న అతను నేరుగా ఆమె చదువుతున్న కాలేజీ వద్దకు వెళ్లాడు. ఆదివారం తాను చదువుకుంటున్న క్యాంపస్ నుండి బయటకు వచ్చిన ఆమెను వెంబడించాడు. ఆమె ఫొటోలు తీసి వాటిని అందరికీ పెడతానని బ్లాక్‌మెయిల్‌కు దిగాడు. ఇంతటితో అతడి ఆగడాలు ఆగలేదు.

ఆరు నెలలక్రితం నేరుగా టంగుటూరులోని ఆబాలిక ఇంటికి వెళ్లాడు. ఆమె చేయిపట్టుకోబోగా ఆమె కేకలు వేయడంతో పరారయ్యాడు. ఏ డాదిన్నరగా యువకుడి ఆగడాలకు అంతులేకుండా పోతోంది. రాత్రిళ్లు తీసిన వీడియో పుటేజ్‌లు, వీడియో చాట్ ఫొటోలను యూట్యూబ్, ఫేస్ బుక్, ఈమెయిల్‌లో పంపిస్తానని బెదిరిస్తూ ఆ కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేశాడు. బెదిరించి బాలిక ఫొటోలు కొన్ని తీశాడు. తనను కాదంటే తీసిన ఫొటోలను మీ అక్క, బావకు, తండ్రికి, స్నేహితులకు పెట్టి అల్లరిపాలు చేస్తానని ఆమెను మానసిక వేదనకు గురిచేశాడు.

బాలిక పేరుపై ఫేక్ ఎఫ్‌బీ, ఈమెయిల్ చాట్ సృష్టించి ఆబాలిక పేరునే అందరికీ ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపాడు. అసభ్యకర వీడియో, ఆడియో క్లిపింగ్స్ పెట్టాడు. పరిస్థితి చేయిదాటిపోతోందని భావించిన కుటుంబ సభ్యులు అతడిని బతిమాలారు. అయినా యువకుడిలో మార్పురాలేదు. దాంతో విధిలేని పరిస్థితుల్లో పోలీసులను ఆశ్రయించారు. ప్రత్యేక పోలీస్ బృందం ఆధునిక సాంకేతికత సాయంతోనే నిందితుడిని గుర్తించి పట్టుకుంది.

2900 కన్‌సెషన్ పాస్‌ల విక్రయం

గిద్దలూరు : గిద్దలూరు ఆర్టీసీ డిపో పరిధిలో గత నెల రోజుల వ్యవధిలో 2900 కన్‌సెషన్ బస్ పాస్‌లను విక్రయించినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ విజయ్‌కుమార్ తెలిపారు. ఇందులో 1350 క్యాట్ కార్డులు, 1550 వనితా కార్డులు ఉన్నాయన్నారు. క్యాట్ కార్డుల అమ్మకాల్లో రీజియన్‌లో గిద్దలూరు డిపో మొదటి స్థానంలో ఉందన్నారు. మొత్తం 10 వేల కన్‌సెషన్ బస్ పాస్‌లు విక్రయించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు చెప్పారు. రాయితీల వల్ల కలిగే లాభాల గురించి ప్రజలలో నిత్యం అవగాహన కల్పిస్తున్నామన్నారు.

ఉపకారవేతనాల ఊసేది?

- గత ఏడాదివే ఇంకా అందని వైనం
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

కొమరోలు : ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలు విద్యార్థులకు సరైన సమయంలో అందడం లేదు. వాటి కోసం విద్యార్థులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను మీ సేవా కేంద్రాల వద్ద పొందడంతో పాటు, ఉపకార వేతనాల మంజూరుకు గుర్తింపు పొందిన బ్యాంకుల్లో ఖాతాలను ప్రారంభించాల్సి ఉంటుంది. పిల్లలు ఇన్ని తిప్పలు పడినా వారికి లబ్ధి చేకూరడం లేదు.

అవసరమైన సమయంలో ఉపకార వేతనాలు పడకపోవడంతో నిరుపేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ప్రభుత్వం ఉపకార వేతనాలను అందిస్తుంది.

5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 9, 10వ తరగతుల బీసీ విద్యార్థులు ఉపకార వేతనాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. 5 నుంచి 8వ తరగతి వరకు చదివే బాలురకు ఏడాదికి రూ. 1000, బాలికలకు రూ. 1500, 9, 10 తరగతుల విద్యార్థులకు రూ. 2,250 మంజూరు చేయాలి. అయి



తే 2016-17 విద్యా సంవత్సరంలో ఉపకార వేతనాల కోసం మండలంలో దరఖాస్తు చేసుకున్న బీసీ విద్యార్థులకు బ్యాంక్ అకౌంట్లలో నగదు జమకాక ఇబ్బందులు పడుతున్నారు. డబ్బు జమ అయిందో, కాలేదో తెలుసుకోవడానికి విద్యార్థులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి త్వరగా ఉపకార వేతనాలను ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

సీఎం సహాయం నిధి చెక్కుల అందజేత

గిద్దలూరు : సీఎం సహాయ నిధి నుంచి మంజూరయిన చెక్కులను ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి శనివారం తన నివాస గృహంలో లబ్ధిదారులకు అందచేశారు. అర్ధవీడు మండలం బోగోలుకు చెందిన చేగిరెడ్డి చిన్న పోతిరెడ్డికి రూ. 2.17 లక్షలు, జింకా హరివరణ్‌రాజుకు రూ. 60 వేలు మంజూరయ్యాయి. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దప్పిలి విజయ భాస్కర్‌రెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

ఎస్‌టీఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం

గిద్దలూరు : యూటీఎఫ్ అనుబంధ సంస్థ అయిన స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌టీఎఫ్‌ఐ) 18వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ఎస్‌టీఎఫ్‌ఐ జెండాను జిల్లా కార్యదర్శి పి.రమణారెడ్డి ఆవిష్కరించారు. స్కూల్ టీచర్ల సమస్యల పరిష్కారానికి యూనియన్ చేసిన కృషిని వివరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు జి.రవీంద్రనాథరెడ్డి, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల సంఘ నాయకులు మురళీ మోహన్‌రెడ్డి, వేమయ్య, శ్యాయన్న, భాస్కర్‌రెడ్డి, రంగస్వామి, నాగరాజు పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్‌టీఎఫ్‌ఐ నాయకులు

కంభంలో గుట్కాషాపులపై దాడి

- ఆంధ్రజ్యోతి వార్తకు స్పందన

కంభం : పట్టణంలో పలు దుకాణాల్లో విక్రయిస్తున్న గుట్కా ప్యాకెట్ల అమ్మకాలపై శనివారం కంభం పోలీసులు దాడి చేశారు. సుమారు రూ. 5 వేల విలువ చేసే గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రజ్యోతి మినీలో ఈ నెల 6న 'కంభంలో జోరుగా గుట్కా అమ్మకాలు' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన ఎస్సై రామానాయక్ శనివారం తన సిబ్బందితో కలిసి కందులాపురం సెంటరులో ఓ షాపులో గుట్టుగా విక్రయిస్తున్న గుట్కా ప్యాకెట్లను, అలాగే గచ్చకాలువ వద్ద మరో బంకులో అమ్ముతున్న గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు.

8 మంది జూదరుల అరెస్టు

కొమరోలు : మండలంలోని అల్లినగరం గ్రామ పంచాయతీలో పేకాట ఆడుతున్న 8 మందిని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్సై ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. వారి నుంచి రూ. 2,570 స్వాధీనం చేసుకున్నామన్నారు. మండలంలో పేకాట, మట్కా ఆడినా, బెల్టుషాపులు నిర్వహించినా పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

ఏటీఎంల వద్ద రద్దీ

కంభం : బ్యాంకులకు శనివారం నుంచి మంగళవారం వరకు వరుస సెలవులు రావడంతో ఏటీఎంల వద్ద రద్దీ ఎక్కువైంది. డబ్బు అవసరమైన వారు ఏటీఎం సెంటర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. కంభంలో 10కి పైగా ఏటీఎం సెంటర్లు ఉండగా బ్యాంకు అధికారులు కొన్ని కేంద్రాల్లో నగదును ఉంచటంతో ఖాతాదారులకు ఇబ్బందిగా మారింది.

మహిళ ఆత్మహత్యాయత్నం

పామూరు : కుటుంబ సభ్యుల వేధింపులు భరించలేక ఓ మహిళ ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఈ సంఘటన శనివారం జరిగింది. ఏఎస్‌ఐ ఎస్టీ మీరాసాహెబ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రావిగుంటపల్లికి చెందిన ఎండ్లూరి సూరమ్మ(49) తన కుమారుడు, కోడలు ఆస్తికోసం మానసికంగా, శారీరకంగా వేధించడంతో ఎలుకల మందు తాగింది. వారిపై చర్యలు తీసుకోవాలని కోరడానికి పోలీసు స్టేషన్‌కు వచ్చి కుప్పకూలిపోయింది. దాంతో ఉలిక్కిపడిన పోలీసు సిబ్బంది హుటాహుటిన స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

వణుకు పుట్టిస్తున్న వానరులు

- వనం విడిచి జనంలోకి వస్తున్న కోతులు
- ఇళ్లలోకి చొరబడి దాడులు.. పట్టించుకోని అధికారులు

గిద్దలూరు టౌన్ : తరిగిపోతున్న అడవులు, పెరిగిన వాణిజ్య పంటలు, విపరీతమైన రసాయనిక ఎరువుల వాడకం, కానరాని పశువుల కొట్టాలు, అడుగంటిన భూగర్భ జలాలు . . ఇలా కారణాలు ఏవైనా వాటి ప్రభావం వల్ల వనంలో ఉండాల్సిన కోతులు జనంలోకి వస్తున్నాయి. వీధి రౌడీల్లా గుంపులు గుంపులుగా తిరుగుతూ దాడులు చేస్తున్నాయి. ఈ సమస్య ఏ ఒక్క గ్రామంలోనే కాదు. ప్రతి గ్రామంలోనూ ఉంది. దీంతో ప్రజలకు తలనొప్పిగా మారింది. పట్టణంతో పాటు ఏ ఊరిలో చూసినా ప్రజలు పొద్దున్నే లేచి తలుపు తీయాలంటే జంకుతున్నారు. కోతుల సమూహం ఎప్పుడు వచ్చి చొరబడుతుందోనని ఆందోళన చెందుతున్నారు. వంటింట్లోకి వచ్చి పప్పుదినుసులు, కూరగాయలు, పండ్లు ఇలా ఒకటేమిటి దేనిని వదలడం లేదు. ప్రతిఘటించే వారిపైకి ఎగబడుతూ గాయపరుస్తున్నాయి. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు సంచరిస్తూ వీధి కుక్కలను మైమరిపిస్తున్నాయి. చేతిలో కర్ర లేకుండా తినుబండారాలను గానీ, వంట సామాగ్రిని గాని తెచ్చినట్టు వాటి కంట పడిందంటే అంతే సంగతులు. కిరాణా షాపునకు వెళితే వాటి దాడిని తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా జనావాసాల్లోకి చొరబడ్డ కోతులు గ్రామ పరిసర ప్రాంతాల్లో పంట చేను, కూరగాయల తోటలను ధ్వంసం చేస్తున్నాయి. మామిడి, బత్తాయి, కూరగాయల తోటల వద్ద రైతు కాపలా లేకపోతే పొలంలో చేరి పంటలను ధ్వంసం చేస్తున్నాయి. దీంతో రైతులకు కంటి మీద కునుకులేకుండా పోయింది. వీటిని నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా వారు స్పందించి కోతుల బెడద నుంచి ప్రజలను, పంటలను కాపాడాలని

వైభవంగా రంగనాయక స్వామి కల్యాణం

రాచర్ల : మండలంలోని జె.పుల్లలచెరువు గ్రామ సమీపాన గల నెమలి గుండ్ల రంగనాయక స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. ఆర్యవైశ్య సత్రంలో స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అనేక మంది భక్తులు తరలి వచ్చారు. కడప జిల్లా రాజంపేటకు చెందిన పబ్బిశెట్టి రంగ తేజ, దీప్తి, మార్కాపురంనకు చెందిన ఎస్.పవన్ కుమార్ సుప్రియ, ఆర్.నాగేశ్వరరావులక్ష్మి, గిద్దలూరు పట్టణానికి చెందిన జె.రాజేశ్వరరావులక్ష్మి సుజాత, ఆర్యవైశ్య నిత్యాన్నదాన వ్యవస్థాపక అధ్యక్షుడు కె.వెంకట రామయ్యసత్యవతి దంపతుల ఆధ్వర్యంలో కల్యాణం జరిగింది. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

మళ్లీ నెమలిగుండం ఉగ్రరూపం

రాచర్ల : మండలంలోని జె. పుల్లలచెరువు గ్రామ సమీపాన నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన నెమలిగుండ్ల రంగనాయక ఆలయం వద్ద నీటి ప్రవాహం పెరిగింది. శుక్రవారం నుంచి పెళ్లిళ్ల ముహూర్తాలు కావడంతో భక్తుల సంఖ్య పెరిగింది. 3 రోజుల క్రితం నెమలి గుండంకు భారీ నీరు రావటంతో ఒక పెళ్లి బృందం చిక్కుకున్న సంగతి విదితమే. శనివారం కూడా ఉదయం 8 గంటల సమయంలో ఊహించని విధంగా నెమలి గుండానికి నల్లమల అటవీ ప్రాంతం నుంచి వర్షపు నీరు ఒక్కసారిగా గుండంలోకి వచ్చింది. అయితే ముందు జాగ్రత్తగా ఎస్సై నాగశ్రీను చర్యలు చేపట్టారు. ఉదయం 6 గంటల నుంచే అనేక మంది భక్తులు ఆలయానికి చేరుకున్నారు. 8 గంటల ప్రాంతంలో గుండం నుంచి భారీగా నీరు రావడంతో గుండ్లకమ్మ బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహం పెరిగింది. దీంతో పోలీసులు తాళ్ల సహాయంతో అటువైపు ఉన్న భక్తులను ఇవతల ఒడ్డుకు చేర్చారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో గుండం నుంచి నీరు తగ్గుముఖం పట్టడంతో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

రేపటి నుంచి టీడీపీ శ్రేణులకు శిక్షణ

పీసీపల్లి : మండలంలోని టీడీపీ శ్రేణులకు ఈ నెల 14 నుంచి మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు మండల టీడీపీ అధ్యక్షకార్యదర్శులు కరణం తిరుపతిరావు, ఎంపీఎస్ ప్రసాద్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. కందుకూరు ప్రకాశం కాలేజీలో మండల పార్టీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులతోపాటు 18 పంచాయతీల గ్రామకమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సహాయకార్యదర్శులు, ఇతర టీడీపీ అనుబంధ సంఘాలకు శిక్షణ ఉంటుందన్నారు. వాటిని టీడీపీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.

భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం ప్రారంభం

గిద్దలూరు : పట్టణంలోని మెయిన్ బజార్‌లో ఉన్న శ్రీరామా భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని క్లబ్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సొంత భవనంలోకి మార్చగా కర్నూలు టెరిటరీ మేనేజర్ శివ ప్రసాద్ శనివారం ప్రారంభించారు. గ్యాస్ వినియోగదారులకు సత్వర సేవలు అందించాలని, గ్యాస్ పొదుపు, అగ్ని ప్రమాదాల నివారణ గురించి అవగాహన సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా స్థానిక డిస్ట్రిబ్యూటర్‌కు సూచించారు. కార్యక్రమంలో కడప రీజియన్ సేల్స్ మేనేజర్ సూర్యప్రకాశ్, డిస్ట్రిబ్యూటర్ ఉస్సేన్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న టెరిటరీ మేనేజర్ శివప్రసాద్

రుణ లబ్ధిదారులకు అవగాహన సదస్సు

దొనకొండ : రుణ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అనుమల్ల రాజేందర్ సూచించారు. తన కార్యాలయంలో రుణ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రుణాలు పొందినవారు వాయిదాలను సక్రమంగా చెల్లిస్తే మరికొందరికి రుణాలు మంజూరు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.

సినిమాలు

గిద్దలూరు

కృష్ణ	- నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	- ఫిదా
వెంకటేశ్వర	- లై
నటరాజ్	- జయ జానకి నాయక

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

● ప్రజాదర్బార్ ఆర్జీలను త్వరగా పరిశీలించాలి

● కందుకూరు ఆర్డీవో మల్లికార్జున



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో మల్లికార్జున

పొదిలి : ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కందుకూరు ఆర్డీవో మల్లికార్జున హెచ్చరించారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పొదిలి కొనకొనమిట్ల, తర్లుపాడు మండలాల రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల కొనకనమిట్లలో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్‌సెల్‌లో వచ్చిన అర్జీలపై ఆర్డీవో ఆరా తీశారు. వాటిని ఏ మేరకు పరిశీలించారని, వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన అర్జీలను ఈ నెల 20లోగా పరిశీలించాలని సూచించారు. చెరువు పోరంబోకు, వాగు పోరంబోకు, పశువుల బీడు భూములు, శ్మశాన స్థలాలు గ్రామాల వారీగా గుర్తించి బోర్డులు ఏర్పాటు చేయాలని వీఆర్‌వోలను ఆదేశించారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై చర్యలు తప్పవన్నారు.

సమావేశంలో పొదిలి, కొనకనమిట్ల తహసీల్దార్లు పి.విద్యాసాగరుడు, జ్వాల నరసింహారావు, హౌసింగ్ డీఈ లక్ష్మీనారాయణ, పొదిలి, కొనకనమిట్ల ఆర్ఐలు ఏవీ రవిశంకర్, పుల్లారెడ్డి, హౌసింగ్ ఏఈ నారాయణరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ జానీబేగ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఆటల్ టింకరింగ్ ప్రయోగశాలలు

ఒంగోలు విద్య : పాఠశాల విద్యార్థుల్లో విజ్ఞానశాస్త్రం పట్ల అవగాహన, మక్కువ, పెంచేందుకు సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ఆటల్ టింకరింగ్ ప్రయోగశాలలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థుల్లో కొత్త ఆలోచనలను రేకెత్తించడంతో పాటు వారిలో సృజనాత్మకతను పెంపొందించే విధానంలో భాగంగా భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన అటల్ ఇన్నోవేటివ్ మిషన్ పథకం ద్వారా అటల్ టింకరింగ్ ప్రయోగశాలలు ఏర్పాటు చేయనున్నట్లు ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు గల పాఠశాలల్లో ఈ ప్రయోగ శాలలను ఏర్పాటు చేస్తారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ప్రభుత్వ ద్రవ్య సహాయం పొందే అన్ని పాఠశాలలు, ప్రభుత్వ ద్రవ్య సహాయం పొందని ఉన్నత పాఠశాలల, అన్ని కస్తూర్బా గాంధీ విద్యాలయాలు తమ పాఠశాలల వివరాలను http://www.niti.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 15లోపు ఆప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించినట్లు సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్ట్ అధికారి ఎంవీ సుధాకర్ తెలిపారు. అన్ని పాఠశాలలు తప్పనిసరిగా ఆప్‌లోడ్ చేయాలని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

జగన్‌కు జనంలో స్థానం లేదు

● బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రమణ్యం

ఒంగోలు కార్పొరేషన్ : సీఎం చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌కు జనంలో స్థానం లేదని బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఇనకొండ సుబ్రమణ్యం పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా, ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రగతిని చూసి ఓర్వలేని జగన్ నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో నోరు పారేసుకుంటున్నారన్నారు. పదవిపై వ్యామోహంతో తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని ధిక్కరించి, సీఎం పదవి కోసం సొంత పార్టీని స్థాపించి అరాచకాలు సృష్టిస్తున్నారన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పి, రాజకీయాలనుంచి శాశ్వితంగా జగన్‌ను సాగనంపాలన్నారు.

విద్యారంగ సమస్యలు పట్టడంలేదు

● పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ

ఒంగోలు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నికలపై దృష్టి పెట్టడం తప్ప విద్యారంగ సమస్యలు పట్టడంలేదని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రామకృష్ణ ధ్వజమెత్తారు. స్థానిక పీడీఎస్‌యూ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మారుస్తానంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మరో వైపు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలను మూసి వేసేందుకు కుట్ర పూరితంగా 14,29 జీవోలను తెచ్చారన్నారు. అమరావతి రాజధాని పేరిట ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించిన భూమిలో ఒక ఎకరం కూడా ప్రభుత్వ విద్యా సంస్థకు కేటాయించకపోవడం దారుణమన్నారు. 1994లో ఇచ్చిన జీవో నెంబరు 11ని పునరుద్ధరించి సేల్ఫ్ ఫైనాన్స్ అండ్ ఇండిపెండెంట్ స్కూల్ యాక్ట్-2017 తీసుకవచ్చి విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అమ్మటానికి ప్రభుత్వం కుట్రపన్నిందని ఆరోపించారు. ఈ విధానాలను ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. పీడీఎస్‌యా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా జిల్లాకు ప్రకటించిన యూనివర్శిటీని కూడా ఇంతవరకు మంజూరు చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లాకు ప్రకటించిన యూనివర్శిటీ, ట్రిబుల్ ఐటీ, మైనింగ్ యూనివర్శిటీని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎం.ధనరాజ్, ఎ.పవన్, సీహెచ్ చరిత, ఎస్కే రజాక్, వి.జివన్, ఎం.సాయివిశ్వ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 7.3 మి.మీ. వర్షపాతం నమోదు

ఒంగోలు కలెక్టరేట్: జిల్లాలోని పలు మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. శనివారం ఉదయానికి గడిచిన 24 గంటల్లో 7.3 మి.మీ. , వర్షపాతం నమోదైంది. చినగంజాంలో 71.4, సింగరాయకొండలో 40.0, కొరిశపాడులో 31.2, యద్దనపూడిలో 28.0, చీరాలలో 27.8, ఒంగోలులో 25.6, మార్టూరులో 21.6, లింగసముద్రంలో 21.2, పుల్లలచెరువులో 17.6 మి.మీ., వర్షపాతం నమోదైంది. దర్శిలో 15.6 మి.మీ., ఇంకొల్లులో 13.0, కందుకూరులో 11.2 మి.మీ. కురియగా, మరో 20 మండలాల్లో 1.0 మి.మీ. నుంచి 9.2 మి.మీ. వరకు వర్షపాతం నమోదైంది.

ప్రశాంతంగా భాషా పండితుల బదిలీల రీకౌన్సెలింగ్

ఒంగోలు విద్య : జిల్లాలో పనిచేస్తున్న గ్రేడ్-2 తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితుల బదిలీల రీకౌన్సెలింగ్ శనివారం ప్రశాంతంగా ముగిసింది. తెలుగు, హిందీ భాషా పండితులకు ఒకేసారి రెండు కౌంటర్ల ద్వారా రెండు ప్రత్యేక స్ర్కీన్లు ఏర్పాటు చేసి కౌన్సెలింగ్ నిర్వహించారు.

ఉన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ అయిన భాషా పండితుల పోస్టులను శుక్రవారం పదోన్నతలు ద్వారా భర్తీ చేశారు. పనిచేసేదుకు పాఠశాలల్లో ఖాళీ లేక 59 మంది తెలుగు, 39 మంది హిందీ భాషా పండితులు డీఈవో పూల్‌లో ఉన్నారు. అప్‌గ్రేడెడ్ పోస్టులకు పదోన్నతులు ఇచ్చిన తరువాత ఇటీవల బదిలీ అయి వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న వారు డీఈవో పూల్‌లో ఉన్న భాషా పండితులందరికీ రీకౌన్సెలింగ్ నిర్వహించి కొత్తగా స్థానాలు కేటాయించమని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు ఆదివారం భాషా పండితులందరికీ రీకౌన్సెలింగ్ నిర్వహించారు. డీఈవో విజయభాస్కర్ శనివారం ఉదయం నుంచే బదిలీల రీకౌన్సిలింగ్ నిర్వహించే పాత జడ్పీ సమావేశంహాలులోనే ఉండి తెలుగు, హిందీ ఖాళీలను మదింపు చేశారు. మధ్యాహ్నం ఒంటి గంటకు తెలుగు, హిందీ పండితుల ఖాళీల వివరాలు బదిలీల సీనియారిటీ జాబితాలు ప్రకటించారు.

జాబితాలపై ఉపాధ్యాయు ల సంఘాల నాయకులు, ఉపాధ్యయుల నుం చి నేరుగా అభ్యంతరాలు స్వీకరించి పరిశీలించి మార్పులు చేర్పులు చేసి మధ్యాహ్నం రెండు గంటలకు తుది జాబితాలను ప్రకటించారు. ప్రస్తుత బదిలీల రీకౌన్సెలింగ్‌ను ఆఫ్‌లైన్ పద్ధతిలో జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు, డీఈవో బి.విజయభాస్కర్‌లు ఆధ్వర్యంలో నిర్వహించారు. కౌన్సెలింగ్‌లో స్పౌజ్ పాయింట్లతో స్థానాలు కోరుకున్న ఉపాధ్యాయులను తమ స్పౌజ్ పనిచేస్తున్న పాఠశాలకు దగ్గరి స్థానాలనే కోరుకొనేందుకు అనుమతించారు. తెలుగు భాషా పండితులకు మొత్తం 365 ఖాళీలను ప్రకటించారు. మొత్తం 348 మంది రేషనలైజేషన్, 8 సంవత్సరాలు పూర్తయిన వారు తప్పనిసరిగా కోరుకోవాల్సి ఉంది. వీరి కోరుకోగా మరో 17 స్థానాలు ఖాళీగా మిగిలి పోవాల్సి ఉంది.

హిందీ భాషాపండితులకు 239 ఖాళీలు చూపించారు. ఉర్దూ పండితులు ముగ్గురు స్థానాలు కోరుకున్నారు. మొత్తం మీద భాషా పండితుల బదిలీల రీకౌన్సిలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దీంతో జిల్లాలో మొత్తం ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ పూర్తయినట్లయింది. రాష్ట్రంలో మరే ఇతర జిల్లాలో జరగని విధంగా ప్రకాశం జిల్లాలో మొత్తం కౌన్సెలింగ్ ప్రక్రియ ఎటువంటి వివాదాలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించి అధికారులు ఉపాధ్యాయుల మన్ననలు పొందారు.

కార్మికులకు కనీస వేతనాల అమలుకు చర్యలు

● సెంట్రల్ మినమమ్ వేజస్ అడ్వయిజరీ బోర్డు చైర్మన్ గోవర్ధన్

ఒంగోలు కలెక్టరేట్ : కార్మికులకు కనీస వేతనాలను అమలు చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక చర్యలు తీసుకున్నారని సెంట్రల్ మినమమ్ వేజస్ అడ్వయిజరీ బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్ పేర్కొన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఐదేళ్లకు ఒకసారి కూడా కనీస వేతనాల ధరల స్తిరీకరణ జరిగేది కాదన్నారు. అయితే మోదీ వచ్చిన మూడేళ్ల కాలంలో కార్మికులకు 42 శాతం మేర వేతనాలు పెరిగాయన్నారు. వేతనాలతో పాటు ఈఎస్ఐ వైద్య సేవలు కూడా గతంలో కార్మికులకు మాత్రమే ఉండేదని ప్రస్తుతం కార్మికుని కుటుంబ సభ్యులకు కూడా అవకాశం కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్)లో కూడా సమాన మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. గతంలో కార్మికులు పనిచేసే యజమాని మారితే పీఎఫ్ ఇబ్బందికరంగా ఉండేదని, అయితే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం యూనివర్శిల్ నెంబర్ ఇచ్చి కార్మికుడే సొంతంగా పీఎఫ్ చెల్లించే విధంగా వెసులుబాటు కల్పించిందని తెలిపారు. వెజ్‌బోర్డును క్యాబినెట్ అమోదం తెలిపిందని, త్వరలో ఈ చట్టం అమలులోకి రానుందని తెలిపారు. ఈ చట్టం ద్వారా కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలతో పాటు కార్మికులకు భద్రత ఉంటుందని తెలిపారు. వినమ్ వెజ్‌బోర్డు యాక్టును కూడా కేంద్ర ప్రభుత్వం అమలులోకి తేనుందని, తద్వారా కార్మికులకు అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా కనీస వేతనాల నిర్ధారక కమిటీ ఏర్పాటు చేయకపోవడం దారుణంగా ఉందన్నారు. గతంలో డొక్కా మాణిక్యప్రసాద్‌ను కమిటీ చైర్మన్‌గా నియమించారని, అయితే ఆయన ఎమ్మెల్సీ అయిన తర్వాత ఇంత వరకు కమిటీని ఏర్పాటు చేయలేదన్నారు. కార్మికుల సంక్షేమం కోసం 74 షెడ్యూల్స్ కనీస వేతనాలపై ఉన్నాయని తెలిపారు. వాటిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డి, కె.సత్యనారాయణ, విన్నకోట సురేష్, శెగ్గం శ్రీనివాసరావు, కె.రాఘవులు, ఎం.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో పట్టపగలే దోపిడీ

● బట్టల దుకాణంలో చొరబడిన అగంతకుడు

● వృద్ధురాలిపై దాడి.. బంగారంతో పరారీ

చీమకుర్తి : నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం.. చుట్టూ వ్యాపార సముదాయం, జనసమూహం.. అయినా ఓ అగంతకుడు దర్జాగా వచ్చి బట్టల దుకాణంలోకి చొరబడ్డాడు. వృద్ధ మహిళను బలమైన ఆయుధంతో తలపై మోది ఆమె నుంచి బంగార గొలుసులు, గాజులు లాక్కొని దర్జాగా ఉడాయించాడు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో జరిగిన ఘటన పట్టణ వాసులను నివ్వెరపరిచింది.

వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని పాత పోలీస్‌స్టేషన్ సమీపంలో మాజేటి సత్యనారాయణ తన ఇంటిలో ముందు భాగం టెక్స్‌టైల్ దుకాణంగా పెట్టి వెనుక భాగంలో తన భార్య మాజేటి పద్మతో కలిసి నివాసం ఉంటున్నాడు. వీరిద్దరూ బట్టల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాగా శనివారం ఉదయం పది గంటల సమయంలో అగంతకుడు మాటువేసి, ఇంటి యజమాని సత్యనారయణ లేని సమయం చూసి ఒక్క ఉదుటన దుకాణంలోకి ప్రవేశించాడు. ఒంటరిగా ఉన్న పద్మ తలపై బలమైన ఆయుధంతో గాయపరిచాడు. ఆమె వద్ద ఉన్న రెండు గొలుసులు, బంగారు గాజులు లాక్కొని మెరుపువేగంతో మాయమయ్యాడు. ఇది జరిగిన సమయంలో జనసంచారం ఉండడంతో పాటు, సమీపంలో కర్నూల్ రోడ్డుపై ఇద్దరు హోంగార్డులు సైతం విధులు నిర్వర్తిస్తున్నారు. వస్త్రదుకాణం లోపవైపుగా ఉండటం వల్ల అక్కడ పరిస్థితులు ఎవరికీ కనబడే అవకాశం లేకుండా పోయింది. దీనిని అగంతకుడు సద్వినియోగం చేసుకుని పక్కా ప్రణాళితో వ్యవహరించాడు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ మురళీకృష్ణ



గాయపడిన పద్మజను అంబులెన్స్‌లో తీసుకెళుతున్న దృశ్యం



శ్రీకృష్ణుడి వేషధారణలో ఆకట్టుకుంటున్న బాలురు



గోపికల వేషధారణలో చిన్నారులు



నృత్యాలు చేస్తున్న గోపికలు

ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

అద్దంకిటౌన్ : మన సంస్కృతి, సంప్రదాయాలు చిన్ననాటి నుంచే విద్యార్థులు అలవర్చు కునేలా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రిన్సిపాల్ ఎల్ఎం.కృష్ణ పేర్కొన్నారు. ఈ నెల 14న కృష్ణాష్టమిని పురస్కరించుకుని అద్దంకి పట్టణం ఎస్‌బీఐ కాలనీ రోడ్డులోని రవీంద్రభారతి స్కూల్‌లో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికలు, యశోదమ్మల వేషధారణలతో ఆకట్టుకున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యలు చేశారు. శ్రీకృష్ణుడి ప్రతిమకు పూజలు నిర్వహించి ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆల్‌ఇండియా ఖోఖో ఫెడరేషన్ ఉపాధ్యడిగా సీతారామిరెడ్డి

పంగులూరు: ఏపీ ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.సీతారామిరెడ్డి ఆల్ ఇండియా ఖోఖో ఫెడరేషన్ ఉపాధ్యడుగా ఎంపికయ్యారు. ఈ నెల 8వ తేదీన ఉత్తరాఖండ్‌లోని రుద్రపూర్ మండలంలో జరిగిన ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ బాడీ ఎన్నికలో రాష్ట్రం నుంచి ఎం.సీతారామిరెడ్డిని ఉపాధ్యక్షునిగా చేశారు. ఆయన పంగులూరు ఎంఎస్‌ఆర్ అండ్ బీఎన్ఎం జూనియర్ కళాశాలలో రెండున్నర దశాబ్దాలుగా వ్యాయామోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఖోఖోలో వందలాది మందిని జాతీయ రాష్ట్ర ఖోఖో క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. ఇప్పటి వరకు 8 జాతీయ స్థాయి జట్లు, 130 రాష్ట్ర



మాట్లాడుతున్న ఎం.సీతారామిరెడ్డి

స్థాయి, జిల్లాస్థాయి జట్లకు పంగులూరులోని కళాశాలలో శిక్షణ ఇచ్చారు. జాతీయ, రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలను విజయవంతంగా నిర్వహించడమే కాకుండా జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ ద్వారా ఉత్తమ కోచ్‌గా గుర్తింపు పొందారు. ఉపాధ్యక్షుడిగా ఎంపికైన సీతారామిరెడ్డిని ఎంఎస్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ప్రతిధిని ఎమ్మెల్సీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఏపీఖోఖో అసోసియేషన్ ఛైర్మన్ బాచిన చెంచుగరటయ్య, అధ్యక్షుడు ఏవీఎస్‌కే.ప్రసాద్, జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కుర్రా భాస్కరరావు, భవనం కాశీవిశ్వనాథరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఛైర్మన్ మన్నె మాధవిలత తదితరులు అభినందించారు.

చీరాల రైల్వేస్టేషన్‌లో కానిస్టేబుల్, స్థానికుడి మధ్య రగడ

చీరాలటౌన్ : చీరాల రైల్వేస్టేషన్‌లో శనివారం సాయంత్రం స్వల్ప అంశం వివాదానికి దారితీసింది. ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌కు, స్థానికుల మధ్య వాగ్వాదం జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ప్రయాణికులు, స్థానికులు గుమిగూడి చోద్యం తిలకించారు. వివరాల్లోకి వెళితే చీరాల రైల్వేస్టేషన్‌లో ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని ఇటీవల కొందరు ఆర్‌పీఎఫ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు రైల్వేప్రాంగణంలో బయటి వారి వాహనాలు నిలపకుండా కఠినంగా వ్యవహరించారు. అంతేకాకుండా ప్రాంగణంలో మూత్రవిసర్జన చేస్తు



గొడవ సందర్భంగా గుమిగూడిన జనం

న్న ఒకవ్యక్తిని గుర్తించి జరిమానా విధించారు. చలానా రాసే సమయంలో కానిస్టేబుల్ హద్దులు మీరి సదరు వ్యక్తిని తూలనాడటంతో వివాదం నెలకొంది. పరస్పరం వాగ్వాదం చేస్తూ ఆగ్రహంతో కలబడే స్థాయికి వచ్చారు. కానిస్టేబుల్, స్థానికుడి గొడవ తారాస్థాయికి చేరడంతో జనం పోగయ్యారు. దీంతో ఆర్పీఎఫ్ సిబ్బంది రంగప్రవేశం చేసి ఇరువురిని పక్కకు తీసుకుపోయారు. చట్టం ఉల్లంఘిస్తే జరిమానా విధించే అధికారం కానిస్టేబుల్‌కి ఉన్నా హద్దు మీరి దుర్భాషలు చేసే హక్కు ఎవరిచ్చారని స్థానికుడు ప్రశ్నించడంతో ఆర్పీఎఫ్ సిబ్బంది సమాధానం చెప్పలేక నీళ్లు నమిలారు.

చివరకు కానిస్టేబుల్‌ను రైల్వే ప్రాంగణం ముందు విధుల నుంచి తప్పించి ఆర్పీఎఫ్ కార్యాలయంలోకి పంపడంతో వివాదం సద్దుమణిగింది.

సురేష్‌మహల్‌ను పరిశీలించిన ఎమ్మెల్సీ సునీత

చీరాలఅర్బన్ : చీరాల సురేష్‌మహల్‌లో అగ్నిప్రమాదం జరిగి భారీ నష్టం వాటిల్లిన ప్రాంతాన్ని శనివారం ఎమ్మెల్సీ పోతుల సునీత పరిశీలించారు. అగ్నిప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వంతో మాట్లాడి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ వెంట టీడీపీ నాయకులు పోతుల సురేష్, రామానాయుడు స్టూడియోస్ ప్రతినిధి శాంతయ్య, థియేటర్ ఇన్‌చార్జి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్, మోహన్‌గౌడ్, డి.మధుబాబు, ఎ.ఆదినారాయణ, పి.శ్రీను, గుంటూరు బాబు, కన్నా, ఆప్జల్ తదితరులు ఉన్నారు.



కాలిపోయిన థియేటర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ సునీత

బాలికను వేధిస్తున్న మైనర్ బాలుడి అరెస్ట్

చీరాలటౌన్: ప్రేమించమంటూ రోజూ వెంటబడుతూ బాలికను వేధిస్తున్న ఒక మైనర్ బాలుడిని చీరాల టూటౌన్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రసాద్‌నగర్‌కు చెందిన 17సంవత్సరాల మైనర్‌బాలుడు చీరాలకు చెందిన 15సంవత్సరాల బాలికను ప్రేమతో వెంటబడుతూ వేధిస్తున్నాడు. అతడి బాధ తట్టుకోలేని ఆ బాలిక తండ్రి సహాయంతో చీరాల టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈనేపథ్యంలో కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ పున్నారావు స్థానిక బైపాస్ రోడ్డు సమీపంలోని హాయ్ రెస్టారెంట్ వద్ద నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

చీరాలటౌన్ : పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన చీరాల దండుబాట వద్ద శనివారం జరిగింది. చీరాల వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విఠల్‌నగర్‌కు చెందిన నీలవేణి(35)కొంతకాలంగా తలనొప్పితో బాధపడుతోంది. శనివారం వైద్యశాలకు వెళుతున్నానని చెప్పి ఇంట్లో రూ.100 తీసుకుని బయలుదేరింది. దండుబాట సమీపంలోని చిల్లచెట్లలోకి వెళ్లి పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న వన్‌టౌన్ పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పరీక్షల నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటాలు చేయాలి

వేటపాలెం: ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటాలు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయసారథి పేర్కొన్నారు. శనివారం రాత్రి వేటపాలెం సర్వోదయకాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో ఏపీటీఎఫ్ మండల కార్యవర్గం సమావేశం జరిగింది. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జల్లా కార్యదర్శి ఉమామహేశ్వరరావు, మండల అధ్యక్షుడు బెన్‌హర్‌పాల్, ప్రధానకార్యదర్శి ఎస్ఎస్ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ నెంబర్ బుర్రా సాంబశివారావు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

సంతమాగులూరు : కామేపల్లి వద్ద గల కర్నూలు-గుంటూరు రహదారిపై రెండు మోటార్‌సైకిళ్ళను కారు ఢీకొంది. శనివారం రాత్రి జరిగిన సంఘటనలో గురిజేపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ కాజావలి, గుంటూరు జిల్లా నకరికల్లు మండలం కుంకలగుంటకు చెందిన ప్రసాద్‌కు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదానికి కారణమైన కారు ఆగకుండా వెళ్లిపోయింది. క్షతగాత్రులను 108 వాహనం, నామ్ ఎక్స్‌ప్రెస్ వే అంబులెన్స్‌లో నర్సరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సంఘటనా స్థలాన్ని రైటర్ భుజింగరావు, కానిస్టేబుల్ వీరాంజనేయులు పరిశీలించారు.

ఏరియా వైద్యశాలలో కరెంటు కోతతో ఇక్కట్లు

చీరాలఅర్బన్ : చీరాల ఏరియా వైద్యశాలలో విద్యుత్‌కోతతో శనివారం రోగులు, వారి సహాయకులు ఇక్కట్లు పడ్డారు. స్కానింగ్, ఇతర పరీక్షలు కరెంటు లేక నిలిచిపోయాయి. జనరేటర్ చెడిపోవడంతో అంధకారంలోనే ఉండాల్సి వచ్చింది. సీమాంక్ సెంటర్ వద్ద, ఓపీ లోను చీకట్లో నిరీక్షిస్తూ ప్రజలు ఇబ్బందులు పడ్డారు. బాలింతలు, గర్భిణులకు అవస్థలు తప్పలేదు. వైద్యశాలలో జనరేటర్‌ను త్వరితగతిన మరమ్మతులు చేయించి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో మనగుడి

చీరాలఅర్బన్ : టీటీడీ, విశ్వహిందూ ధర్మప్రచారపరిషత్‌ల ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు చేపట్టిన మనగుడి కార్యక్రమాలు శనివారం ప్రారంభమయ్యాయి. విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి ఇరపని సాంబశివరావు ఆధ్వర్యంలో జాండ్రపేట రామాలయంలో భక్తిశ్రద్ధలతో ఆలయశుద్ధి నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణనికి శంకుస్థాపన

వేటపాలెం: పుల్లరిపాలెం పంచాయతీ వెంకటసుబ్బయ్యపాలెంలో అంగన్‌వాడీ కేంద్రం భవనానికి ఎంపీపీ బండ్ల తిరుమలాదేవి శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నవమ్మ, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, వైస్‌ప్రెసిడెంట్ రాజు, ఈవోఆర్డీ సుబ్రహ్మణ్యం పీఆర్ ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీఎఫ్ఐ జెండా ఆవిష్కరణ

చీరాలరూరల్ : జాతీయస్థాయిలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార వేదికగా ఏర్పడిన ఎప్‌టీయఫ్ఐ జెండా ఆవిష్కరణ శనివారం చీరాల యుటీఎఫ్ కార్యాలయ ప్రాంగణంలో జరిగింది. కార్యక్రమంలో గవిని నాగేశ్వరరావు, కుర్రా రామారావు, కె.వీరాంజనేయులు, సూరిబాబు, లూకయ్య, షేక్ జానీభాషా, కె.సుబ్బారావు, కుర్రా శ్రీను, సీహెచ్.సుబ్బారెడ్డి, పిచ్చయ్య, సీతారామరాజు, ఎస్.వి.సుబ్బారెడ్డి, రాజేష్, అల్లూరయ్య, సీవీ.రావు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎన్‌సీసీ క్యాడెట్లు

చీరాలరూరల్ : చీరాలలోని వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అడ్డగడ వేణుగోపాల్ ఆధ్వర్యంలో శనివారం ఎన్‌సీసీ క్యాడెట్లు మొక్కలు నాటారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి పి.రఘు, ప్రిన్సిపాల్ జాగర్లమూడి రేవతి పాల్గొన్నారు.

మహిళా కళాశాల విద్యార్థినుల వైజ్ఞానిక యాత్ర

చీరాలరూరల్ : విద్యార్థులకు కళాశాలలో బోధించి వాటిని ప్రత్యక్షంగా వీక్షిస్తే సరికొత్త అనుభవాలు వస్తాయని చీరాల మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమణమ్మ తెలిపారు. తమ విద్యార్థులతో కలిసి వైజ్ఞానిక యాత్రలో భాగంగా ఎర్రకోట, లోటస్‌మహల్, అక్షరధామ్, పార్లమెంట్‌భవనం, స్వర్ణదేవాలయం, జలియన్‌వాలీబాగ్, వాఘా బోర్డర్, తాజ్‌మహల్, ఆగ్రాకోట తదితర ప్రాంతాలను సందర్శించినట్లు శనివారం ఆమె తెలిపారు. కార్యక్రమంలో కె.చంద్రశేఖర్, వి.హరిహరప్రసాద్, భవానీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

మొక్కల ప్రాముఖ్యతను తెలియజేయాలి

అద్దంకిటౌన్ : మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలని అవగాహన కల్పించాలని రోటరీ క్లబ్ అధ్యక్షురాలు నర్ర శ్రీలక్ష్మి పేర్కొన్నారు. శనివారం అద్దంకి పట్టణం శింగరకొండ రోడ్డులోని కళాశాల బాలుర వసతి గృహంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహం ఆవరణంలో 40 పండ్ల మొక్కలు నాటారు. కార్యక్రమంలో రోటరీ మాజీ అధ్యక్షుడు గోరంట్ల లక్ష్మీనారాయణ, కోశాధికారి అంజద్‌బాషా, జాగర్లమూడి శివకుమారి, కాకర్ల వెంకటేశ్వర్లు, మాలాది శ్రీనివాసరావు, వార్డెన్ ఫ్రాంక్లిన్ తదితరులు పాల్గొన్నారు.

602 మంది వైద్య పరీక్షలు

బల్లికురవ: వేమవరం సిగ్మోసిరామిక్ ఫ్యాక్టరీలో శనివారం ఉచిత వైద్యశిబిరం జరిగింది. హైదరాబాద్‌కు చెందిన వైద్యాధికారులు జీవీ.రావు, కృష్ణ, మాలతి 602 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ వంశీకృష్ణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ సీఈవో విజయ్ భాస్కర్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

● ప్రజాదర్బార్ అర్జీలను త్వరగా పరిశీలించాలి
● కందుకూరు ఆర్డీవో మల్లికార్జున


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో మల్లికార్జున

పొదిలి : ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కందుకూరు ఆర్డీవో మల్లికార్జున హెచ్చరించారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పొదిలి కొనకనమిట్ల, తర్లుపాడు మండలాల రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల కొనకనమిట్లలో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్సెల్‌లో వచ్చిన అర్జీలపై ఆర్డీవో ఆరా తీశారు. వాటిని ఏ మేరకు పరిశీలించారని, వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన అర్జీలను ఈ నెల 20లోగా పరిశీలించాలని సూచించారు. చెరువు పోరంబోకు, వాగు పోరంబోకు, పశువుల బీడు భూములు, శ్మశాన స్థలాలు గ్రామాల వారీగా గుర్తించి బోర్డులు ఏర్పాటు చేయాలని వీఆర్‌వోలను ఆదేశించారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై చర్యలు తప్పవన్నారు.

సమావేశంలో పొదిలి, కొనకనమిట్ల తహసీల్దార్లు పి.విద్యాసాగరుడు, జ్వాల నరసింహారావు, హౌసింగ్ డీఈ లక్ష్మీనారాయణ, పొదిలి, కొనకనమిట్ల ఆర్‌ఐలు ఏవీ రవిశంకర్, పుల్లారెడ్డి, హౌసింగ్ ఏఈ నారాయణరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ జానీబేగ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఆటల్ టింకరింగ్ ప్రయోగశాలలు

ఒంగోలు విద్య : పాఠశాల విద్యార్థుల్లో విజ్ఞానశాస్త్రం పట్ల అవగాహన, మక్కువ, పెంచేందుకు సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ఆటల్ టింకరింగ్ ప్రయోగశాలలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థుల్లో కొత్త ఆలోచనలను రేకెత్తించడంతో పాటు వారిలో సృజనాత్మకతను పెంపొందించే విధానంలో భాగంగా భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన అటల్ ఇన్నోవేటివ్ మిషన్ పథకం ద్వారా అటల్ టింకరింగ్ ప్రయోగశాలలు ఏర్పాటు చేయనున్నట్టు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు గల పాఠశాలల్లో ఈ ప్రయోగ శాలలను ఏర్పాటు చేస్తారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ప్రభుత్వ ద్రవ్య సహాయం పొందే అన్ని పాఠశాలలు, ప్రభుత్వ ద్రవ్య సహాయం పొందని ఉన్నత పాఠశాలలు, అన్ని కస్తూర్బా గాంధీ విద్యాలయాలు తమ పాఠశాలల వివరాలను http://www.niti.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 15లోపు అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించినట్లు సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్ట్ అధికారి ఎంవీ సుధాకర్ తెలిపారు. అన్ని పాఠశాలలు తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

జగన్‌కు జనంలో స్థానం లేదు

● బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రమణ్యం

ఒంగోలు కార్పొరేషన్ : సీఎం చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌కు జనంలో స్థానం లేదని బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఇనకొండ సుబ్రమణ్యం పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా, ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రగతిని చూసి ఓర్వలేని జగన్ నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో నోరు పారేసుకుంటున్నారన్నారు. పదవిపై వ్యామోహంతో తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి రాజకీయ భిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని దిక్కరించి, సీఎం పదవి కోసం సొంత పార్టీని స్థాపించి అరాచకాలు సృష్టిస్తున్నారన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పి, రాజకీయాలనుంచి శాశ్వతంగా జగన్‌ను సాగనంపాలన్నారు.

విద్యారంగ సమస్యలు పట్టడంలేదు

● పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ

ఒంగోలు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నికలపై దృష్టి పెట్టడం తప్ప విద్యారంగ సమస్యలు పట్టడంలేదని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రామకృష్ణ ధ్వజమెత్తారు. స్థానిక పీడీఎస్‌యూ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని నాలెడ్జి హబ్‌గా మారుస్తానంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మరో వైపు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలను మూసి వేసేందుకు కుట్ర పూరితంగా 14,29 జీవోలను తెచ్చారన్నారు. అమరావతి రాజధాని పేరిట ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించిన భూమిలో ఒక ఎకరం కూడా ప్రభుత్వ విద్యా సంస్థకు కేటాయించకపోవడం దారుణమన్నారు. 1994లో ఇచ్చిన జీవో నెంబరు 11ని పునరుద్ధరించి సెల్ఫ్ ఫైనాన్స్ అండ్ ఇండిపెండెంట్ స్కూల్ యాక్ట్-2017 తీసుకవచ్చి విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అమ్మటానికి ప్రభుత్వం కుట్రపన్నిందని ఆరోపించారు. ఈ విధానాలను ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా జిల్లాకు ప్రకటించిన యూనివర్సిటీకి కూడా ఇంతవరకు మంజూరు చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లాకు ప్రకటించిన యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటీ, మైనింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎం.ధనరాజ్, ఎ.పవన్, సీహెచ్ చరిత, ఎస్‌కే రజాక్, వి.జీవన్, ఎం.సాయివిశ్వ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 7.3 మి.మీ. వర్షపాతం నమోదు

ఒంగోలు కలెక్టరేట్: జిల్లాలోని పలు మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. శనివారం ఉదయానికి గడిచిన 24 గంటల్లో 7.3 మి.మీ. , వర్షపాతం నమోదైంది. చినగంజాంలో 71.4, సింగరాయకొండలో 40.0, కొరిశపాడులో 31.2, యద్దనపూడిలో 28.0, చీరాలలో 27.8, ఒంగోలులో 25.6, మార్టూరులో 21.6, లింగసముద్రంలో 21.2, పుల్లలచెరువులో 17.6 మి.మీ., వర్షపాతం నమోదైంది. దర్శిలో 15.6 మి.మీ., ఇంకొల్లులో 13.0, కందుకూరులో 11.2 మి.మీ. కురియగా, మరో 20 మండలాల్లో 1.0 మి.మీ. నుంచి 9.2 మి.మీ. వరకు వర్షపాతం నమోదైంది.

ప్రశాంతంగా భాషా పండితుల బదిలీల రీకౌన్సెలింగ్

ఒంగోలు విద్య : జిల్లాలో పనిచేస్తున్న గ్రేడ్-2 తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితుల బదిలీల రీకౌన్సెలింగ్ శనివారం ప్రశాంతంగా ముగిసింది. తెలుగు, హిందీ భాషా పండితులకు ఒకేసారి రెండు కౌంటర్ల ద్వారా రెండు ప్రత్యేక స్క్రీన్లు ఏర్పాటు చేసి కౌన్సెలింగ్ నిర్వహించారు.

ఉన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ అయిన భాషా పండితుల పోస్టులను శుక్రవారం పదోన్నతులు ద్వారా భర్తీ చేశారు. పనిచేసేదుకు పాఠశాలల్లో ఖాళీ లేక 59 మంది తెలుగు, 39 మంది హిందీ భాషా పండితులు డీఈవో పూల్‌లో ఉన్నారు. అప్‌గ్రేడెడ్ పోస్టులకు పదోన్నతులు ఇచ్చిన తరువాత ఇటీవల బదిలీ అయి వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న వారు డీఈవో పూల్‌లో ఉన్న భాషా పండితులందరికీ రీకౌన్సెలింగ్ నిర్వహించి కొత్తగా స్థానాలు కేటాయించమని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు ఆదివారం భాషా పండితులందరికీ రీకౌన్సెలింగ్ నిర్వహించారు. డీఈవో విజయభాస్కర్ శనివారం ఉదయం నుంచే బదిలీల రీకౌన్సిలింగ్ నిర్వహించే పాత జడ్పీ సమావేశంహాలులోనే ఉండి తెలుగు, హిందీ ఖాళీలను మదింపు చేశారు. మధ్యాహ్నం ఒంటి గంటకు తెలుగు, హిందీ పండితుల ఖాళీల వివరాలు బదిలీల సీనియారిటీ జాబితాలు ప్రకటించారు.

జాబితాలపై ఉపాధ్యాయ ఉ సంఘాల నాయకులు, ఉపాధ్యయుల నుం చి నేరుగా అభ్యంతరాలు స్వీకరించి పరిశీలించి మార్పులు చేర్పులు చేసి మధ్యాహ్నం రెండు గంటలకు తుది జాబితాలను ప్రకటించారు. ప్రస్తుత బదిలీల రీకౌన్సెలింగ్‌ను ఆఫ్‌లైన్ పద్ధతిలో జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు, డీఈవో బి.విజయభాస్కర్‌లు ఆధ్వర్యంలో నిర్వహించారు. కౌన్సెలింగ్‌లో స్పౌజ్ పాయింట్ల తో స్థానాలు కోరుకున్న ఉపాధ్యాయులను తమ స్పౌజ్ పనిచేస్తున్న పాఠశాలకు దగ్గరి స్థానాలనే కోరుకొనేందుకు అనుమతించారు. తెలుగు భాషా పండితులకు మొత్తం 365 ఖాళీలను ప్రకటించారు. మొత్తం 348 మంది రేషనలైజేషన్, 8 సంవత్సరాలు పూర్తయిన వారు తప్పనిసరిగా కోరుకోవాల్సి ఉంది. వీరి కోరుకోగా మరో 17 స్థానాలు ఖాళీగా మిగిలిపోవాల్సి ఉంది.

హిందీ భాషాపండితులకు 239 ఖాళీలు చూపించారు. ఉర్దూ పండితులు ముగ్గురు స్థానాలు కోరుకున్నారు. మొత్తం మీద భాషా పండితుల బదిలీల రీకౌన్సిలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దీంతో జిల్లాలో మొత్తం ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ పూర్తయినట్లయింది. రాష్ట్రంలో మరే ఇతర జిల్లాలో జరగని విధంగా ప్రకాశం జిల్లాలో మొత్తం కౌన్సెలింగ్ ప్రక్రియ ఎటువంటి వివాదాలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించి అధికారులు ఉపాధ్యాయుల మన్ననలు పొందారు.

కార్మికులకు కనీస వేతనాల అమలుకు చర్యలు

● సెంట్రల్ మినమమ్ వేజెస్ అడ్వయిజరీ బోర్డు చైర్మన్ గోవర్ధన్

ఒంగోలు కలెక్టరేట్ : కార్మికులకు కనీస వేతనాలను అమలు చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక చర్యలు తీసుకున్నారని సెంట్రల్ మినమమ్ వేజెస్ అడ్వయిజరీ బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్ పేర్కొన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఐదేళ్లకు ఒకసారి కూడా కనీస వేతనాల ధరల స్థిరీకరణ జరిగేది కాదన్నారు. అయితే మోదీ వచ్చిన మూడేళ్ల కాలంలో కార్మికులకు 42 శాతం మేర వేతనాలు పెరిగాయన్నారు. వేతనాలతో పాటు ఈఎస్ఐ వైద్య సేవలు కూడా గతంలో కార్మికులకు మాత్రమే ఉండేదని ప్రస్తుతం కార్మికుని కుటుంబ సభ్యులకు కూడా అవకాశం కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్)లో కూడా సమూల మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. గతంలో కార్మికులు పనిచేసే యజమాని మారితే పీఎఫ్ ఇబ్బందికరంగా ఉండేదని, అయితే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం యూనివర్సల్ నెంబర్ ఇచ్చి కార్మికుడే సొంతంగా పీఎఫ్ చెల్లించే విధంగా వెసులుబాటు కల్పించిందని తెలిపారు. వెజ్‌బోర్డును క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, త్వరలో ఈ చట్టం అమలులోకి రానుందని తెలిపారు. ఈ చట్టం ద్వారా కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలతో పాటు కార్మికులకు భద్రత ఉంటుందని తెలిపారు. వినమ్ వెజ్‌బోర్డు యాక్టును కూడా కేంద్ర ప్రభుత్వం అమలులోకి తేనుందని, తద్వారా కార్మికులకు అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా కనీస వేతనాల నిర్ధారక కమిటీ ఏర్పాటు చేయకపోవడం దారుణంగా ఉందన్నారు. గతంలో డొక్కా మాణిక్యప్రసాద్‌ను కమిటీ చైర్మన్‌గా నియమించారని, అయితే ఆయన ఎమ్మెల్సీ అయిన తర్వాత ఇంత వరకు కమిటీని ఏర్పాటు చేయలేదన్నారు. కార్మికుల సంక్షేమం కోసం 74 షెడ్యూల్స్ కనీస వేతనాలపై ఉన్నాయని తెలిపారు. వాటిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డి, కె.సత్యనారాయణ, విన్నకోట సురేష్, శెగ్గం శ్రీనివాసరావు, కె.రాఘవులు, ఎం.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో పట్టపగలే దోపిడీ

● బట్టల దుకాణంలో చొరబడిన అగంతకుడు
● వృద్ధురాలిపై దాడి.. బంగారంతో పరారీ

చీమకుర్తి : నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం.. చుట్టూ వ్యాపార సముదాయం, జనసమూహం.. అయినా ఓ అగంతకుడు దర్జాగా వచ్చి బట్టల దుకాణంలోకి చొరబడ్డాడు. వృద్ధ మహిళను బలమైన ఆయుధంతో తలపై మోది ఆమె నుంచి బంగారు గొలుసులు, గాజులు లాక్కొని దర్జాగా ఉడాయించాడు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో జరిగిన ఘటన పట్టణ వాసులను నివ్వెరపరిచింది.

వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని పాత పోలీస్‌స్టేషన్ సమీపంలో మాజేటి సత్యనారాయణ తన ఇంటిలో ముందు భాగం టెక్స్‌టైల్ దుకాణంగా పెట్టి వెనుక భాగంలో తన భార్య మాజేటి పద్మతో కలిసి నివాసం ఉంటున్నాడు. వీరిద్దరూ బట్టల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాగా శనివారం ఉదయం పది గంటల సమయంలో అగంతకుడు మాటువేసి, ఇంటి యజమాని సత్యనారాయణ లేని సమయం చూసి ఒక్క ఉదుటన దుకాణంలోకి ప్రవేశించాడు. ఒంటరిగా ఉన్న పద్మ తలపై బలమైన ఆయుధంతో గాయపరిచాడు. ఆమె వద్ద ఉన్న రెండు గొలుసులు, బంగారు గాజులు లాక్కొని మెరుపువేగంతో మాయమయ్యాడు. ఇది జరిగిన సమయంలో జనసంచారం ఉండడంతో పాటు, సమీపంలో కర్నూల్ రోడ్డుపై ఇద్దరు హోంగార్డులు సైతం విధులు నిర్వర్తిస్తున్నారు. వస్త్రదుకాణం లోపలవైపుగా ఉండటం వల్ల అక్కడ పరిస్థితులు ఎవరికీ కనబడే అవకాశం లేకుండా పోయింది. దీనిని అగంతకుడు సద్వినియోగం చేసుకుని పక్కా ప్రణాళితో వ్యవహరించాడు.


సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ మురళీకృష్ణ
గాయపడిన పద్మజను అంబులెన్స్‌లో తీసుకెళుతున్న దృశ్యం

ఆదివారం కలర్ ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్

EASY HOME LOANS

■ ఒంగోలుకు 40కి.మీ ఉన్న ఉద్యోగ / వ్యాపారస్తులకు, ప్రైవేట్ ఉద్యోగస్తులకు "ఇంటి ఋణాలు" వెంటనే ఇవ్వబడును. ప్లాన్ లేకపోయిన రేకుల ఇళ్ళకు కూడా ఇవ్వబడును. Mob:**7032616827**

AJO-395032

సబ్ డీలర్లు కావలెను

■ MC బ్రాండ్ షోడా, జీరా మసాలా & కూల్‌డ్రింక్స్ మార్కెట్ చేయుటకు జిల్లాలో సబ్ డీలర్లు కావలెను. సంప్రదించవలసిన సెల్ : **99516 71114, 99088 75915**

AJO-381999

ప్లాటు అమ్మబడును

■ ఒంగోలుటౌను, మంగమూరురోడ్డు, ప్రగతినగర్ శ్రీ అయ్యప్ప టౌన్ షిప్‌లో 20 గదుల డబుల్ బెడ్‌రూమ్ అమ్మబడును. సెల్ : **97053 52627**

AJO

WANTED

■ రైతు బిడ్డలకు శుభవార్త ! తమ ఊరిలోనే ఉంటూ W.H.O సర్టిఫైడ్ ఆర్గానిక్ గ్రోత్ బూస్టర్ (అన్ని రకముల పంటలకు బలం మందు) ప్రమోటర్స్ కావలెను. అర్హత : 8వ తరగతి ఆపైన. జీతం : 8000 నుండి 16000/-. (+TA, DA) ఫోన్ : 7799266243

AJG-400655

SAI PACKERS & MOVERS

■ SAI PACKERS & MOVERS, House / Office shifting experts, Satyanarayanapuram, Ongole, Cell: 9160577788, 9160377788, email: saipackers4@gmail.com

AJO-395033

ట్యూషన్ టీచర్ కావలెను

■ చీరాలలో 10వ తరగతి పిల్లలకు ఇంటి వద్ద ట్యూషన్ చెప్పుటకు అనుభవజ్ఞులైన టీచర్ కావలెను. ఆసక్తి కలవారు సంప్రదించండి. సెల్ : **92963 07016**

AJO-395268-1

ప్లాటు అమ్మబడును

■ ఒంగోలుటౌను, మంగమూరురోడ్డున రామచంద్ర మిషన్‌లోపల 27x50 కొలతలతో 19 గదుల స్థలములో నిర్మించిన ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. (లే అవుట్ అప్రూవ్‌డ్). సెల్ : **97053 52627**

AJO

ఎగ్‌డోనర్ కావలెను

■ 28 సం.లలోపు పిల్లలు కలిగిన స్త్రీలు IVF ఎగ్‌డోనర్ గా కావలెను. కమ్మ దంపతులు మాత్రమే. 80వేలు వరకు ఇవ్వబడును. సంప్రదించండి. సెల్ : **70937 93174**

AJB-398563

WANTED

■ ఒంగోలు ప్రముఖ హాస్పిటల్‌లో చిన్నపిల్లల డిపార్ట్‌మెంట్‌లో 8 గంటలు షిఫ్ట్ డ్యూటీ చేయుటకు **GNM, B.Sc** నర్సింగ్ చేసిన స్టాఫ్ కావలెను. సెల్: **9908720192**

AJO-381995

కావలెను

■ చీరాలలో ప్రముఖ ఎక్స్‌పోర్ట్ ఆఫీసు నందు పనిచేయుటకు మహిళా కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. ఆసక్తి కలవారు సంప్రదించండి - సెల్ : **92963 07016**

AJO-395268-2

WANTED

■ Wanted Teachers to Teach 1 to 7 (E.M) for all Subjects, P.et and Kerala Teachers, Contact. 98491 07773, 88865 554444

AJO

WANTED

■ నూతనంగా ప్రారంభిస్తున్న మా బ్రాంచిలలో ట్రైనీ మేనేజర్స్‌గా పనిచేయుటకు 26 సం॥లోపు యువకులకు అవకాశం కలదు. Q: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, నో ఫీజు, ఫ్రీ రూం, సెల్: 9652196179.

AJC-397144

పొలాలు అమ్మకం

■ వరి పండు మాగాణి పొలాలు - చీరాలలో 6ఎకరాలు తారురోడ్డు ప్రక్కన అమ్మకమునకు కలదు. తెనాలి దగ్గర మందూరు గ్రామములో 2ఎకరములు అమ్మకమునకు కలదు. సంప్ర॥ సెల్: **9490776553, 9437189609**

AJO-395266

HIV పాజిటివ్

■ మా యొక్క పురాతనమైన, వనమూలికల మందుతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా 40 రోజులలో HIV వైరస్ పూర్తిగా తగ్గించి CD4 కౌంట్ పెంచబడును. ఫోన్ : 73063 48980.

AJT-389880

ఉద్యోగావకాశాలు

■ Good chance for unemployees & Retd. Employees for unlimited earning with salary, commission + gifts. Contact : 9848110359, 9160604648

AJG-400461

శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ జ్యోతిష్యాలయం

■ జరిగింది, జరగబోయేది, జరగబోతుంది, ప్రేమ, కోర్టు, కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిషం చెప్పబడును. సంప్ర : రాజు కోయదొర ట్రంక్ రోడ్, ఒంగోలు. సెల్: **97048 34306**

AJB-0009

శ్రీదత్తసాయి మ్యారేజ్ లింక్స్

■ హిందువులకు మాత్రమే వధువు, వరుల పూర్తి వివరములతో సంప్రదించవలెను. రిజిస్ట్రేషన్ ఫీజ్ లేదు. **సం.ప్ర : కె.చంద్రబాబు, నెల్లూరు. సెల్:8977340504**

AJR-386091

BUSINESS OFFER

■ మీ ఇంట్లోనే ఉంటూ నెలకు రూ. 1000/- నుండి 1500/- ఎల్.ఈ.డి, పేపర్ ప్లేట్స్, క్యాండిల్, సాక్స్ మిషన్స్ మొ॥వివరాల కొరకు మీ పేరు అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్‌ప్రైజెస్ ఫోన్: 8510998157/315

AJH-11695

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

FLAT FOR SALE

■ రూ.17 లక్షలకే, రాజధాని పరిధి, గుంటూరుకు దగ్గరలో (యనమదల) డబుల్ బెడ్‌రూమ్, సెమీ ఫినిష్‌డ్ అపార్ట్‌మెంట్స్, 12 నెలల సులభ వాయిదా పద్ధతిలో కలవు. సంప్ర॥ 9110371855

AJG-387376

రియల్ ఎస్టేట్

■ 1200Cr టెక్స్‌టైల్ పార్కు మరియు NRT JNTU ల మధ్యన అనంతపురం హైవేకి, కోటప్పకొండకు దగ్గరగా గజం కేవలం రూ.2000/- మాత్రం. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర॥ 9246243419, 8978443419

AJG-387966

బిజినెస్ ఆఫర్

■ గణేష్ నాగ కుటీర పరిశ్రమ: 23వేల పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్‌లు కలవు. ముడి సరుకు మేమే ఇస్తాము తయారు అయినవి మేము కొంటాం. గుంటూరు. అగ్రిమెంట్ కలదు. 9505688898

AJG-400316

PLOT FOR SALE

■ ఓంకారేశ్వర్ హౌసింగ్ రాజధాని అమరావతి గుంటూరు సమీపంలో గృహ నిర్మాణానికి అనువుగా అందరికి అందుబాటు ధరల్లో ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర॥ 8367033399

AJG-935

రియల్ ఎస్టేట్

■ CRDA పరిధిలో గుంటూరు జిల్లాలో సీడ్ క్యాపిటల్‌కు అతి చేరువలో L.P.No తో మీ పెట్టుబడి త్వరగా రెట్టింపు అయ్యే ఇళ్ళ స్థలాలు కొరకు సంప్ర॥ 9848110359, 9160604648

AJG-400460

రియల్ ఎస్టేట్

■ గుంటూరు సిటీ, గోరంట్లలోని, అంజలి, కల్పతరువు, భవానీ, మధురానగర్, లాం, చలపతి, GPR పెదకాకాని, కొత్తబైపాస్, ప్లాట్లు అ/కొ, సంప్ర॥ 9492770739, 9014826262.(జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత).

AJG-400315

పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌చంద్

కలెక్టర్ వినయ్‌చంద్

ఒంగోలు కలెక్టరేట్: ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ ఆదేశించారు. శనివారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోజు జాతీయ జెండాను జిల్లా ఇన్‌చార్జీ మంత్రి పి.నారాయణ ఆవిష్కరిస్తారని తెలిపారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ శకటాలు, స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమశాఖల ద్వారా లబ్ధిదారులకు యూనిట్లను పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. స్వాతంత్ర్య సమరయోధులను ప్రత్యేక వాహనాల్లో తీసుకొచ్చి మరలా వారిని తీసుకెళ్ళేందుకు ఒకరికి బాధ్యతలు అప్పగించాలన్నారు. దేశ సమైక్యతను ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని డీఈవోను ఆదేశించారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి, డీఆర్వో డాక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, ఏఎస్సీ ఉదయరాణి, వివిధ శాఖల అధికారులు ఎన్.పోలప్ప, ఎంఎస్ మురళీ, అన్నపూర్ణ, మురళీకృష్ణ, డాక్టర్ రవి, లక్ష్మీసుధ, లక్ష్మీదుర్గ, అన్నపూర్ణ, విజయభాస్కర్, ఠాగూర్, సుబ్బరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టెలికం సొసైటీలో రూ.30.98 లక్షల రికవరీకి నోటీసులు జారీ

ముగ్గురిపై అభియోగాలు

ఒంగోలు విద్య: జిల్లా టెలికం ఎంప్లాయిస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో దుర్వినియోగమైన నిధులు రూ30.98లక్షలు రికవరీ చేసేందుకు ఒంగోలు సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ సర్‌చార్జి నోటీసులు జారీ చేశారు. సొసైటీలో లక్షలాది రూపాయల నిధులు దుర్వినియోగం జరిగినట్లు సొసైటీ సభ్యులు పి.సుందరపాల్, మరో ఏడుగురు సహకారశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు.

ఈ ఫిర్యాదుపై 2011లో అప్పటి జిల్లా సహకారాధికారి ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం 1964 సెక్షన్ 51 ప్రకారం నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. సొసైటీలో అధ్యక్షులు, బోర్డు డైరెక్టర్లు నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి.

ఈ నేపథ్యంలో విచారణాధికారి సొసైటీ ఆర్థిక పరిస్థితిని, తమ ఆర్థిక లావాదేవీలను కూలంకుషంగా పరిశీలించి సొసైటీ అధ్యక్షుడు, బోర్డు డైరెక్టర్లు, క్లర్కును విచారించారు. మొత్తం రూ.30.98 లక్షల నిధులు దుర్వినియోగం అయినట్లు తేల్చారు. ఈ నిధులు రికవరీ చేసేందుకు సొసైటీ మాజీ అధ్యక్షులు దేవరకొండ యానాది, సొసైటీ మాజీ పీఐసీ ఎ.రామకోటేశ్వరరావు, మాజీ క్లర్క్ వి.సత్యనారాయణకు సర్‌చార్జి నోటీసులు జారీచేశారు. ఈ నోటీసులకు యానాది, రామకోటేశ్వరరావు వివరణ ఇస్తూ నిధులు దుర్వినియోగం ఆరోపణలతో తమకు సంబంధంలేదని త్రోసిపుచ్చారు. మాజీ క్లర్కు సత్యనారాయణ వివిరణ ఇస్తూ సొసైటీలో నిబంధనలకు విరుద్ధంగా రూ.5.10 లక్షలు నగదు నిల్వలను ఉంచడం తన తప్పేనని, అయితే మిగతా నిధులు దుర్వినియోగానికి తనకు ఎటువంటి సంబంధం లేదని తన పేర్కొన్నారు. వీరి వివరణలు త్రోసిపుచ్చుతూ సొసైటీలో దుర్వినియోగమైన రూ.30.98 లక్షలను ఈ ముగ్గురి నుంచి వసూలు చేసేందకు సర్‌చార్జి నోటీసులు జారీ అయ్యాయి.

సొసైటీలో దుర్వినియోగమైన నిధుల్లో 75శాతం మాజీ అధ్యక్షులు, మాజీ క్లర్కు యానాది, సత్యనారాయణల నుంచి వసూలు చేయమన్నారు. వీరు ఇరువురినుంచి 15శాతం వడ్డీతో రూ.25.84 లక్షలు వసూలు చేయాలని సర్‌చార్జి ఉత్తర్వులో పేర్కొన్నారు. మాజీ క్లర్కు సత్యనారాయణ నుంచి రూ.4.54 లక్షలను 15శాతం వడ్డీతో వసూలు చేయనున్నారు. మాజీ పీఐసీ రామకోటేశ్వరరావు, మాజీ క్లర్కు సత్యనారయణ నుంచి రూ.58,560లను 15శాతం వడ్డీతో వసూలు చేయాలని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

నిధులు రికవరీ అయ్యేనా!

టెలికం ఉద్యోగుల కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయడంలో సహకారశాఖ అధికారులు అలసత్వం వహిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. సర్‌చార్జి నోటీసులకు వివరణ రా గానే నిధులు రికవరీ చేయాల్సి ఉండగా ఆమేరకు చర్యలు తీసుకోవడంలేదు. దీంతో నిధులు దుర్వినియోగానికి పాల్పడినవారు న్యాయస్థానాన్ని ఆశ్రయించి కాలం గడిపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సొసైటీ పాలకవర్గం, సహకారశాఖ అధికారులు అలసత్వం వీడి నిధులు రికవరీకి చర్యలు తీసుకోవాలని సొసైటీ సభ్యులు కోరుతున్నారు.

కందుకూరులో మహిళ హత్య







● **వివాహేతర సంబంధాలే కారణం?**

కందుకూరు : పట్టణంలోని ఏకలవ్య నగర్ సమీపంలో స్థానిక జనార్థనకాలనీలో నివాసం ఉండే కొండూరి మరియమ్మ(27) హత్యకు గురైంది. శుక్రవారం రాత్రి పొద్దుపోయాక ఈ హత్య జరగ్గా శనివారం ఉదయం స్థానికులు మహిళ మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇవ్వటంతో విషయం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, కందుకూరు సీఐ కె.నరసింహారావు కథనం ప్రకారం.. మరియమ్మ స్వగ్రామం వెల్లటూరు. ఆమెకు జరుగుమల్లి మండలం నందనవనం గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహమైంది. ఓ బిడ్డ పుట్టాక భర్తను వదిలేసింది. బిడ్డతో సహా జనార్థన కాలనీలో నివాసం ఉంటున్నది. వివాహేతర సంబంధాలే ఆమె హత్యకు దారితీసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఏకలవ్య నగర్‌కి దూరంగా జామాయిల్ చెట్లు సమీపంలోకి వెళ్లాక ఆమెతో గొడవ మొదలై మెడలోని తాళిబొట్టు తాడుని గట్టిగా మెలితిప్పి ఉరేయటంతో పాటు తలను రోడ్డుకేసి కొట్టడంతో ఈ హత్య చేసినట్లు అర్థమవుతోంది. మెడలో తాళిబొట్టు తాడు బిగించిన గీత స్పష్టంగా కనిపిస్తుండటమే గాక మొహమంతా గులకరాళ్లు తగిలి గాయాలైన ఆనవాళ్లు ఉండటాన్ని బట్టి ఈ హత్య ఒక్కరే చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రాథమిక పరిశీలన ప్రకారం ఆమెకు సన్నిహితుడిగా ఉన్న ఎవరో ఒకరు ఈ హత్యకు పాల్పడి ఉంటారని భావి స్తున్నారు. శనివారం ఉదయం సిఐ కె.నరసింహారావు మృతదేహాన్ని పరి శీలించారు. అనంతరం మృతదేహాన్ని ఏరియా వైద్యశాలకు తరలించారు. అనుమానితులుగా భావిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని సీఐ తెలిపారు.


మరియమ్మ మృతదేహం


వివరాలను వెల్లడిస్తున్న ఎస్ఐ అజయ్, వెనుక నిందితులు

ఉద్యోగాల పేరిట లక్షలు స్వాహా చేసిన కేసులో నిందితుల అరెస్టు

దొనకొండ : ఉద్యోగాల పేరిట లక్షలు స్వాహా చేసిన కేసులో ఇద్దరు నిందితులను శనివారం దొనకొండ-రుద్రసముద్రం అడ్డరోడ్డులో దొనకొండ పోలీసులు అరెస్టు చేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్సై కె.అజయ్‌కుమార్ వివరాలను వెల్లడించారు. వెంకటాపురానికి చెందిన వెంకటసుబ్బయ్య, రుద్రసముద్రానికి చెందిన పెమ్మసాని కొటేశ్వరరావులు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ పలువురి వద్ద లక్షలు స్వాహా చేశారు. వెంకటాపురం గ్రామంకు చెందిన తోటా వీరాంజనేయులు, అన్నవరపు కోటయ్యలకు రైల్వేలో టీసీ, తిరుమల దేవస్థానంలో క్షురకుడి ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నకిలీవ్యక్తిని సుభాష్ సీఐగా వీరికి పరిచయం చేశాడు. వారి నుంచి రూ.13లక్షలు స్వాహా చేసి తప్పించుకుని తిరుగుతున్నారు. బాధితులు ఈనెల 3వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణలో వెంకటాపురం గ్రామస్తులతో పాటు వైపాలెం మండలం, కొలుపుల గ్రామంకు చెందిన ఒక వ్యక్తి వద్ద రూ.2లక్షలు, హోమ్ గార్డు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మరికొంత మంది వద్ద డబ్బులు వసూళ్ళు చేసినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇరువురిని దర్శి కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై వివరించారు. ఈ కేసులో మరికొందరు పరారీలో ఉన్నారని త్వరలో వారిని పట్టుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై ప్రసాద్‌రెడ్డి, పోలీస్‌సిబ్బంది వెంకటేశ్వర్లు, కొండయ్య పాల్గొన్నారు.

వీఆర్వోల పాత సర్వీసును పరిగణలోకి తీసుకోవాలి

● **సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భక్తవత్సలనాయుడు**

ఒంగోలు కలెక్టరేట్ : బ్రిటీష్ కాలం నుంచి గ్రామ స్థాయిలో పనిచేసే గ్రామ రెవెన్యూ అధికారులు (విఆర్వో)లు వెట్టిచాకిరికే పరిమితమవుతున్నారని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.భక్తవత్సలనాయుడు అన్నారు. గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్‌లో శనివారం ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ప్రాంతీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు జిల్లా ప్రధాన కార్యదర్శి వైపీ రంగయ్య అధ్యక్షతన జరిగిన సభలో భక్తవత్సల నాయుడు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వీఆర్వోలు రకరకాల పేర్లతో పని చేసిన విషయాన్ని కూడా పట్టించుకోవడం లేదన్నారు. నామినీ వీఆర్వోలు తదితర రకాల పేర్లతో పని చేసి గ్రామ రెవెన్యూ అధికారులుగా 2008లో పదోన్న తులు పొందారని తెలిపారు. పాత సర్వీసును పరిగణలోకి తీసుకొని వీఆ ర్వోలందరికి పాత పెన్షన్ విధానం అమలులోకి తీసుకరావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అందుకోసమే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రాంతీయ సదస్సులు నిర్వహించి భవిష్యత్ కార్యచరణ ప్రణాళికను రూపొంది స్తామన్నారు. రాష్ట్ర సబ్ కమిటీ కన్వీనర్ సిహెచ్ సురేష్ బాబు, ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సత్యనారాయణ, అమరావతి జెఎసి చైర్మన్, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కేఎల్ నరసింహారావు, రెవె న్యూ అసోసియేషన్ జిల్లా అ ధ్యక్షుడు పి.రాము, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల సంఘం నాయకులు చంటన్న, వి. మనోహర్ రెడ్డి, కే.జానయ్య, కందిమళ్ళ వీరాంజనేయులు, అశోక్ రెడ్డి, రమణయ్య, టి.భాస్కరరావు, రామచంద్ర, కే.పద్మనాభం, పి. ఉదయ భాస్కర్, సుబ్బరామిరెడ్డి, కొల్లి వెంకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



18 కిలోల గంజాయి స్వాధీనం - ఒకరి అరెస్ట్

గిద్దలూరు : అనకాపల్లి నుంచి అక్రమంగా రవాణా అయిన 18 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒకరిని అరెస్ట్ చేశారు. శనివారం మధ్యాహ్నం స్థానిక పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ కె.మల్లిఖార్జున మాట్లాడుతూ అనకాపల్లి నుంచి గంజాయి అ క్రమంగా దిగుమతి అయినట్లు సమాచారంతో స్దానిక రైల్వేస్టేషన్ పరిసరాల్లో నిఘా ఏర్పాటు చేయగా కేరళలోని త్రివేండ్రం ప్రాంతానికి చెందిన అప్పుకుట్టెన్ పిళ్లేరాజు అనుమానాస్పదంగా కనిపించడంతో అతని వద్ద ఉన్న పాకెట్లను తనిఖీ చేయగా గంజాయి ఉండడంతో అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అతని వద్ద ఉన్న 18 కిలోల గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో దీని విలువ లక్ష రూపాయల దాకా ఉంటుందన్నారు. కేరళకు చెందిన రాజు, క్రిష్టలతో కలసి పిళ్లేరాజు అనకాపల్లి నుంచి రైలులో గంజాయి పాకెట్లు తెచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైందని, రాజును తనిఖీ చేసే సందర్భంలో దూరంగా ఉన్న వారిరువురు గమనించి పరారయినట్లు పేర్కొన్నారు. నిందితున్ని కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్ఐ మల్లిఖార్జున తెలిపారు.


అత్యాచారయత్నంపై డీఎస్పీ విచారణ

అద్దంకి: మండలంలోని నాగులపాడుకు చెందిన ఓ వివాహితపై అదే గ్రామానికి చెందిన అడుసుమల్లి హరనాథ్ అత్యాచారానికి యత్నించాడు. బాధితురాలి ఫిర్యాదుతో దర్శి డీఎస్పీ వియస్ రాంబాబు శనివారం విచారణ చేశారు. సంఘటనాస్థలాన్ని పరిశీలించి బాధితురాలిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాక్షులను కూడా విచారించారు. ఎస్సై సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌హెచ్‌ఎంఎస్‌పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఒంగోలు క్రైం : జిల్లాలో నూతనంగా ప్రవేశపెట్టిన లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టమ్(ఎల్‌హెచ్‌ఎంఎస్)పై ప్రజలకు పోలీసులు అవగాహన ప్రక్రియ ప్రారంభిం చారు. నగరంలో నాలుగు రోజులుగా ఇంటింటికి తిరుగుతూ ఎల్‌హెచ్‌ఎంఎస్‌పై అవగాహన కల్పిస్తూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే దాదాపుగా మూడు వేల వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు సమాచారం. ఇన్‌స్పెక్టర్లు వై.రామారావు, గంగా వెంకటేశ్వర్లు, దేవప్రభాకర్ సారథ్యంలో ఈ ప్రక్రియ జరుగుతోంది. సాంకేతిక పద్ధతుల ద్వారా దొంగతనాలను అరికట్టే విధానంలో ప్రజలు అందరూ బాగస్వాములు కావాలని ఇప్పటికే ఎస్పీ సత్యఏసుబాబు పిలుపు నిచ్చారు. ఈ నేపద్యంలో పోలీసు సిబ్బంది అంతా ఈ ప్రక్రియలో నిమగ్న మయ్యారు. నగరంలో ఇంటింటికి తిరుగుతూ ఎల్‌హెచ్‌ఎంఎస్ రిజిస్ట్రేషన్ ఆండ్రాయిడ్ ఫోన్‌ద్వారా పోలీసు సిబ్బంది చేయిస్తున్నారు. సుమారుగా 20వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాత ఈ ప్రక్రియను నగరంలో ప్రారంభించే అవకాశం ఉంది.



అన్ని దానాలలోకి అన్నదానం గొప్ప అన్నారు పెద్దలు. ఇప్పుడు ఆ దానాన్ని మించి పోయిన మహాదానాన్ని మన కిచ్చింది ఆధునిక వైద్యం. బతికున్నప్పుడైనా... చనిపోయినా... కొన్ని అవయవాలను అవసరమైన వారికి దానం చేసే మహత్తర అవకాశం అది. ఆ విధంగా ఎదుటి వారి ప్రాణాన్ని, జీవితాన్ని నిలబెట్టవచ్చు. అయితే అవయవదానంపై పూర్తి స్థాయి అవగాహన ప్రజల్లో రాలేదు. చాలా కొద్ది మంది మాత్రమే చనిపోయాక తమ అవయవాలను వేరే వారికి అమర్చేందుకు ఒప్పుకుంటూ ముందుకు వస్తున్నారు.

అవయవ, దేహదానానికి ముందుకు వస్తున్న దాతలు

స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న పలువురు

నేడు జాతీయ అవయవదాన దినోత్సవం

అవయవదేహో భవ



కంభం: అవయవదానం గొప్పతనాన్ని తెలియజేసేందుకు కంభంలో పలు స్వచ్ఛంద సంస్థలు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాయి. స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా నిన్నటి వరకు పని చేసి డాక్టర్ షేక్ మహబూబ్ బాషా కొత్త ఆలోచనలకు తెరతీశారు. మృతి చెందిన తరువాత అవయవాలు మట్టిలో కలిసిపోవటం కంటే వాటిని ఉపయోగించి ఇతరులకు ప్రాణం పోయటంలో ఎంతో ఆనందం ఉంటుందని సహచరులను ప్రోత్సహించటంతోపాటు ముందుగా తన మరణానంతరం అవయవాలను దానం చేస్తున్నట్లు ప్రకటించటంతో ఆయనను స్ఫూర్తిగా తీసుకొని కంభం పట్టణానికి చెందిన 21 మంది తమ మరణానంతరం దేహాలను, అ వయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు.

ఎంతో గర్వంగా ఉంది

షేక్ అన్వర్, హతిమాబీ

ఒకే కుటుంబానికి చెందిన అన్వర్ భార్య హతిమాబీ బీఎస్సీ నర్సింగ్ చదువుతున్న తన ఇద్దరు కుమార్తెలు కరీష్మా, రేష్మాలు తమ అవ



యవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. డ్రైవర్‌గా పని చేస్తున్న షేక్ అన్వర్ మాట్లాడుతూ అమ్మ, నాన్నలు చిన్నప్పటి నుంచి ఆపదలో ఉన్నవారికి తోచిన రీతిలో సహాయం చేయయని చెప్పేవారు. ఆర్థికంగా నేను ఎవరికి సహాయపడకపోయిన నా మరణానంతరం అవయవాలన్నింటిని దానం చేయాలని నిర్ణయించుకున్నా. నా నిర్ణయాన్ని నా కుటుంబ సభ్యులు సమర్థించటమే కాక భార్య, ఇద్దరు పిల్లలు కూడా తమ మరణానంతరం అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఇది నాకు గర్వంగా ఉంది.

నలుగురికి ఉపయోగపడతాయనే..

సిహెచ్. శివశంకర్, భార్య రాజ్యలక్ష్మి



శివశంకర్ రాజ్యలక్ష్మి

కంభంకు చెందిన చెరుకుపల్లి శివశంకర్ అతని భార్య రాజ్యలక్ష్మిలు వృతి రీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయులు. కంభం లయన్స్ క్లబ్ కార్యదర్శిగా పని చేసిన శివశంకర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ మహబూబ్ బాష ఇచ్చిన స్ఫూర్తితో భార్యాభర్తలు ఇ రువురు తమ మరణానంతరం తమ అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. మరణానంతరం మా అవయవాలు ఆపదలో ఉన్న నలుగురికి ఉపయోగపడతాయంటే సంతోషంగా ఉంది. ఈ మేరకు మేమూ పేర్లను రిజిస్ట్రేషన్ చేశాం.



మరణానంతరం అవయవదానానికి అంగీకరించిన దాతలు

ముందుకు వచ్చిన 21మంది దాతలు

డాక్టర్ షేక్ మహబూబ్ బాష (లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు)



అవయవ దానం పై నేను చెప్పిన విషయాలకు స్పందిం చి 21 మంది మహిళలు, పురుషులు, భార్య, భర్తలు తమ అ వయవాలను దానం చేసేందుకు ముందుకు రావటం శుభపరిణామం. ఒక వ్యక్తి మృతి చెందితే అతని దేహంలోని కళ్ళు, గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు తదితర 9 అవయవాలను దానం చేయవచ్చు. వాటితో 9 మంది ప్రాణాలు నిలిపిన వారమవుతాం. నేను21 మంది పేర్లను రిజిస్ట్రేషన్ చేయించా.

దానంలోనే ఆత్మ సంతృప్తి

- ఇల్లా సోమయ్య



నేను లయన్స్ క్లబ్ ట్రెజరర్‌గా పని చేస్తున్నా. మరణించిన తరువాత ఆపదలో ఉన్న వారికి ప్రాణం పోసేందుకు మన అ వయవాలు ఉపయోగపడతాయంటే ఇంతకన్నా ఆత్మ సంతృప్తి ఏముంటది. అవి తెలుసుకున్న నేను అవయవాలను ఇచ్చేందుకు ముందుకు వచ్చా.



పెళ్లిసందడి



● కళకళలాడుతున్న మండపాలు ● శ్రావణమాసంలో ముహూర్తాలు ● భారీగా ఖర్చు పెడుతున్న ప్రజలు

మార్కాపురం: పట్టణాలు, పల్లెలు తేడా లేకుండా కొద్ది రోజులుగా ఎక్కడ చూసినా పెళ్లి సందడి నెలకొంది. శ్రావణమాసం ప్రారంభం నుంచి శుభమూహుర్తాలు కావటంతో ఈ నెల 17 వరకు కల్యాణ మండపాలు, ఫంక్షన్ హాళ్లు బిజీ అయిపోయాయి. శ్రావణ నక్షత్రం పౌర్ణమి తిథి రోజున చంద్రుడు సమీపంలోకి రావటంతో ఈ నెలకు శ్రావణ మాసం అని పేరు. జూలై 23 నుం చి శ్రావణ మాసం ఆరంభమైంది. ఈ నెల 13 నుంచి 17 వరకు మంచి ముహూర్తాలు ఉండటంతో ఎక్కడ చూసినా పెళ్లి సందడితో మండపాలు కళకళలాడుతున్నాయి. కళ్లు చెదిరే అలంకరణతో మండపాలను ఏర్పాటు చేస్తూ ఖర్చుకు కూడా వెనుకాడకుండా వి వాహాలను వైభవంగా జరుపుతున్నారు. ఒక్కో వివాహ వేడుకకు దాదాపు రూ. 15 లక్షల వరకు కూడా ఖ ర్చు పెడుతూ పట్టణంలో అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. ఈ వివాహ వేడుకల్లో ఊ రేగింపులకు, పాటకచేరీలకు ప్రాధాన్యం ఇస్తూ విజయవాడ, రాజమండ్రి ప్రాంతాల నుంచి ఎ క్కువ మొత్తం వెచ్చించి ఈవెంట్లు ఏర్పాటు చేస్తున్నారు. పెళ్లిళ్ల సీజన్ కావటంతో పట్టణంలోని బంగారు, వస్త్ర దుకాణాలు కూడా కొనుగోలు దారులతో కిటకిటలాడుతున్నాయి. వివాహ వేడుకలకు సినిమా సెట్టింగులను తలపించే విధంగా వేదికలను ఏర్పాటు చేయటం, ఆహూతులు కూర్చునేందుకు వీలుగా ఖరీదైన కుర్చీలను ఏర్పాటు చేస్తున్నారు. రాత్రివేళల్లో పాటకచేరీలతో పాటు డ్యాన్సర్లతో నృత్యాలు కూడా ఏర్పాటు చేసి ఆనందపరిచే కార్యక్రమాలు రూపొందిస్తున్నారు.

ప్రస్తుతం ప్రింటింగ్ ప్రెస్‌లు కూడా పెళ్లి కార్డుల ముద్రణ పనిలో బిజీ అ యిపోయాయి. రకరకాల కార్డులు ఆహ్వాన పత్రికలుగా ముద్రిస్తున్నారు. కొందరు పెళ్లి కార్డులకు ఒక్కో దానికి 100 రూపాయల వరకు ఖర్చు పెడుతున్నారంటే వివాహాలకు ఎంతగా ప్రాధాన్యం ఇస్తూ ఖర్చు పెడుతున్నారో అర్థమవుతుంది. భోజనాల సంగతి ఉండనే ఉంది. పలు రకాల వంటకాలు, స్వీట్లు, పానియాలతో విందు భోజనాలు అక్కడే హాట్ హాట్‌గా తయారు చేసి వడ్డించేందుకు భారీగా ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. ఇంత హంగామా జరుగుతున్న పెళ్లిళ్లకు పురోహితులను కూడా ముందుగానే కుదుర్చుకోవటంతో వారు కూడా బిజీ అయిపోయారు. మొత్తానికి శ్రావణ మాసం పెళ్లి ముహూర్తాలతో పల్లెలు, పట్టణాలు కళకళలాడుతున్నాయి.



కళ్యాణ మండపం అలంకరణ



తీర్చిదిద్దిన కళ్యాణ మండపం



వివాహానికి వచ్చిన వారికి విందు భోజనం



అద్దంకిలోని శింగరకొండ ఆలయానికి శనివారం భారీగా వాహనాల్లో తరలివచ్చిన భక్తులు ఉన్న వాహనాలు, (ఇన్‌సెట్లో) ఆంజనేయుడికి ప్రత్యేక అలంకరణ,పొంగళ్లతో బారులు తీరిన భక్తులు


కిక్కిరిసిన శింగరకొండ

స్వామివారి సన్నిధిలో జరిగిన వివాహాలు

భక్తుల రాకతో కోలాహలంగా మారిన ఆలయ ప్రాంగణం

శింగరకొండ(అద్దంకిరూరల్): శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనృసింహ స్వామి వార్ల దేవాలయాలలో శ్రావణమాసం సందర్భంగా శనివారం ఆలయప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసి పోయింది. పట్టణం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసర ప్రాంత మంతా భక్తులతో సందడి వాతావరణం నెలకొంది. వేకువ జాము నుంచే స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. భక్తి శ్రద్ధలతో స్వామి వారికి నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆకు పూజలు, వాహన పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పొంగలిశాల వద్ద స్వామివారికి నైవేద్యం వండేందుకు మహిళలు బారులు తీరారు. పొంగళ్ల నైవేద్యంతో ధ్వజ స్తంభం వద్ద స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన నూతన వధూవరులు స్వామివారి సన్నిధిలో వివాహం చేసుకొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా జూనియర్ అసిస్టెంట్ చావా వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

కుడి ఎడమైతే పొరబాటు లేదోయ్ అంటాడు ఓ సినిమా కవి. తెలుగు సినిమాలలో గయ్యాళి అత్త అనగానే మనకు గుర్తుకువచ్చే పేరు సూర్యకాంతం. ఒక్కసారి ఆమె డైలాగులతోబాటు శరీర కదలికలను గుర్తుకుతెచ్చుకుంటే... డైలాగుకు తగ్గట్టు కదులుతున్న ఎడమచేయి కనబడుతుంది. అదే ఆమెకు ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. ఆమెకే కాదు ప్రపంచంలో ఎక్కడైనా ఎడమ చేతి వాటం వారికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. అయితే వారంటే కొంత చులకన భావం, హేళన ఉంటుంది. అలాంటి భావాన్ని పోగొట్టి వారిలో ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని నింపేందుకు ఏర్పడిందే 'లెఫ్ట్ హ్యాండర్స్ డే'. ప్రతి సంవత్సరం ఆగస్టు 13వ తేదీని ప్రపంచ లెఫ్ట్ హ్యాండర్స్ డే గా జరుపుకుంటాము.



కుడి ఎడమైతే బహుబాగులేవోయ్



ప్రముఖులెందరిదో ఎడమచేతి వాటం

నేడు లెఫ్ట్ హ్యాండర్స్ డే

ఒంగోలు కల్చరల్: ప్రపంచ జనాభాలో దాదాపు 10 నుంచి 12 శాతం మంది లెఫ్ట్ హ్యాండర్సే. వీరు రాయటం, వంటచేయటం వంటి పనులన్నీ ఎడమచేత్తోనే చేస్తారు. అయితే మనం కుడిచేత్తో ఎంత సులభంగా, సౌకర్యంగా అన్నిపనులు చేయగలమో వారు ఎడమచేత్తో అంతే సులభంగా చేయగలరు. మనిషి మెదడులో రెండు భాగాలుంటాయి. ఒకటి కుడి అర్ధగోళం (రైట్ హెమిస్ఫియర్), రెండోది ఎడమ అర్ధగోళం (లెఫ్ట్ హెమిస్ఫియర్). ఎడమ అర్ధగోళం చురుకుగా పనిచేసే వ్యక్తులు కుడిచేతి వాటం కలిగి కుడిచేత్తో రాయటం తదితర పనులు చేస్తుంటారు. ప్రపంచంలో ఎక్కువమందిలో ఎడమ అర్ధగోళం చురుకుగా ఉంటుంది. అయితే అతి కొద్దిమందిలో కుడి అర్ధగోళం ఎడమ అర్ధగోళం కంటే చురుకుగా పనిచేస్తుంది. వీరు ఎడమచేతివాటం కలిగిఉండి అన్ని పనులు ఎడమ చేత్తో చేస్తుంటారు. అయితే ఎడమచేతి వాటం మహిళల్లో కంటే పురుషుల్లోనే ఎక్కువ.

వీరు సామాన్యులు కారు

ఎడమచేతి వాటం కలిగిన వారు ఎంతో చురుకుతనం కలిగి ఉంటారని, కుడిచేతి వాటం వారికన్నా వీరిలో సృజనాత్మకత ఎక్కువని పరిశోధనలు చెబుతున్నాయి. వీరికి జ్ఞాపకశక్తికూడా అధికంగానే ఉంటుంది. వీరి మానసిక సామర్థ్యం ఎంతో అధికంగా ఉంటుంది. మానసిక ఒత్తిడిని తట్టుకునే శక్తి వీరిలో అధికంగా ఉంటుంది. వీరు అనుకున్న పనిని సాధించేదాకా కష్టపడే మనస్తత్వం కలిగిఉంటారు.



ఎడమచేతి ప్రముఖులెందరో..

అంతెందుకు ప్రపంచ ప్రముఖుల్లో అధికులు ఎడమ చేతి వాటం వారే అంటే అతిశయోక్తి కాదు. ఇప్పటివరకు నోబెల్ బహుమతి పొందినవారిలో 40 శాతం మంది లెఫ్ట్ హ్యాండర్సే. అగ్రరాజ్యం అమెరికాకు అధ్యక్షుడిగా పని చేసిన ఏడుగురిలో జార్జి బుష్, బరాక్ ఒబామాతో సహా ఐదుగురు లెఫ్ట్ హ్యాండర్సే. అందుకే ఎడమచేతి వాటం కలిగిఉంటే ఏదైనా సాధించగలరా లేక అలా సాధించిన వారు ఎడమచేతి వాటం కలిగి ఉన్నారా అనే విషయంపై అనేక పరిశోధనలు, సర్వేలు జరిగాయి. ప్రస్తుత మన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడి లెఫ్ట్ హ్యాండరే. అంతేకాదు భారత వ్యాపార దిగ్గజాలు రతన్ టాటా, లక్ష్మీ మిట్టల్ కూడా లెఫ్ట్ హ్యాండర్సే. ఇక క్రికెట్ ప్రపంచాన్ని శాసించిన సచిన్ టెండూల్కర్, సౌరవ్ గంగూలి, వినోద్‌కుంబ్లే, ఇర్ఫాన్ పఠాన్ వంటి వారిది ఎడమచేతి వాటమే. బాలివుడ్‌లో 'బిగ్ బీ' గా పేరుగాంచిన అమితాబ్ బచ్చన్ ఆయన కుమారుడు అభిషేక్ బచ్చన్‌లు లెఫ్ట్ హ్యాండర్సే. మన తెలుగు మహానటి సా వి త్రి ది ఎడమచేతి వాటమే. సో లెఫ్ట్ హ్యాండర్స్ రైట్ హ్యాండర్స్‌కి ఏమాత్రం తీసిపోరన్నమాట.



ఒంగోలులో ఎడమ చేత్తో పరీక్ష రాస్తున్న బాలికలు



ఎడమ చేత్తో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్లు ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహర్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నుర్గేవ్, సొనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పొడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పొడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్'. బార్ సబ్బులు, లిక్విడ్ & పొడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:

● స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్ ● వాటర్ ఫెజ్ ● లిక్విడ్ పంప్ ● వాటర్ చిల్లర్ ● ఎయిర్ కంప్రెషర్ ● వాటర్ హీటింగ్ సిస్టం ● సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం ● షింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం ● ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పాలిమర్ ● ఎఓఎస్ ● యాసిడ్ స్లరి ● ఎస్ఎల్ఎస్ ● ఎస్ఎల్ఇఎస్ ● యూరియా ● ఫైన్ సాల్ట్ ● కాస్టిక్ సోడా ● పర్‌ఫ్యూమ్స్ ● కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)

పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు

How much did the member gain?

QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these


2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these

3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour

4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these

5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.
Pie-chart show the percentage distribution of number of students who likes different subject
Total number of students = 1800



6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these

7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these

8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these

9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above

10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these

11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM

12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m

13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170

14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?
(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

1. (1) C.I – S.I $= P\left(\frac{R}{100}\right)^2$

$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$

$\Rightarrow$ P = ₹1600

When interest compounded half-yearly,

C.I $= 1600\left[\left(1+\frac{5}{100}\right)^4-1\right]$

$= 1600\times\left(\frac{194481}{160000}-1\right)$

$= 1600\times\frac{34481}{160000}$ = ₹ 344.81

S.I $= \frac{1600\times2\times10}{100}$ = ₹ 320

∴ Required difference
= 344.81 – 320 = ₹ 24.81

2. (2) Nisha takes 25 days to complete the work.
Alka is 25% efficient than Nisha
So, she takes $25\times\frac{4}{5}$ = 25 days.
Let Alka x days to complete the work.

$\frac{x}{20}+5\left(\frac{1}{20}+\frac{1}{25}\right)=1$

$\Rightarrow \frac{x}{20}+5\times\frac{9}{100}=1$

$\Rightarrow \frac{x}{20}=1-\frac{9}{20}$

$\Rightarrow \frac{x}{20}=\frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be x hours.

$\frac{600}{x}-\frac{600}{x+\frac{1}{2}}=200$

$\Rightarrow \frac{600}{x}-\frac{1200}{2x+1}=200$

$\Rightarrow 2x^2+x-3=0$

$\Rightarrow 2x^2-2x+3x-3=0$

$\Rightarrow 2x(x-1)+3(x-1)=0$

$\Rightarrow (2x+3)(x-1)=0 \Rightarrow x=\frac{-3}{2}, 1$

Ignore the –ve vanue of x.
∴ Time = 1 hour

4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}}=\frac{4}{9}$

$\frac{\text{Oil}}{\text{Tea}}=\frac{1.5}{14}=\frac{3}{28}$

$\frac{\text{Tea}}{\text{Coffee}}=\frac{5}{2}$

∴ Ratio of Wheat, Oil, Tea and Coffee
= 20 : 45 : 420 : 168

Cost of coffee per kg $=\frac{462}{11}$ = ₹ 42

∴ Cost of 2.5 kg wheat

$=\frac{42}{168}\times20\times2.5$ = ₹ 12.5

5. (5) Required probality

$=\frac{6c_1\times24c_1}{30c_2}+\frac{6c_2}{30c_2}$

$=\frac{6\times24}{435}+\frac{15}{435}=\frac{48}{145}$

(6-10) :

6. (1) No. of male who likes Physics

$=1800\times\frac{17}{100}\times\frac{7}{9}=238$

Total no. of students who like Chemistry $=1800\times\frac{23}{100}=414$

∴ Required % $=\left(\frac{238}{414}\times100\right)\%$
= 57.48% ≈ 57%

7. (2) Required total

$=1800\times\left(\frac{23+12+27}{100}\right)$

$=1800\times\frac{62}{100}=1116$

8. (2) Total no. of students who like English and Physics together

$=1800\times\left(\frac{27+17}{100}\right)=792$

Total no. of students who like Mathematics and Biology together

$=1800\times\left(\frac{13+12}{100}\right)=450$

∴ Required difference
= 792 – 450 = 342

9. (5) Required ratio
= 13 : 8

10. (3) No. of students who like Mathematics

$=1800\times\frac{13}{100}\times\frac{150}{100}$
= 351

No. of students who like Hindi

$=1800\times\frac{8}{100}\times\frac{75}{100}=108$

∴ Required total
= 351 + 108 = 459

11. (2) Let both trains meet t hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours
Distence travelled by first train
$= 150t$ km
Distance travelled by second train
$= 200(t-3)$ km
ATQ,
Total distance covered = 2375 km
$\Rightarrow 150t+200(t-3)=2375$
$\Rightarrow 350t=2375+600$
$\Rightarrow 350t=2975$
$\Rightarrow t=8.5$ hours
∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours
= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell
$=2\pi r=\pi d$
The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.
∴ Distance travelled in one revolution

$=\frac{7700}{3500}=\frac{11}{5}$ m.

$\Rightarrow \pi d=\frac{11}{5}$

$\Rightarrow \frac{22}{7}\times d=\frac{11}{5}$

$\Rightarrow d=0.7$ m

We need to double the distance covered in 3500 revolution.
∴ Distance covered in one revolution should be doubled.
∴ New diameter of wheel should be 2 × 0.7 = 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000
Discount given = 5% on M.P

∴ S. P $=50000\times\frac{95}{100}$
= ₹ 47,500

S.P of members

$=47,500\times\frac{85}{100}$ = ₹40,375

and additional discount for cash payment

$=40,375\times\frac{97}{100}$
= ₹ 39,163.75

∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour

$=\left(\frac{1}{6}+\frac{1}{10}\right)=\frac{4}{15}$

The part of tank filled by pipe B and C in 1 hour

$=\left(\frac{1}{10}+\frac{1}{15}\right)=\frac{1}{6}$

So, the part of tank filled up in 2 hrs

$=\frac{4}{15}+\frac{1}{6}=\frac{13}{30}$

Then, in 4 hours $=2\times\frac{13}{30}$

$=\frac{13}{15}$

∴ Empty part $=1-\frac{13}{15}=\frac{2}{15}$

So, the empty part of tank will be filled up by pipe A and B.

∴ Required time $=\left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$

$=\frac{1}{2}$ hours

∴ Total time taken $=4+\frac{1}{2}=4+\frac{1}{2}$ hours

ఉద్యోగాలు

ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు: ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.
టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.
టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.
పరీక్ష ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.mha.nic.in

అడ్మిషన్స్

తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.
కోర్సు కాలవ్యవధి: మూడేళ్లు
గవర్నమెంట్ సంస్థలు - సీట్లు: ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32
ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
అర్హత: 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18
ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: అక్టోబరు 7
క్లాసులు ప్రారంభం: అక్టోబరు 21 నుంచి
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200
రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: http://dme.telangana.gov.in



వనం-మనం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఫారెస్ట్ రేంజర్ జ్ఞానప్రకాశరావు

అగ్రిగోల్డ్ బాధితుల న్యాయం కోసం

16 నుంచి బస్సు యాత్ర

● ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

త్రిపురాంతకం: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు ఉద్యమిస్తామని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డీ శ్రీనివాస్ అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ఖాతాదారుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసిన అగ్రిగోల్డ్ యాజమాన్యం వారికి డబ్బులు చెల్లించకపోవడంతో మానసిక ఆందోళనతో బాధితులు ఆత్మహత్యలకు పూనుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులందరికీ న్యాయం చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేరడం లేదని అన్నారు. అగ్రిగోల్డ్ బాధితులందరికీ న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 16వ తేదీన శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు బస్సు యాత్ర చేసి బాధితులను చైతన్య పరుస్తామన్నారు. సమావేశంలో బాధితుల సంఘం నాయకులు బీవీ సుబ్బయ్య, పిచ్చయ్య, నారాయణ, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వృక్ష సంపదను కాపాడుదాం

ఫారెస్టు రేంజర్ జ్ఞానప్రకాశరావు

ఎర్రగొండపాలెం: మొక్కలు నాటి, దాన్ని పెద్దవి చేసి వృక్ష సంపదను కాపాడుకుందాం అని ఫారెస్ట్ రేంజర్ జ్ఞానప్రకాశరావు అన్నారు. శనివారం కొలుకుల గ్రామంలో 68వ వన మహోత్సవం సందర్భంగా అటవీ శాఖ అధికారులు వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చెట్టు కొట్టకుండా జీవనం లేదా? అన్న అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జ్ఞానప్రకాశరావు మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షతః అన్నారు. ఎక్కడైతే చెట్లు ఎక్కువగా ఉంటాయో అక్కడ వానలు కురిసి, పర్యావరణం, ప్రకృతి ప్రశాంతంగా ఉంటుందన్నారు. ముందుతరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు విరివిగా నాటి, వాటిని మహా వృక్షాలుగా పెంచాలన్నారు.

అడవులతోనే వన్యప్రాణుల మనుగడ ఉంటుందన్నారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజారావు, గ్రామపెద్దలు డి.మల్లయ్య, బి.వెంకటయ్య, రమణమ్మ, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న భక్తులు

త్రిపురాంతకంలో మనగుడి

త్రిపురాంతకం: సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోదండరామ స్వామి ఆలయంలో మన గుడి కార్యక్రమాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ శుద్ధి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఆదివారం నగర సంకీర్తన నిర్వహించనున్నారు. కార్యక్రమంలో హిందు ధర్మపరిరక్షణ ట్రస్ట్ జిల్లా సభ్యులు వై.ధనుంజయరావు, మండల ధర్మ ప్రచారక్ కేవీ రమణారెడ్డి, వెలుగూరి రమేష్, సత్యనారాయణరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

రేపు టీడీపీ సమావేశం

త్రిపురాంతకం: ఈ నెల 14న మండల కేంద్రంలోని ఎన్ఎస్పీ అతిథి గృహంలో టీడీపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు ఊట్ల సీతారామయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి జి. గురవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని పార్టీ కార్యవర్గసభ్యులు, సమన్వయ కమిటీ సభ్యులు, సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొనాలని కోరారు.

అగ్ని ప్రమాదంలో గిరిజనుడికి గాయాలు

ఎర్రగొండపాలెం : ఎర్రగొండపాలెం మండలం నల్లమల అడవిలోని పాలుట్ల గిరిజనగూడెంలో ఉడతల అంజయ్య (16) గిరిజన యువకుడు ఈనెల 8 గుడిసెలో నిద్రిస్తుండగా అగ్ని ప్రమాదం చోటుచేసుకొని అంజయ్య శరీరం 50 శాతం మంటల్లో కాలిపోయి తీవ్ర గాయాలకు గురయ్యాడు. వెంటనే ఒంగోలు రిమ్స్‌కు తరలించి వైద్యం అందిస్తున్నారు. శనివారం అందిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు బాధితుడి నుంచి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.


చికిత్స పొందుతున్న అంజయ్య

అందని మరుగుదొడ్ల బిల్లులు

● లబ్ధిదారుల ఇబ్బందులు
● అధికారుల అలసత్వం
● ప్రచారానికే పరిమితం
● నెరవేరని లక్ష్యం

పెద్దారవీడు: మహిళల ఆత్మ గౌరవానికి భంగం కలగనివ్వం అని ప్రభుత్వం ప్రతి ఇంటిలోనూ మరుగుదొడ్డిని నిర్మించేందుకు ముందుకొచ్చింది. వ్యక్తిగత మరుగుదొడ్లతో ఆరోగ్యం అని పెద్దఎత్తున యంత్రాంగం ప్రచారం సైతం చేస్తోంది. మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు వెనువెంటనే బిల్లులు మంజూరు చేస్తామని అధికారులు చెప్తున్నారు. కాస్త చైతన్యవంతులైన ప్రజలు మరుగుదొడ్ల నిర్మాణానికి పూనుకున్నారు. బిల్లుల చెల్లింపులో జాప్యంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు మధ్యలోనే ఆపేసుకోగా, మరికొందరు అప్పుచేసి కట్టించుకున్నారు. బిల్లులు అందకపోవడంతో వారు ఆవేదన చెందుతున్నారు. మరుగుదొడ్లపై ప్రచారం భారీ ఉన్నా.. ఆచరణలో అధికారులు విఫలమవుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. బిల్లులు చెల్లించకపోతే లక్ష్యం ఎలా నెరవేరుతుందని అంటున్నారు. మండలానికి 1855 మంజూరు కాగా, వీటిలో 401 పూర్తయ్యాయి. 333 నిర్మాణంలో ఉన్నవి. వీటిలో సగం పైగా బిల్లులు అందకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద 3456 మంజూరు కాగా, 320 నిర్మాణదశలో ఉండగా, 3136 మరుగుదొడ్లు నిర్మించారు. వీటిలో సగం పైగా బిల్లులు అందలేదు. అధికారులను అడిగినా బదులివ్వడంలేదని లబ్ధిదారులు వాపోతున్నారు. బిల్లుకోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. నిధులు మంజూరు కాలేదని, విడుదల కాగానే మీ ఖాతాలకు జమ అవుతాయని అధికారులు చెప్తున్నారు. స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్ల లక్ష్యం నెరవేరాలంటే అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, వెంటనేబిల్లులు మంజూరు చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.


మరుగుదొడ్డి నిర్మించుకున్నా బిల్లు రాలేదు

ఆ వినతులకు పరిష్కారమేదీ!

ఎర్రగొండపాలెం : గతనెల 19 వతేదీ జరిగిన నియోజకవర్గస్థాయి ప్రత్యేక ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ (మీకోసం) కార్యక్రమంలో ఐదు మండలాల నుంచి 482 వినతులు ప్రజలు అందజేశారు. వినతులు స్వీకరించి 23 రోజులు గడిచినా నేటికీ పరిష్కార చర్యలు తీసుకోలేదు. ప్రత్యేక మీకోసంలో సమర్పించిన విజ్ఞప్తులపై మండల అధికారులు కన్నెత్తి కూడా చూడలేదు. ఎర్రగొండపాలెం నుంచి 220, త్రిపురాంతకం 136, పెద్దారవీడు 15, దోర్నాల 29, పుల్లలచెరువు మండలం నుంచి 82 అర్జీలు అందజేశారు. వీటిని ఒక తేదీ నిర్ణయించి పరిష్కరించాలని ఆర్డీవో తహసీల్దార్, అధికారులకు ఆదేశించారు. అర్జీలు పెండింగ్‌లో ఉండకుండా త్వరితగతిన పరిష్కరించేందు కోసం నిర్వహించిన ప్రత్యేక మీకోసంలోనైనా తమ అర్జీలకు మోక్షం కలుగుతుందని ప్రజలు, రైతులు ఆశించినప్పటికీ ప్రయోజనం లేదు. ఏ మండలంలోనూ సమస్యల పరిష్కారం పై అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

పొంచి ఉన్న ప్రమాదం

పెద్దారవీడు: పెద్దారవీడు - దోర్నాల, గొబ్బూరు, చట్లమిట్ల మూల మలుపుల వద్ద వాహన చోదకులు ప్రమాదాలకు పిలుపుగా తయారయ్యాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయం పలువురిని వెంటాడుతుంది. మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవటంతో ప్రజలు వి కలాంగులుగా, మృత్యువాతకు గురవుతున్నారు. మలుపుల వద్ద చిల్ల చెట్లు ఉండటంతో వ చ్చే వాహనదారుడు ఏమి అర్థం కాని పరిస్థితి ఉంటుంటున్నారు. ఎదురుగా వస్తున్న వాహనం కనిపించక వాహన చోదకులు మృత్యు వాతకు గు రవుతున్నారు. గుంటూరు, కర్నూలు, శ్రీశైలం, మార్కాపురం ఎన్నో వాహనాలు తిరుగుతుంటాయి. ఇప్పటికైనా మూల మలుపుల వద్ద సూచనల బో ర్డులను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

‘గంగవరం’ బురద మయం

● రహదారులు అధ్వానం
● నిధులున్నా వేయని సీసీ రోడ్డు
● పారిశుధ్య చర్యలు శూన్యం
● రోగాలతో ప్రజలు సతమతం

పుల్లలచెరువు : గ్రామాల్లో శుభ్రత కరువై పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. గ్రామాల్లో పారిశుధ్యం మచ్చుకైనా కనిపించడం లేదు. గ్రామాల్లో మురుగునీరు రోడ్లపై చేరి చిన్నచిన్న నీటి కుంటలుగా దర్శనమిస్తున్నాయి. గంగవరం పంచాయతీలో పడిన కొద్దిపాటి వర్షానికే రోడ్లు బురదమయ్యాయి. ప్రజలు నడిచేందుకు, వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. గంగవరం గ్రామ పంచాయతీకి 14వ ఆర్థిక సంఘం నిదులు రూ.25లక్షలు మంజూరు చేసినా నేటికీ సీసీ రోడ్లు నిర్మించలేదు. అంతర్గత రహదారులు సైతం అధ్వానంగా ఉన్నాయి. పాలకులు, అధికారులు నిధులు పక్కదారి పట్టించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలన్నీ సీసీ రోడ్లతో సుందరంగా తీర్చిదిద్దుతామన్న హామీలు అమలుకు నోచుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు 15 గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యాన్ని తొలగించిన దాఖలాలు లేవు. దీంతో చినుకు పడితే ఈ రహదారులు నరకాన్ని తలపిస్తాయి. వీధుల్లో మురుగునీరు ప్రవహిస్తుంది. ఫలితంగా ప్రజలు రోగాలతో బాధపడుతున్నారు. జిల్లా అధికారులు స్పందించి సీసీ రోడ్లు, మురుగు కాల్వలను ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


గంగవరం గ్రామ ప్రధాన రోడ్డు దుస్థితి

12వ వార్డులో సమస్యలను పరిష్కరిస్తా

మార్కాపురం వన్‌టౌన్ : పట్టణంలోని 12వ వార్డులోని సమస్యలు దశల వారీగా పరిష్కరిస్తామని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హామీ ఇచ్చారు. శనివారం 12వ వార్డులో ఆయన వార్డు బాట చేపట్టారు. ఈ సందర్భంగా నీటి సరఫరా, రేషన్ కార్డులు, పెన్షన్‌లు తదితర ప్రభుత్వ పథకాలు అమలు గురించి ఆరా తీశారు. స్థానికులు సమస్యలపై విన్నవించారు. ఈ యన వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

డీప్ బోరు పనుల ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న మల్లికార్జున్

మార్కాపురం వన్‌టౌన్ : పట్టణంలోని 5వ వార్డులో గల డీప్ బోరులో భూగర్భజలాలు అడుగంటం తో శనివారం బోరును మరింత లోతు తవ్వే కార్యక్రమాన్ని టీడీపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు వక్కలగడ్డ మల్లికార్జునరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మూడేళ్లుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు అందించామని, ఈ ఏడాది వర్షాభావంతో పట్టణంలో నెలకొన్న నీటి ఎద్దడిని నివారించేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దాసరి వెంకటేశ్వర్లు, ఎల్‌పీ హనీఫ్, చిలకపాటి వెంకట చెన్నయ్య, కొప్పుల వెంకటేశ్వర్లు, కొండప్ప, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీ అమలులో బాబు విఫలం

ముండ్లమూరు : ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతున్నారని, రానున్న ఎన్నికల్లో వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావడం ఖాయమని దర్శి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. ఉమామహేశ్వర అగ్రహారంలో మహలక్ష్మమ్మ జాతర సందర్భంగా శుక్రవారం రాత్రి వైసీపీ నాయకులు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు లోకేష్ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్నారన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలం చెందారన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, మండల మాజీ కన్వీనర్ పాల్గొన్నారు.

కదలని మురుగు

చెరువు అలుగులో పేరుకుపోతున్న వ్యర్థాలు

దోమలు, దుర్వాసనతో స్థానికుల అవస్థలు

మార్కాపురం వన్‌టౌన్ : పట్టణంలోని చెరువు అలుగు వద్ద మురుగు నీరు పారక తీవ్ర దుర్గంధం వెలువడుతుంది. స్థానిక రేడియో స్టేషన్ సమీపంలోని అలుగు నీటి పారుదల శాఖకు చెందింది. చెరువుకు నీరు పట్టణంలోని 3, 6, 7, 8, 9 వార్డులు చిన్న మసీదు, తూర్పువీధి మీదుగా వెళుతుంది. మార్గమధ్యలో కాలువ పూడిక తీయకపోవడంతో నీరు సక్రమంగా పారడం లేదు. పైపెచ్చు మురుగు నిలిచి దోమలు వ్యాపిస్తున్నాయి. పందులు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. అలుగు వద్ద ఇటీవల బ్రిడ్జి కూలడంతో తాత్కాలికంగా పైపులు వేశారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా భూమి కంటే ఎత్తులో వాటిని ఏర్పాటు చేయడంతో మురుగు పారడం లేదు.

అలుగు కాలువను మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు పరిశీలించి, సిమెంట్ లైనింగ్ చేసి మురుగు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



చెత్తతో నిండిన కాలువ



ఎత్తుగా వేసిన పైపులు

చెన్నకేశవస్వామికి ప్రత్యేక పూజలు





చెన్నకేశవస్వామి, రాజ్యలక్ష్మి అమ్మవారి మూలవిరాట్లు

మార్కాపురం వన్‌టౌన్ : పట్టణంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం చెన్నకేశవ స్వామి రాజ్యలక్ష్మి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు, నంద్యాల తిరుమలాచార్యులు స్వామి మూల విరాట్‌కు సుప్రభాతసేవ, విశేష పూజలు, మహా నైవేద్యం చేపట్టారు. శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మి చెన్నకేశవ స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అలంకరణలు చేసి, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని రాజ్యలక్ష్మి అమ్మవారి మూల విరాట్, ఉత్సవ మూర్తికి విశేష పూజలు చేశారు. రాయలసీమ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి, అమ్మవార్లను దర్శించి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ యక్కలి కాశివిశ్వనాథం, ధర్మకర్తల ఆధ్వర్యంలో సిబ్బంది భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

మార్కాపురం వన్‌టౌన్: మండలంలోని రాయవరం అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ రూరల్ సీడీపీవో షేక్ రమిజాభాను ఆధ్వర్యంలో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన సంప్రదాయంలో పండుగలు, కొలుపులు, ఉత్సవాలు, జాతరలు ఒక భాగమని, వీటిని నిర్వహించడం ద్వారా ప్రజల్లో మంచి వాతావరణం ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ భారతీయ సంస్కృతి కాపాడి, ముందు తరాల వారికి అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. తొలుత చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో చేసిన నృత్యాలు, ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. ఉట్టికొట్టే



కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

కార్యక్రమం సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎం.అన్నపూర్ణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ప్రతిభను మెరుగుపరిచేందుకు పోటీ పరీక్షలు దోహదం



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

మార్కాపురం వన్‌టౌన్ : ప్రతిభను మెరుగుపరిచేందుకు పోటీ పరీక్షలు దోహదపడతాయని వీహెచ్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగ శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా శనివారం మెకానికల్, ఇంజనీరింగ్ విద్యార్థులకు భారతదేశ చరిత్ర, స్వాతంత్ర్య సంగ్రామంలో ఎదుర్కొన్న సమస్యలు, అప్పటి ఆర్థిక రాజకీయ అంశాలపై క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీ పరీక్షలు, ఆటలపై దృష్టిపెట్టాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

శిక్షణతో టీడీపీ పటిష్ఠం

వెలిగండ్ల(కనిగిరి) : టీడీపీ శ్రేణులకు ఇస్తున్న శిక్షణతో పార్టీ మరింత పటిష్ఠపడుతుందని మండల పార్టీ అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కందుకూరులో శనివారం వెలిగండ్ల మండల పార్టీ కార్యకర్తల శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా కాశిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని 21 గ్రామ పంచాయతీల గ్రామకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, క్రియాశీలక సభ్యులు, కార్యవర్గసభ్యులు శిక్షణలో పాల్గొన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలన్న అంశాలపై శిక్షణ ఇచ్చారు.

తృతీయ రాజకీయ శక్తికి సన్నాహాలు

పామూరు : ఎన్నికల హామీలను విస్మరించిన బీజేపీ రహస్య అజెండాలను అమలుచేసి ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎంఎల్ నారాయణ చెప్పారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో తమ పార్టీ పోరాడుతుందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా తమ పార్టీ తృతీయ రాజకీయ శక్తి ఏర్పటుకు సన్నద్ధమవుతున్నట్టు తెలిపారు. స్థానిక జీవైఆర్ భవనంలో మండల సమితి సమావేశం శనివారం పీ. రఘునాధరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

• మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కందుల

మార్కాపురం వన్‌టౌన్ : పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక పథకాలు ప్రవేశపెట్టారని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక 29వ వార్డుకు చెందిన కొండా రమణయ్యకు శనివారం లక్ష రూపాయల చెక్కు అందజేశారు. నిరుపేదైనా రమణయ్య ఆరోగ్యం సరిగా లేకపోవడంతో వైద్యం చేయించుకునేందుకు ముందస్తుగా డబ్బులు ఇచ్చే పథకంలో భాగంగా ప్రభుత్వం అందజేసే చెక్కును కందుల పంపిణీ చేశారు.

కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులైజేషన్ కోసం

పోరాటాలకు సిద్ధం కావాలి

మార్కాపురం వన్‌టౌన్ : విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులైజేషన్ కోసం పోరాటాలకు సిద్ధం కావాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఒంగోలు రీజియన్ కార్యదర్శి వైవీఎస్ నరేష్ పిలుపునిచ్చారు. స్థానిక కోమటి కుంట సబ్ స్టేషన్ ఆవరణలో మార్కాపురం డివిజన్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం శనివారం షేక్ పెద్దబాష అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఈ నెల 16న విజయవాడలో విద్యుత్ యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేయడానికి రాష్ట్రంలోని అన్ని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘాలు హాజరు కావాలన్నారు. ఒంగోలు రీజియన్ అధ్యక్షుడు రాగయ్య మాట్లాడుతూ పోరాటాలకు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు

• సినిమాలు

మార్కాపురం

శ్రీనివాస	- డిజె
రాధాకృష్ణ	- నక్షత్రం
సాయిబాలాజి	- ఫిదా
విశ్వేశ్వర	- లై
జగదీశ్వరీ	- గౌతమ్‌నంద
విజయా	- నిన్ను కోరి

పొదిలి

వెంకటేశ్వర	- లై
హరికృష్ణ	- నేనే రాజు నేనే మంత్రి
రాఘవేంద్ర	- జయ జానకి నాయక

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి



జంతర్‌మంతర్

1. కా్రపారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్పూ ▸..............................

జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸....................
2. YRAE ▸....................
3. TECU ▸....................

పదాలు కనుక్కోండి

APRIL WORD SEARCH

a	d	x	a	l	i	p	c	w	a	i
y	i	g	b	e	e	d	u	j	n	s
k	a	a	i	o	l	a	v	t	h	s
u	m	e	o	h	o	f	d	u	o	e
f	b	z	i	i	u	f	h	l	i	m
a	n	c	k	j	a	o	i	i	i	y
h	d	b	n	g	r	d	o	p	u	i
a	e	e	e	l	b	i	i	o	j	v
m	a	g	f	o	o	l	u	d	p	a
e	a	s	t	e	r	v	i	k	e	x
p	s	a	l	m	e	o	i	o	u	a
b	v	t	o	u	u	n	c	t	o	t
c	u	n	d	e	r	g	r	a	d	s
p	a	s	s	o	v	e	r	u	u	e
e	s	h	o	w	e	r	s	r	y	i
d	a	t	a	b	f	e	d	u	r	n
v	b	l	o	o	m	q	f	s	a	i
e	s	h	p	f	g	z	v	w	x	a

WORDS
- showers
- underground
- daffodil
- tulip
- bloom
- taurus
- diamond
- earth
- easter
- passover
- fool

నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం






పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.

ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?


బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.

టీచర్ : !!!!!!!!

చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా : ఉల్లిపాయ జంతర్‌మంతర్ : 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం జంబ్లింగ్ వర్డ్స్ : 1. WOOL 2. YAER 3. CUTE

ఐపీఎస్ కాకుంటే రైతునయ్యేవాడిని!



తల్లిదండ్రులు, భార్యతో ఎస్పీ ఏసుబాబు

విద్య పూర్తి చేశా. ప్రతి తరగతిలోనూ స్కూల్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించా. ఇంటర్మీడియట్‌లోనూ కాలేజీ స్థాయిలో టాపర్‌గా నిలిచా. ఇంటర్‌లో ఉండగా పది మందికి సహాయపడే ఉద్యోగం కానీ, వ్యవసాయం కానీ చేయాలన్న నిర్ణయాని వచ్చా. సివిల్స్ రాయలన్న ఆలోచన అప్పట్లోనే వచ్చింది. తదనుగుణంగా ఇంజనీరింగ్‌లో చేరకుండా అమలాపురంలో డిగ్రీలో చేరా. అయితే అది నచ్చక ఫస్టియర్ అయిన వెంటనే స్వస్తి చె ప్పా. తల్లిదండ్రుల సహకారంతో ఒక సంవత్సరం వృథా అయినా పర్వాలేదని భావించి యానాంలో ఇంజనీరింగ్‌లో చేరా.

చెన్నైలో ఐటీ ఉద్యోగం

ఇంజనీరింగ్ చివరి సంవత్సరంలో ఉండగానే చెన్నైకు చెందిన ఓ ఐటీ కంపెనీలో ఉద్యోగానికి ఎంపికయ్యా. కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఇంజనీరింగ్ పూర్తయిన వెంటనే ఉద్యోగంలో చేరిపోయారు. చేతినిండా పని, నెల తిరిగే సరికి జీతం! అంత వరకూ ఓకే కానీ, ఆ ఉద్యోగం ఏసుబాబుకు సంతృప్తినివ్వలేదు. సమాజంతో సంబంధం లేని ఉద్యోగం వృథా అని భావించా. ఆ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పలేక మథనపడుతూ ఉద్యోగంలో కొనసాగా. ఆ సమయంలోనే నాన్న వెంకటేశ్వర్లు గుండె జబ్బుకు గురయ్యారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు వైద్యశాలలో ఆయనకు శస్త్ర చికిత్స కూడా చేశారు. ఒక్కడినే కుమారుడిని కావడంతో ఆసుపత్రి వ్యవహారాలు, తండ్రి యోగక్షేమాలు చూసుకునేందుకు చెన్నై నుంచి వచ్చేశా. ఈ సమయంలో మీకు దూరంగా ఉండలేనంటూ తల్లిదండ్రులను ఒప్పించి ఐటీ ఉద్యోగానికి రాజీనామా చేశా. ఆ తర్వాత కొద్ది రోజులకు ఖాళీ ఉండొద్దని, ఏదో ఒకటి చేయాలని తల్లిదండ్రులు, స్నేహితులు ఒత్తిడి చేయడంతో సివిల్స్ వైపు దృష్టి సారించా. తల్లిదండ్రులకు దగ్గరగా ఉండాలన్న ఉద్దేశంతో తొలుత హైదరాబాద్‌లో శిక్షణ తీసుకున్నా. ఆ సమయంలో గత కాలపు పరీక్షా పత్రాలను సమీకరించుకుని వాటిని అధ్యయనం చేయడం కలిసి వచ్చింది. హైదరాబాద్‌లో శిక్షణ అనంతరం ఢిల్లీలో కొద్ది రోజులు శిక్షణ తీసుకున్నా.

చదువే ముఖ్యం

పుస్తకమే నా నేస్తం. అందుకే క్రీడల పట్ల పెద్దగా ఆసక్తి చూపలేదు. సినిమాలపైన కూడా ఆసక్తి తక్కువే. ఏమాత్రం సమయం దొరికినా పుస్తకాలు చదివేవాడిని. లేకుంటే తల్లిదండ్రులతో కలిసి పొలంబాట పట్టేవాడిని. మధ్యలో కొంతకాలం వారి తల్లిదండ్రులు వ్యవసాయానికి స్వస్తి చెప్పి పొలాన్ని కౌలుకు ఇచ్చారు. తప్పనిసరి పరిస్థితుల్లో అలా చేయాల్సి వచ్చిందని, అది నా మనసుకు ఎంతో బాధ కల్గించింది. అటు పొలంబాట పట్టడం, ఇటు చదువుకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఆటలతోపాటు, సినిమాలపై పెద్దగా ఆసక్తి చూప లేదు. అందుకే నాకు ఫలానా క్రీడ అన్నా, క్రీడాకారుడన్నా, నటుడు అన్నా ప్రత్యేక అభిమానం ఉండదు. పది మంది మంచి సినిమా అని చెప్పడంతోపాటు, సామాజిక స్పృహతో ఉందంటే చూస్తా. పుస్తక పఠనానికి మాత్రం ప్రాధాన్యం ఇస్తా. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాలను తెలుసుకునేందుకు ఆసక్తి చూపుతా. వాటికితోడు సామాజికపరమైన సమస్యలను అధిగమించేందుకు తోడ్పటే అంశాలపై ఎక్కువ దృష్టి సారిస్తా. ఇవే నేను సివిల్స్‌కు ఎంపికవడానికి దోహదం చేశాయి.

కుటుంబపరంగా ఆచితూచి అడుగు

కుటుంబపరంగా తీసుకునే నిర్ణయాలపై కూడా ఆచితూచి అడుగు వేస్తానని ఏసుబాబు చెప్పారు. నేను ఎంబీబీఎస్ పూర్తి చేసిన అలివేలు అంకితను వివాహం చేసుకున్నా. ఏదైనా ఒక విభాగంలో స్పెషలైజేషన్ చేయిస్తే చెరోచోటా ఉండాల్సి వస్తుందని ఉద్దేశంతో ఆమెను ఒప్పించి రేడియాలజిస్టు పూర్తి చేయించా. ప్రస్తుతం సౌర్య భద్రీరామ్ అనే కుమారుడు ఉండగా, రెండ్రోజుల క్రితం అలివేలు అంకిత మరో పాప జన్మించింది.

విశాఖలో తొలి పోస్టింగ్

విశాఖ జిల్లా నర్సీపట్నంలో నాకు తొలి పోస్టింగ్ లభించింది. అక్కడ బాధ్యతలు చేపట్టిన నేను మవోయిస్టుల ఏరివేతతోపాటు, సాధారణ ప్రజల ప్రయోజిత కార్యక్రమాల నిర్వహణకు ప్రాధాన్యం ఇచ్చా. ఇక్కడ మీకో ఉదాహరణ చెప్పాలి. 'నేను పనిచేసే ప్రాంతానికి చెందిన పలువురు ఒక బృందంగా కాశీ వెళ్లారు. వారిలో 70 ఏళ్ల వృద్ధుడు తప్పి పోయాడు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు, యాత్రకు వెళ్లిన సహచరులు ఆందోళనకు గురయ్యారు. రకరకాల ప్రయత్నం అనంతరం వారంతా నన్ను కలిశారు. వారణాసి ప్రాంతంలో పోలీసు శాఖలో నాకు పరిచయం ఉన్న, నాతో చదువుకున్న వారందరినీ రంగంలోకి దించి ఆ వృద్ధుడిని పట్టుకుని స్వగ్రామానికి చేర్చాను. అప్పుడు వారి కుటుంబ సభ్యుల కళ్లలో చూసిన ఆనందం ఎప్పటికీ మర్చిపోలేను.

వృద్ధుల కృతజ్ఞతలు కన్నీరు పెట్టించాయి

ఇక్కడ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కొద్దిరోజులకు 80 ఏళ్ల పైబడిన వృద్ధ దంపతులు నా కార్యాలయం వద్ద తటస్థించారు. వెంటనే వారిని పిలిచి సమస్య తెలుసుకున్నాను. వారికి ఉన్న ఏకైక కుమారుడు మిలటరీలో పని చేస్తుంటే అతని ఉద్యోగ క్రమబద్ధీకరణకు సంబంధించి అవసరమైన ధ్రువీకరణ ఇక్కడి పోలీసుల నుంచి వెళ్లలేదని తెలుసుకున్నాను. వెంటనే సంబంధిత అధికారులను ఫోన్‌లోకి తీసుకుని సమస్య పరిష్కరించాలని ఆదేశించాను. 24 గంటల్లో వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నాను. ఆ తర్వాత కొద్ది రోజులకు నేను నా కార్యాలయంలోకి వెళ్తుండగా ఆ వృద్ధ దంపతులు ఎదురుపడి 'మా కుమారుడు ఉద్యోగం నిలబడింది, వాడూ, వాడి పిల్లలకు ఇబ్బంది లేదు. మీరే మాకు దేవుడు' అని అనండంతో కన్నీళ్లు వచ్చాయి. సమస్య చిన్నదయినా దాన్ని పరిష్కరించడం సంతృప్తి నిచ్చింది.

కడప జిల్లాలో ఓఎస్డీగా పని చేసిన సమయంలో ఎర్ర చందనం స్మగ్లర్ల ఆట కట్టించా. 10 మాసాల వ్యవధిలో అంతర్జాతీయ స్మగ్లర్లను కూడా గుర్తించి 26 మందిపై పీడీ యాక్టు నమోదు చేసి జైలుకు పంపా. నాకు నా సిబ్బంది సంక్షేమం ముఖ్యం. వారు ప్రజలకు సత్వర న్యాయం అందించడం కూడా అంతే ప్రధానం. అందుకోసమే నేను సిబ్బందికి అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తా. అలాగే పని చేయించుకుంటా. అలా అని క్రమ శిక్షణ తప్పితే ఉపేక్షించేదు లేదు.

మిత్రుడు చెప్తేనే ఐపీఎస్‌కు ఎంపికైనట్లు తెలిసింది



శిక్షణ సమయంలో ఎస్పీ ఏసుబాబు

మిత్రుడు ఫోన్ చేసి చెప్పే వరకు నేను ఐపీఎస్‌కు ఎంపికైన విషయం తెలియలేదు. సివిల్స్ ఇంటర్వ్యూ పూర్తయిన తర్వాత స్వగ్రామానికి వచ్చిన నేను అమ్మానాన్నలతో నాకు అవకాశం దక్కుతుందన్న చెప్పాను. అయితే లోలోపల ఉన్న అనుమానంతో మరోసారి పరీక్షకు సిద్ధమయ్యేందుకు ఢిల్లీ వెళ్లా. ఆ ప్రయత్నంలో ఉండగా ఒక మిత్రుడు ఫోన్ చేసి ఏపీఎస్ ఫలితాలు వచ్చాయని, నాకు 105 ర్యాంకు వచ్చిందని చెప్పారు. 2011లో సివిల్స్‌కు ఎంపికైన తాను నర్సీపట్నం, కడపల్లో విధులు నిర్వర్తించినట్లు చెప్పారు. తొలిసారి ప్రకాశం ఎస్పీగా బాధ్యలు చేపట్టానన్నారు. నన్ను చూసి తల్లిదండ్రులు పడుతున్న ఆనందమే నాకు తృప్తినిస్తుందని ఆయన చెప్పారు.

ఇసుకలో మస్కా

అద్దంకి : జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకూ అడ్డూ అదుపూ లేకుండాపోయింది. నిబంధనలకు విరుద్ధంగా క్వారీయింగ్ జరుగుతోంది. నదీ పరివాహక ప్రాంతాలు, వాగులను అడ్డా చేసుకుని కొందరు అక్రమార్కులు దండిగా సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలో 11 రీచ్‌లకు మాత్రమే ప్రభుత్వం అనుమతించగా నదులు, వాగులు ఉన్న చోట్ల 100కుపైగా అనధికారిక రీచ్‌లు నడుపుతున్నారు. అక్కడ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక క్వారీయింగ్ చేస్తూ దండిగా సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఇటీవల లోడింగ్, రవాణాకు నిర్ణయించిన ధరలు జిల్లాలో ఎక్కడా అమలు కావడం లేదు.

11 రీచ్‌లలో తవ్వకాలకు ప్రభుత్వం అనుమతి

జిల్లాలో మద్దిపాడు మండలంలోని మద్దిపాడు, నందిపాడు, నాగులుప్పలపాడు మండలంలోని మద్దిరాలపాడు, చదలవాడ, చక్రాయపాలెం-1, చక్రాయపాలెం-2, రామాయపాలెం, గుడ్లూరు మండలం దారకంపాడు, ఉలవపాడు మండలం కొల్లూరుపాడు, రాజుపాలెం, జరుగుపల్లి మండలం కె బిట్రగుంట, ఒంగోలు మండలం కరవది రీచ్‌లను ప్రభుత్వం అధికారికంగా గుర్తించింది. జిల్లాలోని ఏ ప్రాంతం ప్రజలైనా ఆయా రీచ్‌ల నుంచి ఇసుకను పొందవచ్చు. కానీ అక్కడ కూలీలతో మాత్రమే ఇసుక లోడింగ్ చేయాలి. అందు కోసం ట్రాక్టర్ యజమాని రూ. 3000 చెల్లించాల్సి ఉంటుంది. యంత్రాలతో క్వారీయింగ్ చేయకూడదు.

అనధికారికంగా 100 ప్రాంతాల్లో క్వారీయింగ్

ప్రభుత్వం నిబంధనల ప్రకారం గుర్తించిన రీచ్‌లలో మాత్రమే ఇసుక తవ్వకాలు చేపట్టాల్సి ఉంది. కానీ జిల్లాలో అందుకు విరుద్ధమైన పరిస్థితి నెలకొంది. గుండ్లకమ్మ, చిలకలేరు, ఓగేరు, పాలేరు, మూసి, తదితర నదులతో పాటు స్థానికంగా ఉన్న వాగుల నుంచి పెద్ద ఎత్తున ఇసుక తరలింపు జరుగుతోంది. ఇలా 100 ప్రాంతాల నుంచి ఇసుక అక్రమ తరలింపు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అద్దంకి ప్రాంతంలోని గుండ్లకమ్మ నదిలో చక్రాయపాలెం వద్ద రెండు రీచ్‌లు, రామాయపాలెం వద్ద ఒక రీచ్‌ను అధికారులు గుర్తించి ఇసుక తరలింపునకు అవకాశం కల్పించగా అనధికారికంగా బల్లికురవ మండలం చిన్నజమ్మలమడక, అద్దంకి మండలం మైలవరం, ఉప్పలపాడు, వెంపరాల, గోపాలపురం, తిమ్మాయిపాలెం, దక్షిణ అద్దంకి, వేలమూరిపాడు, కొటికలపూడి, ధేనువకొండ, ముండ్లమూరు మండలం కంభంపాడు, మారెళ్ల, జమ్మల మడకల్లో అనధికారిక రీచ్‌లు నడుస్తున్నాయి. చిలకలేరు పరివాహక ప్రాంతమైన అద్దంకి మండలం మోదేపల్లి, పేరాయపాలెం, రాళ్లపల్లి, కుంకుబాడు, తాళ్లూరు మండలం మల్కాపురం, ముండ్లమూరు మండలం పోలవరం, తదితర ప్రాంతాల నుంచి కూడా ప్రస్తుతం పెద్ద ఎత్తున ఇసుక తరలింపు జరుగుతోంది.

అమలు కాని ధరలు

ప్రభుత్వం ఇసుక ఉచితమని ప్రకటించింది. అయితే లోడింగ్, రవాణాకు సంబంధించి ధరలు నిర్ణయించింది. వారం నుంచి ఇవి అమల్లోకి వచ్చాయి. ఆ ప్రకారం గుర్తించిన రీచ్‌లలో ఇసుక లోడింగ్ చేసిన కూలీలకు రూ. 300 చెల్లించాల్సి ఉంటుంది. రవాణా ఖర్చుల కింద ట్రాక్టర్ ట్రక్కు ఇసుకకు 5 కి.మీ. లోపు అయితే రూ. 400, 10 కి.మీ వరకు రూ. 600, అంతకు మించి ప్రతి కి.మీకు రూ. 35 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని ప్రకటించింది. అయితే జిల్లాలో ఈ ధరలు అమలు కావడం లేదు. గృహ నిర్మాణదారుల అవసరాన్ని ఆసరా చేసుకుని ట్రాక్టర్‌ల యజమానులు ఇష్టానుసారం వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం అద్దంకి పట్టణానికి రూ. 700కే చేయాల్సిన ట్రాక్టర్ ట్రక్కు ఇసుకకు రూ. 1200 చెల్లించాల్సి వస్తోంది. ఇసుక లోడింగ్ చేసినందుకు రూ. 300 బదులు రూ. 600 వసూలు చేస్తున్నారు. దీనిపై ఎవరైనా ప్రశ్నిస్తే ఇసుక జల్లెపట్టినందుకు అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ట్రాక్టర్ ద్వారా 5 కి.మీ లోపు ఉన్న అద్దంకి పట్టణానికి రూ. 500 నుంచి రూ. 600 వరకూ వసూలు చేస్తున్నారు. గుండ్లకమ్మ నుంచి అద్దంకి పట్టణం మూడు కిలోమీటర్ల లోపు మాత్రమే ఉన్నప్పటికీ ట్రాక్టర్ ఇసుక ఇంటికి చేరడానికి రూ. 1200 వరకూ వెచ్చించాల్సి వస్తోంది. మిగిలిన గ్రామాలకైతే ట్రాక్టర్ల యజమానులు ఇష్టానుసారం దండుకుంటున్నారు.

యథేచ్ఛగా యంత్రాల వినియోగం

ప్రభుత్వం యంత్రాల ద్వారా ఇసుక తవ్వకాలను నిషేధించినప్పటికి రామాయపాలెం రీచ్‌లో మాత్రం డోజర్లను ఉపయోగించి ఇసుక లోడింగ్, జల్లెడ పట్టడం చేస్తున్నారు. గుండ్లకమ్మ నది బ్రిడ్జి పరివాహక ప్రాంతంలో కూడా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. అదే సమయంలో పలు గ్రామాల మంచినీటి పథకాలు, ఎత్తిపోతల పథకాలు సమీపంలో కూడా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక క్వారీయింగ్ చేస్తున్నారు. దీన్ని నియంత్రించాల్సిన మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు మిన్నకుండటం విమర్శలకు తావిస్తోంది.



అనధికార రీచ్‌లో జల్లెడ పట్టేందుకు సిద్ధంగా ఉన్న ఇసుక

అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపికకు విశేష స్పందన



ఎంపికలకు హాజరైన క్రీడాకారులు



డిస్కస్‌త్రో వేస్తున్న క్రీడాకారిణి

ఒంగోలు కార్పొరేషన్: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఒంగోలు ఏబీఎం జూనియర్ కళాశాల ఆవరణంలో నిర్వహించిన జిల్లా జట్ల ఎంపికలకు విశేష స్పందన లభించింది. అండర్-14, 16, 18, 20 వయస్సు విభాగాలలో బాల, బాలికలకు ఎంపిక ప్రక్రియ జరిగింది. ఈ పోటీలలో పరుగుపందెం, షాట్‌పుట్, జావెలిన్‌త్రో, లాంగ్‌జంప్, హైజంప్, ఇతర పోటీలను నిర్వహించారు. సుమారు 300 మందికి పైగా క్రీడాకారులు హాజరై ప్రతిభను చాటారు. కాగా ఎంపిక జట్టు వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని అసోసియేషన్ కార్యదర్శి పి.జానిబాబు తెలిపారు. ఎంపికైన జట్టు ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు ప్రొద్దుటూరులో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని ఆయన చెప్పారు. పోటీల పర్యవేక్షకులుగా స్కూల్‌గేమ్స్ కార్యదర్శి రామాంజనేయులు, పీఈటీ అసోసియేషన్ నాయకులు నత్తల కృష్ణ, శేషగిరి, జీవన్‌కుమార్, వెంకటరావు, వెంకటేశ్వర్లు, మందా అరుంధతీ తదితరులు పాల్గొన్నారు.

కుప్పకూలిన కర్నూలు

- తొలి ఇన్నింగ్స్‌లో 103 పరుగులకే ఆలౌట్
- 8 వికెట్లు పడగొట్టిన ప్రకాశం బౌలర్ నవీన్
- 156 పరుగుల ఆధిక్యం



బ్యాటింగ్ చేస్తున్న కర్నూలు జట్టు



సత్తా చాటిన నవీన్ (8 వికెట్లు)

ఒంగోలు కార్పొరేషన్ : ఒంగోలులోని శర్మ కళాశాల మైదానంలో జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లో కర్నూలు జట్టుపై ప్రకాశం ఆధిక్యత ప్రదర్శిస్తోంది. బౌలింగ్‌లో లెఫ్ట్‌ఆర్మ్ స్పిన్నర్ నవీన్ విశ్వరూపం చూపడంతో కర్నూలు తొలి ఇన్నింగ్స్‌లో 103 పరుగులకే కుప్పకూలింది. కాగా ప్రకాశం జట్టు తొలి ఇన్నింగ్స్‌లో శనివారం బ్యాటింగ్ కొనసాగించి 197 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ముందు రోజు ఐదు వికెట్ల నష్టానికి 168 పరుగులు చేయగా ఆ స్కోరుకు 29 పరుగులు జోడించి మిగతా వికెట్లు చేజార్చుకుంది. కాగా బ్యాటింగ్‌లో లేఖజ్‌రెడ్డి 126 పరుగులతో రాణించాడు. అనంతరం కర్నూలు జట్టు తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్ చేపట్టింది. కేవలం 72 ఓవర్లు ఆడి 103 పరుగులకే ఆలౌట్ అయ్యింది. జట్టులోని ఎ.మాధన్ మాత్రమే అత్యధిగా 25 పరుగులు సాధించడం మినహా మిగిలిన బ్యాట్స్‌మెన్‌లు కనీసం పదిలోపు పరుగులు కూడా చేయలేకపోయారు.

నవీన్ స్పిన్ మాయాజాలం

ప్రకాశం బౌలర్ పి.నవీన్ తన లెఫ్ట్‌ఆర్మ్ స్పిన్‌తో మాయాజాలం చేశాడు. కేవలం 30 పరుగులు ఇచ్చి 8 వికెట్లు పడగొట్టాడు. మొత్తం 28 ఓవర్లు బౌలింగ్ చేయగా అందులో 10 మెయిడిన్‌లు ఉన్నాయి. దీంతో ప్రత్యర్థి తక్కువ స్కోరుకే పరిమితమైంది. ప్రకాశం జట్టు 94 పరుగుల ఆధిక్యత సాధించింది.

ప్రకాశం సెకండ్ ఇన్నింగ్స్

సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన ప్రకాశం జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 17 ఓవర్లకు 62 పరుగులు చేసింది. రెండు వికెట్లను నష్టపోయింది. దీంతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యతతో కలిపి 156 పరుగుల మందంజలో ఉంది. కాగా బ్యాటింగ్‌లో సెంచరీతో ఆకట్టుకున్న లేఖజ్‌రెడ్డి, బౌలింగ్‌లో నవీన్ రాణించడం పట్ల పీడీసీఏ ప్రతినిధి బృందం హర్షం వ్యక్తం చేసింది. మ్యాచ్ అనంతరం వారిని ప్రత్యేకంగా అభినందించింది.

వర్షం కోసం పూజలు, వనభోజనాలు



పుల్లలచెరువులో సీతారాములను ఊరేగిస్తున్న గ్రామస్థులు



ఓబాయిపల్లిలో శ్రీరాముడి గ్రామోత్సవం

పుల్లలచెరువు: వానలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని కోరుతూ పుల్లలచెరువులో శనివారం ప్రత్యేక పూజలు, వనభోజనాలు నిర్వహించారు. ఈ సదర్భంగా సీతారాముల ఉత్సవ విగ్రహాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి ఎంపీడీవో కార్యాలయం సమీపంలో వనభోజనాలు చేశారు. ఊరేగింపుగా మహిళలు బోనాలు ఎత్తుకుని స్వామివార్లకు పూజలు నిర్వహించారు. ఆదివారం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

తర్లుపాడు : తర్లుపాడు మండలం ఓబాయిపల్లిలో శనివారం గ్రామస్థులు వర్షాల కోసం శ్రీరాముడి ఆలయంలో పూజలు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. వార్లు పోసుకుంటూ శివారులో ఉన్న ఉన్న వనం వద్దకు వెళ్లి వనభోజనాలు చేశారు. సర్పంచ్ వై.వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఉత్సాహంగా రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలు



క్యారమ్స్ ఆడుతున్న క్రీడాకారులు

ఒంగోలు కార్పొరేషన్: ఎన్టీఆర్ స్మారక రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలు ఒంగోలులోని హైదరీ క్లబ్‌లో ఆసక్తికరంగా సాగుతున్నాయి. శుక్రవారం నుంచి మూడు రోజులపాటు జరగనున్న పోటీలలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పర్యవేక్షకులుగా జిల్లా క్యారమ్స్ అసోసియేషన్ కార్యదర్శి కాకుల సుబ్బారావు వ్యవహరిస్తుండగా మహిళా, పురుషుల విభాగంలో రోజుకు 60 మ్యాచ్‌ల చొప్పున కొనసాగుతున్నాయి. ఆదివారం ఫైనల్స్ జరగనున్నాయని, విజేతలకు బహుమతి ప్రదానోత్సవం అదేరోజు సాయంత్రం క్లబ్ ఆవరణంలో జరుగు తుందని ఆయన తెలిపారు.

రాష్ట్రస్థాయి మహిళా ఫుట్‌బాల్ విజేత విజయనగరం





విజయనగరం జట్టుకు ప్రథమ, ప్రకాశం జట్టుకు తృతీయ బహుమతులను అందిస్తున్న డీఎస్పీ ప్రేమ్‌కాజల్

చీరాలఅర్బన్ : చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ ఆవరణలో శనివారం మొదటి ఏపీస్టేట్ లెవల్ ఉమెన్స్ ఫుట్‌బాల్ వన్డే టోర్నమెంట్ పోటీలు ప్రకాశం జిల్లా ఉమెన్స్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆసక్తికరంగా జరిగాయి. ఇండిపెండెన్స్ ఉమెన్స్ ఫుట్‌బాల్‌కప్-2017 పేరిట జరిగిన ఈ పోటీలలో విజయనగరం, కడప, చిత్తూరు, ప్రకాశం జిల్లాల జట్లు పాల్గొన్నాయి. ఆసక్తికరంగా జరిగిన టోర్నీలో విజేతగా విజయనగరం జట్టు నిలిచింది. ద్వితీయస్థానంలో చిత్తూరు, తృతీయస్థానంలో ప్రకాశం జట్టు నిలిచాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ సెక్రటరీ జి.ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో జరిగిన సభలో చీరాల డీఎస్పీ ప్రేమ్‌కాజల్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ స్టేట్ సెక్రటరీడి.రాజేంద్ర, వైస్‌ప్రెసిడెంట్ అప్పారావు, బీచ్ ఫుట్‌బాల్ ఇంటర్నేషనల్ ప్లేయర్ అండ్ స్టేట్ రిఫరీ వై.రత్నరాజు, రిటైర్డ్ డీఎస్‌డీవో బెన్నిబాబు, ఒలింపిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాజు, రవిప్రసాద్‌లు, రైఫిల్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఏసయ్య, సునీల్, పీఈటీలు వెంకట్రామయ్య, సుందరరామిరెడ్డి, సాల్మన్‌రాజు, కోచ్ రామచంద్రరావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 13
ఒంగోలు
ప్రకాశం ● ఆదివారం 13 ఆగస్టు 2017

గ్రామసభలు నిర్వహించాలి

ఒంగోలు రూరల్ : మండలంలో పనిచేస్తున్న వీఆర్వోలు విధిగా ఆయాగ్రామాలలో ప్రతి శనివారం గ్రామసభలు నిర్వహించాలని తహసీల్దార్ కె.వి.శశికుమార్ తెలిపారు. గ్రామాలలో వచ్చే అర్జీలను పరిశీలించి మండల తహసీల్దార్ ద్వారా పరిష్కరించాలన్నారు. గ్రామసభలు పెట్టని వీఆర్వోలపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఇంటర్వ్యూ టెక్నిక్స్‌పై అవగాహన సదస్సు

ఒంగోలు విద్య : పేస్ ఇంజనీరింగ్ కళాశాలలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్వ్యూ నైపుణ్యాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. చెన్నైకి చెందిన రీజన్ పర్‌టెక్ సంస్థ హెచ్.ఆర్ జనరల్ మేనేజర్ ఎస్.సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని అవగాహన కల్పించారు. విద్యార్థులు ఇంజనీరింగ్ పూర్తయిన తరువాత భవిష్యత్తులో ఎటువంటి నిర్ణయాలు తీసుకోవాలి, ఏమేమి చదవాలి వివరించారు. విద్యార్థులు చదువు పూర్తయిన తరువాత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా పై చదువులు చదివేదుకు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు అవకాశాలున్నాయన్నారు. ముఖ్యంగా ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు ఏ విధంగా ప్రిపేర్ కావాలని, ఎటువంటి పద్ధతులు అనుసరించాలో తెలియజేశారు. తమ సబ్జెక్టుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఆంగ్లభాషపై పట్టు సాధిస్తే ఉద్యోగం స్వంతం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా 30 ఏళ్ల పాటు మానవవనరుల శాఖలో తన అనుభవాలను సురేష్ విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సందేహాలను సురేష్ నివృత్తి చేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాహిత్యంలో హాస్యానిదే అగ్రస్థానం



నటరాజు చిత్రపటానికి పూలమాల వేస్తున్న పొన్నూరు

ఒంగోలు కల్చరల్: తెలుగు సాహిత్యంలో నాటి నన్నయ్య మొదలు నేటి ఆధునిక కవుల వరకు హాస్యానికి పెద్దపీట వేశారని, హాస్యం సున్నితంగా చైతన్యం కలిగించేదిగా ఉండాలని వ్యంగ్య కవి పొన్నూరు వెంకట శ్రీనివాసులు అన్నారు. శనివారం రాత్రి జిల్లా రంగభూమి కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'తెలుగు సాహిత్యంలో హాస్యం' అనే అంశంపై ఆయన సోదాహరణంగా ప్రసంగించారు. ముందుగా రంగభూమి కళాకారుల సంఘ అధ్యక్ష కార్యదర్శులు బేతంశెట్టి హరిబాబు, అంగలకుర్తి ప్రసాదు, ప్రరసం అధ్యక్షుడు బి.హనుమారెడ్డి, సినీ రచయిత ఎం.వి.యస్.హరనాథరావు, బొమ్మిరిల్లు నిర్వాహకురాలు పి.రాజ్యలక్ష్మి లు నటరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు సాహిత్యంలో పద్యం, గద్యం, జాన పదం ప్రక్రియ ఏదైనా అందులో నర్మగర్భంగా హాస్యం పండించటం తెలుగు సాహితీవేత్తల గొప్పదనంగా శ్రీనివాసులు అభివర్ణించారు. నవ్వటం ఒక భోగం, నవ్వలేకపోవటం ఒక రోగం అంటూ హాస్యబ్రహ్మ జంధ్యాల హాస్యం యొక్క ఆవశ్యకతను చాటిచెప్పారని, మనసారా నవ్వే వారు ఎంతో ఆరోగ్యంగా ఉంటాయని సర్వేలు సైతం చెబుతున్నాయని తెలిపారు. అనంతరం పొన్నూరు వెంకట శ్రీనివాసులును ఎర్రన సాహిత్య పరిషత్ కన్వీనర్ మైనంపాటి సాయికుమార్, ఎం.శ్రీనివాసమూర్తి తదితరులు ఘనంగా సత్కరించారు.

అలరించిన పౌరాణిక నాటికలు

రంగభూమి కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌరాణిక నాటికలు ప్రేక్షకులను విశేషంగా అలరించారు. జిల్లాకు చెందిన వివిధ కళాకారులు సత్య హరిశ్చంద్ర నాటకంలోని కొన్ని సన్నివేశాలు, శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి నాటికలోని కక్కయ్య సన్నివేశాన్ని కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి రంగభూమి కళాకారుల సంఘం కోశాధికారి ధేనువకొండ సుబ్బయ్య వ్యాఖ్యాతగా, కార్యక్రమ నిర్వాహకునిగా వ్యవహరించారు.

కేంద్రీయ విద్యాలయంలో పారదర్శకంగా అడ్మిషన్లు ఉండాలి

ఒంగోలు కలెక్టరేట్ : త్రిపురాంతకం మండలం రాజంపల్లి కేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్లను పారదర్శకంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఒంగోలు లోక్‌సభ సభ్యుడు వైవి.సుబ్బారెడ్డి సూచించారు. లాయర్‌పేటలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో శనివారం రాజంపల్లి కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ బొంతా శేఖర్ ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.



ఎంపీకి బొకే ఇచ్చి అభినందనలు తెలుపుతున్న కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్

ఎర్రగొండపాలెం, మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లో ఉండే మాజీ సైనిక ఉద్యోగుల పిల్లందరికి తెలియజేసి వారికి అడ్మిషన్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రీయ విద్యాలయ ఉద్యోగుల కు కూడా నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా చూడాలన్నారు.

రజకులకు వైసీపీ అండ

రజకులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎంపీ వైవి.సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో శనివారం రజక రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో రజకులు కలిసి ఎంపీని అభినందించారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే విషయంపై కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి విజ్ఞప్తి చేయడం అభినందనీయమని తెలిపారు. పలు అంశాలపై రజక సంఘం నాయకులు ఎంపీ దృష్టికి తీసుకుని రావడంతో ఆ సమస్యలపై ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సమితి రాష్ట్ర అధ్యక్షు డు పోటికలపూడి జయరాం, రజక యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వేములపాటి ప్రసాద్, చీమలదిన్నే వెంకట్రావు, గోపీ, ఇనకొల్లు సురేష్, మార్తూరి శ్రీను, ఉప్పలపాటి వేణు, ఉద్దండి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మ మృతికి సంతాపం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లెర్ల పుల్లారెడ్డి తల్లి పల్లెర్ల సీతమ్మ మృతదేహానికి ఎంపీ సుబ్బారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డిని పరామర్శించారు. అంతకుముందు ఇటీవల మృతి చెందిన మాజీ కౌన్సిలర్ చావలి కృష్ణ కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకు లు కె.వి.రమణారెడ్డి, చుండూరి రవిబాబు, నల్లమలపు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదాటికి నివాళి

ఒంగోలు కలెక్టరేట్ : పీడిత ప్రజల విముక్తే లక్ష్యంగా కవిత్వం, పాట ఉండాలని, అందుకు కృషిచేసిన ప్రముఖ కవి, రచయిత, విరసం రాష్ట్ర నాయకులు యాదాటి కాశీపతికి మనం అర్పించే నిజమైన నివాళి అని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పర జాలన్న పేర్కొన్నారు. మాదాల స్వామి భవన్‌లో శనివారం కాశీపతి సంతాపసభలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు కాశీపతికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య, పీవోడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పద్మ, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.రాజశేఖర్, జిల్లా నాయకులు ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీఈడీ కళాశాల రోడ్డులో వీధిలైట్లు వేయించాలి

ఒంగోలు రూరల్: ఒంగోలు నగర పరిధిలోని త్రోవగుంట ప్రియాంక బీఈడీ కళాశాల రోడ్డులో వీధిలైట్లు వెలగక పోవడంతో కాలనీవాసులు రాత్రులు అంధకారంలో ఉండవలసి వస్తున్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రోడ్డులో సుమారుగా 40 కుటుంబాల దాకా నివాసం ఉంటున్నారు. రాత్రులు బయట చీకటిలో తిరగాలంటే విషసర్పాలు కాటువేస్తాయోనని భయాందోళన చెందుతున్నారు. ఈ కాలనీలో వీధిలైట్లు వేసి సమస్య పరిష్కరించాలని దేవాబత్తిని ఆంజనేయులు, చుంచు వెంకట్రావు, చిరుకూరి రఘువరావు తదితరులు మున్సిపల్ అధికారులను కోరారు.

ఇందిరమ్మ కాలనీలో అవస్థలు

- రోడ్డుపై నిలిచిన వర్షం నీరు
- పూడిపోయిన మురుగు కాలువ





ఒంగోలు- కొప్పోలు రోడ్డు ఇందిరమ్మ కాలనీ దగ్గర నీరు ప్రవాహం లేక నిలిచిన వర్షపు నీరు

ఒంగోలు రూరల్: ఒంగోలు నగర పరిధిలోని ఒంగోలు - కొప్పోలు రోడ్డులో గల ఇందిరమ్మ కాలనీలో వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవటంతో కాలనీ వాసులు అవస్థలు పడుతున్నారు. రెండురోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో కాలనీలో వర్షపునీరు - సైడు కాలువలలో నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో కాలనీలోని రోడ్లపై మురుగు నీరు, వర్షపునీరు నిలిచిపోయింది. సైడు కాలువలలో నీరు రోడ్లపై వర్షపు నీరు కలిసిపోవడంతో కాలనీ వాసులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనికి తోడు ఇందిరమ్మ కాలనీ మెయిన్ డ్రైనేజీ కాలువ అయిన ఒంగోలు- కొప్పోలు రోడ్డులో గల డ్రైనేజీ పూర్తిగా పూడిపోయింది. దీంతో కాలనీలో నీరు బయటకు పోయే పరిస్థితి లేకుండా పోయింది. కాలనీలో రోడ్ల పరిస్థితి వర్షపు నీరు - మురుగు నీటితో దయనీయంగా ఉందని కాలనీవాసులు తెలిపారు. దీనిపై మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు తక్షణమే స్పందించి ఇందిరమ్మ కాలనీలో మురుగు, వర్షపు నీటిని బయటకు పంపే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

నామ్ రోడ్డు దుర్గంధభరితం

మురుగు నీరు రోడ్డు పైకి పోస్తున్న వైనం ● ఎట్టకేలకు ప్రారంభమైన రోడ్డు నిర్మాణ పనులు



నామ్ రోడ్డు పై ప్రవహిస్తున్న మురుగు నీరు



సైడ్ డ్రైన్ నిర్మాణానికి చేస్తున్న సిమెంట్ పనులు

అద్దంకి: అద్దంకి పట్టణంలో నామ్ రోడ్డు నిర్మాణ పనులతో ప్రజలు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసంపూర్తిగా వదిలివేసిన పనులతో గత 3 నెలలుగా వాహనచోదకులు తీవ్ర అవస్థలు పడుతుండగా, ప్రస్తుతం సైడ్ డ్రైన్‌ల నిర్మాణ పనులు పునః ప్రారంభించేందుకు నిల్వ ఉన్న మురుగు నీటిని రోడ్డు పైకి పోస్తున్నారు. దీంతో దుర్వాసన వస్తుండడంతో స్థానికులు ముక్కులు మూసుకోవాల్సి వస్తోంది. రంగు మారిన మురుగు నీరు పాత బస్టాండ్ నుంచి ఆర్టీసి బస్టాండ్ మీదుగా ఎస్‌బీఐ ఎడిబి వరకు రోడ్డు పైనే ప్రవహిస్తుండటంతో వాహనచోదకులకు కూడా ఇబ్బందులు తప్పటం లేదు. మురుగు నీటిలోనే నడిచి వెళ్ళేందుకు ప్రజల బాధ వర్ణణాతీతం. మురుగు నీటిని సైడ్‌డ్రైన్ లోకి పంపింగ్ చేయటమో లేదా ప్రత్యేక ట్యాంకర్‌లు ఏర్పాటు చేసి దూరంగా తరలించటమో చేయకుండా రోడ్ల పైకి వదలటం పట్ల తీ వ్ర విమర్శలు వస్తున్నాయి. కాగా నిలిచిపోయిన నామ్ రోడ్డు పనులు ఎట్టకేలకు ప్రారంభం అయ్యాయి.

ఇప్పటికైనా రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేస్తే వాహనచోదకులు ఇక్కట్లు తప్పే అవకాశం ఉంది. అదే సమయంలో ఇప్పటికే ఇటీవల నిర్మించిన పలు చోట్ల రోడ్డు నాణ్యత లేక దెబ్బతింది. ఈ నేపథ్యంలో జరగబోయే రోడ్డు పనులైనా నాణ్యతగా చేయాలని వాహనచోదకులు, పట్టణవాసులు కోరుతున్నారు.

ఆర్టీసీ ఆదాయాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు : డీఎం

అద్దంకి: ఆర్టీసీ ఆదాయం పెంపునకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు అద్దంకి డిపో డీఎం రామ్మోహనరావు శనివారం తెలిపారు. గత ఏడాది పుష్కరాలకు ప్రత్యేక బస్సులు నడపటం ద్వారా అద్దంకి డిపోకు అధిక ఆదాయం వచ్చిందని, ఈ ఏడాది అదే మొత్తం ఆదాయాన్ని పొందేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. పెళ్లిళ్లకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు, రద్దీని బట్టి పలు రూట్లలో అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని, ప్రత్యేక బస్సులకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఉందన్నారు. అవసరమైన ప్రయాణికులు సంప్రదించాలన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

అద్దంకి: అద్దంకి మండలం కలవకూరు మాజీ సర్పంచ్ కొణిదెన వెంకటేశ్వరరెడ్డి కుమారుడు మహేంద్రరెడ్డి, అనూషల వివాహం శనివారం రాత్రి కలవకూరులో జరిగింది. వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రవికుమార్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.

సంతమాగులూరు: సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడుకు చెందిన మోతాదు మహమ్మద్ కుమార్తె వివాహానికి, మక్కెనవారిపాలెంకు చెందిన నిజాంపట్నం వీరాంజనేయులు కుమారుడు వివాహానికి ఎమ్మెల్యే రవికుమార్ శనివారం హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, చింతా రామారావు తదితరులు పాల్గొన్నారు.

కారు అదుపు తప్పి రోడ్డు మార్జిన్‌లో బోల్తా

శింగరకొండ(అద్దంకి రూరల్): వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి రహదారి మార్జిన్ లోకి దూసుకుపోయిన సంఘటన శనివారం సాయం త్రం శింగరకొండ గురుకుల పాఠశాల సమీపంలో చోటు చేసుకుంది. పిడుగురాళ్లకు చెందిన ముక్కురాళ్ల నరేంద్ర, రాంబాబు అద్దంకిలోని తమ బంధువుల ఇంటికి వస్తుండగా గురుకుల పాఠశాల సమీపంలో కారు అదుపు తప్పింది. రోడ్డు మార్జిన్‌లోకి దూసుకుపోయింది. ఈప్రమాదంలో ఇరువరు సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.



రోడ్డు మార్జిన్‌లో పడిన కారు

కారు బోల్తా-ముగ్గురికి గాయాలు

సంతమాగులూరు: సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు వద్ద గల అద్దంకి-నార్కెట్‌పల్లి ప్రధాన రహదారిపై గేదెలను తప్పించబోయి కారు అదుపుతప్పి బోల్తా పడ్డ సంఘటన జరిగింది. హైదరాబాద్ నుంచి కందుకూరుకు కారులో జగదీష్, అతడి భార్య, కుమారుడు రుషి ప్రయాణిస్తుండగా కొమ్మాలపాడు వద్దకు వచ్చేసరికి రోడ్డుపైకి గేదెలు ఒక్కసారిగా రావటంతో వాటిని తప్పించబోయి వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో భార్యభర్తలకు స్వల్పంగా, కుమారుడికి కాలు విగిరింది. క్షతగాత్రులను సంతమాగులూరు 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



ఘనంగా గంగమ్మతల్లి కొలుపులు

బల్లికురవ: కొణిదెన గ్రామంలో గంగమ్మ తల్లి దేవర కొలుపులు ఘనంగా జరుగుతున్నాయి. ఐదురోజుల కొలుపుల్లో భాగంగా రెండవ రోజు శనివారం గ్రామంలో రజకుల ఆధ్వర్యంలో గంగమ్మతల్లి గ్రామోత్సవం సంబరం జరిగింది. ఈ సందర్భంగా సముద్రం నుంచి తీసుకువచ్చిన గంగమ్మ తల్లి దేవరను వీధులలో ఊరేగింపు నిర్వహించారు. సోమవారం కొలుపులు నిర్వహించనున్నారు.



గంగమ్మతల్లిని ఊరేగిస్తున్న భక్తులు

కృష్ణాష్టమి వేడుకలకు ఆలయాలు ముస్తాబు

చెరువుకొమ్ముపాలెం(అద్దంకిరూరల్): కృష్ణాష్టమి సందర్భంగా ఆలయాలను శుద్ధి చేసేందుకు శనివారం మన గుడి కార్యక్రమాన్ని మొదలు పెట్టామని చెన్నుపల్లి నాగేశ్వరరావు అన్నారు. చెరువుకొమ్ముపాలెం గ్రామంలో రామాలయంలో భజనబృందం మహిళలచే ఆలయశుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన పంగులూరు మండలం జాగర్లమూడివారిపాలెంలో నగర సంకీర్తన జరుగుతుందన్నారు. కృష్ణాష్టమి నాడు అద్దంకిలోనిదత్త పాదుకా క్షే త్రంలో గోపూజ జరుగుతుందని, భక్తులందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

బధిరుల పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు వితరణ

అద్దంకిటౌన్ : అద్దంకి పట్టణంలోని శ్రీ చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాలకు శనివారం రో టరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సీలింగ్ ఫ్యాన్లను వితరణ చేశారు. దాతలు గాడేపల్లి దివాకర్ దత్తు, జ్యోతిష్మతి దంపతులు 3 ఫ్యాన్లను ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా బధిరులు తయారు చేసిని వివిధ వస్తువులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షురాలు నర్రా శ్రీలక్ష్మి, ఆశ్రమ నిర్వాహకు రా లు పూనూరి ఆ రోగ్యం, గోరంట్ల లక్ష్మి నారాయణ, కోశాధికారి అంజద్‌బాషా, జాగర్లమూడి శి వ కుమారి, కాకర్ల వెంకటేశ్వర్లు, మాలాది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్‌లు, చాక్లెట్‌లు పంచిపెట్టారు.



ఫ్యాన్లను అందజేస్తున్న దాతలు

అన్నగారి సంతలో నేటి కూరగాయల ధరలు

అద్దంకి: అద్దంకి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం నిర్వహించే అన్నగారి సంతలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. అరటి కాయ ఒకటి రూ. 5, సొరకాయ ఒకటి రూ.10, దోసకాయ రూ.15, పొట్లకాయ రూ. 15, వంకాయలు రూ.25, గుత్తి వంకాయ రూ.20, టమోటా రూ.55, క్యాబేజి రూ.25, మునగకాయలు రూ.40, బెండకాయలు రూ.20, పందిరి కాకరకాయ రూ.30, దొండకాయలు రూ. 15, గోరుచిక్కుడు రూ.20, బీరకాయలు రూ.20, కీరదోసకాయలు రూ.20, మిర్చి రూ.30, క్యాప్సికం రూ.40, బీట్ రూట్ రూ.40, క్యారెట్ రూ.60, ముల్లంగి రూ.20, బంగాళదుంపలు రూ.20, చేమదుంప రూ.30,పెద్ద ఉల్లిపాయలు కిలో రూ.35, తోటకూర 3 కట్ట లు రూ.10, చుక్కకూర 2 కట్టలు రూ.10, కొయ్య తోట కూర 2 కట్టలు రూ.10, గోంగూర 3 కట్టలు రూ. 10, పొన్నగంటి కూర 2 కట్టలు రూ.10, పాలకూర 2 కట్టలు రూ.10, కొతిమీర ఒక కట్ట రూ.20, కోడిగుడ్లు 2 రూ.10లు.

సినిమాగైడ్

అద్దంకి

కళామందిర్ - జయ జానికీ నాయక
శ్రీరామ - నక్షత్రం
వీఎన్ఎస్- నేనేరాజు-నేనేమంత్రి
మినీవిఎన్ఎస్ - లై

మేదరమెట్ల

నారాయణ
చిత్రాలయ - జయ జానికీ నాయక

పాత కక్షల నేపథ్యంలో మహిళపై దాడి

చీరాలటౌన్ : పాత గొడవల నేపథ్యంలో మహిళపై దాడి జరిగిన సంఘటన చీరాల ఎల్‌బీఎస్ నగర్‌లో శుక్రవారం రాత్రి జరిగింది. చీరాలఅవుట్‌పోస్ట్ పోలీసుల వివరాల ప్రకారం ఎల్‌బీఎస్‌నగర్‌కు చెందిన షేక్ షమీమ్, పేరాలకు చెందిన అన్వేష్‌ప్రసాద్‌లు ప్రేమించి వివాహం చేసుకున్నారు. వీరి మధ్య మనస్పర్థలు రావడంతో షమీమ్ పుట్టింటికి చేరింది. అయితే అన్వేష్ షమీమ్ ఇంటికి వెళ్లి తన వస్తువులు ఇవ్వాలనిగొడవకు దిగి ఆమె చెల్లెలు ఆశాపై దాడి చేశాడు. శనివారం ఆమె ఏరియా వైద్యశాలలో చేరి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఇంటర్వ్యూ....

ఖాతాదారులకు తపాలా ద్వారా మెరుగైన సేవలు

శ్యామ్‌కుమార్, హెడ్‌పోస్ట్‌మాస్టర్, చీరాల



చీరాల ప్రధాన తపాలా కార్యాలయం పరిధిలో ఎన్ని పోస్టాఫీసు లు ఉన్నాయి ?

పర్చూరు మండలం అన్నంబొట్లవారిపాలెం నుంచి చీరాలవరకు, చీరాల నుంచి చినగంజాం వరకు 18తపాలా కార్యాలయాలు ఉన్నాయి.

ఎన్ని రకాల అందిస్తున్నారు?

మొత్తం 16రకాల సేవలందిస్తున్నాం. తపాలాశాఖలో ప్రస్తుతం స్పీడ్‌పోస్ట్ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతోంది. తక్కువ ఖర్చుతో వేగంగా పోస్ట్ చేయవచ్చు. మనం పంపే కవర్ ఎక్కడ ఉందో కూడా ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చు. కేంద్రం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధియోజన కింద తపాలాశాఖలో నమోదవుతున్న ఖాతాల సంఖ్య పెరుగుతోంది. చీరాల పరిధిలో ఇప్పటి వరకు 12వేల మంది తమ చిన్నారుల కోసం ఖాతాలు ప్రారంభించారు.

ఏటీఎం సేవలు ఎలా ఉన్నాయి ?

చీరాల పరిధిలో ప్రస్తుతానికి ఒక్క ఏటీఎం ఉంది. ఏ బ్యాంకు డెబిట్‌కార్డులైనా ఇక్కడ పని చేస్తాయి. డబ్బులు డ్రా చేసుకున్నందుకు ఎటువంటి రుసుము లేదు. ఉచిత సేవలు అందిస్తున్నారు. నెలకు తమ ఏటీఎం నుంచి రూ.60లక్షల నుంచి రూ.70లక్షల వరకు నగదు డ్రా చేసుకుంటున్నారు.

పీఎల్ఐ సరిగ్గా కట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి ?

పీఎల్ఐ ప్రభుత్వ ఉద్యోగులకు, ఆర్‌పీఎల్ఐ సాధారణ ప్రజలకు బీమా సౌకర్యం కల్పిస్తున్న సేవలు. వీటి విషయంలో జాప్యం జరగటానికి వీలు లేదు. వీటి కింద ఖాతాలను వెంటనే తెరవాల్సి ఉంటుంది.

-చీరాలటౌన్

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

చీరాలరూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చీరాలలోని వాసవీక్లాత్ మార్కెట్ ఆవరణలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘ ప్రతినిధులు శనివారం తెలిపారు. అవసరమైన వారికి పుష్పగిరి కంటి ఆసుపత్రికి తీసుకెళ్ళి శస్త్రచికిత్సలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ ఉచిత వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

చీరాలలో సినిమాలు

థియేటర్	సినిమా
మోహన్	జయ జానకి నాయకా
సంగం	లై
సాయిప్యాలెస్	నక్షత్రం
శాంతి	నేనే రాజు-నేనే మంత్రి

వర్షం పడితే.. జల'దారే'!

అభివృద్ధికి నోచుకోని చీరాల-బాపట్ల జాతీయ రహదారి ● ఇబ్బందిపడుతున్న వాహనదారులు



ఈపూరుపాలెంసెంటర్ సమీపంలో మడుగు తలపిస్తున్న జాతీయరహదారి

చీరాలటౌన్ : చీరాల-బాపట్ల మధ్య జాతీయ రహదారి వర్షం పడితే జలదారిగా మారుతోంది. డ్రయినేజీ సౌకర్యం లేక అడుగడుగునా నీటి మడుగులు ప్రత్యక్ష మవుతున్నాయి. దీంతో పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందిపడుతున్నారు. ప్రధానంగా ఈపూరుపాలెం స్ట్రయిట్‌కట్ నుంచి బాపట్ల వైపు రహదారిలో ఈపూరుపాలెం వద్ద వర్షాకాలంలో వాహనాలు నడపలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఈపూరుపాలెంలో జనాభా దాదాపు 30వేలు వరకు ఉంటుంది. చుట్టుపక్కల గ్రామాలైన తోటవారిపాలెం, పిట్టువారిపాలెం, గవినివారిపాలెం గ్రామాలకు చెందిన ప్రజానీకం నిత్యం ఇక్కడకు రాకపోకలు సాగిస్తుంటారు. చీరాల-బాపట్ల మధ్య వాహనాల తాకిడి విపరీతంగా ఉంటుంది. పేరుకు జాతీయరహదారి అయినా వర్షం పడితే జలరహదారిగా మారుతుండటంతో ప్రయాణం నరక ప్రాయమవుతోంది. ఆర్‌అండ్‌బీ నుంచి జాతీయ రహదారిగా మారి దశాబ్దాలు దాటుతున్నా అభివృద్ధికి నోచుకోక అలాగే ఉంది. ఈపూరుపాలెం పరిధిలో 20వార్డులుంటాయి. రహదారికి ఇరువైపులా 40కిపైగా వీధులున్నాయి. వీటిలో దాదాపు అన్నింటిని బాగా ఎత్తుగా సిమెంటురోడ్లు నిర్మించటంతో ప్రధానరహదారి అయిన 216ఏ జాతీయరహదారి పల్లంగా మారిపోయింది. పైగా డ్రైనేజీ సౌకర్యం లేక పోవడంతో పోతురాజుశిల, సెంటర్‌కు ఇరువైపులా, విజయలక్ష్మి థియేటర్ ప్రాంతాల్లో వర్షపు నీరు భారీగా నిలిచి పోతుంటుంది. బురదమయమైన రహదారిపై వాహనచోదకులు జారిపడుతున్నారు. వర్షపు నీటి విషయమై స్థానికుల మధ్య తరచూ ఘర్షణలు జరిగి మనస్పర్థలు పెరుగుతున్నాయి. అధికారులు సత్వరమే సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి షటిల్‌బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం



పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న డాక్టర్ అమృతపాణి తదితరులు

చీరాలఅర్బన్ : కంపా రామయ్య మెమోరియల్ ఏపీ స్టేట్ మెన్స్ ఓపెన్(డబుల్స్)షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు శనివారం చీరాల డీఎన్ఎ ఇండోర్‌స్టేడియంలో ప్రారంభమయ్యాయి. జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కంపా ఆంజనేయులు ఆధ్వర్యంలో రెండు రోజులు జరగనున్న ఈ పోటీల ప్రారంభోత్సవ సభకు మాజీ కౌన్సిలర్ మల్లెల బుల్లిబాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా రోటరీక్లబ్ అధ్యక్షుడు, వైసీపీ నేత డాక్టర్ వరికూటి అమృతపాణి హాజరయ్యారు.

తొలుత కంపా రామయ్యకు సంతాపసూచకంగా అతిథులందరూ కొద్దిసేపు మౌనం పాటించారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ శంకర్‌రెడ్డి, సీహెచ్.నాగేశ్వరరావు, ఎక్సైజ్‌సూపరిండెంట్ మేడికొండ మనోహ, సీనియర్ క్రీడాకారులు మల్లెల జయరాజు, టి.నాగేశ్వరరావు, జాలిరామిరెడ్డి, నేషనల్ కోచ్ విష్ణు, రమేష్, నాంచారయ్య, హుమయూన్ కబీర్, నాయకులు కర్నేటి రవి, పండ్లూరి వినోద్, పులిపాటి బాబూరావు, చుండూరు వాసు, పొదిలి ఐస్వామి, పి.రాము, జి.పురుషోత్తం, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

వివాహం తాత్కాలిక వాయిదా

చీరాలరూరల్ : రామకృష్ణాపురం వెంకటేశ్వరస్వామి గుడిలో జరుగుతున్న బాల్యవివాహాన్ని ఛైల్డ్‌లైన్ ప్రతినిధి, సీడీపీవో, పోలీసులు కలిసి తాత్కాలికంగా వాయిదా వేయించారు. బాల్యవివాహం జరుగుతుందని సమాచారం అందుకున్న ఛైల్డ్‌లైన్ ప్రతినిధి పి.రవికుమార్, చీరాల సీడీపీవో నాగమణిలు కలిసి వివాహం జరుగుతున్న ప్రదేశానికి చీరాల వన్‌టౌన్ పోలీసులతో వెళ్లారు. వివరాలు సేకరించే ప్రయత్నం చేశారు. బాలుడు స్థానికుడు అవడంతో ఆధారాలు చూపగలిగారు. అయితే బాలిక కృష్ణా జిల్లాకు చెందిన వారు కావడంతో ఆధారాలు చూపేందుకుసమయం అడుగుతూ వివాహాన్ని తాత్కాలిక వాయిదా వేశారు. ఆధారాలు చూపిన తరువాతనే వివాహం జరుపుకోవడానికి అనుమతి ఇస్తామని అధికారులు స్పష్టం చేశారు.

మద్యం మత్తులో దాడి

చీరాలటౌన్ : స్నేహితులు మద్యం మత్తులో మాటామాటా పెరగటంతో ఒకరు కత్తితో దాడి చేసి మిత్రుడ్ని గాయపరిచారు. ఈ సంఘటన ఈపూరుపాలెం స్ట్రయిట్‌కట్ బ్రిడ్జిపై శుక్రవారం రాత్రి జరిగింది. చీరాలఅవుట్‌పోస్ట్ పోలీసుల వివరాల ప్రకారం ఈపూరుపాలెంకు చెందిన కె.లోకనాథం, రామానగర్‌కు చెందిన రేవంత్‌లు స్నేహితులు. బాపట్ల వెళ్ళి మద్యం తాగి ఆటోలో చీరాల వైపువస్తున్నారు. ఆటోలోనే వారి మధ్య మాటామాటా పెరిగింది. మద్యం మత్తులో రేవంత్ తనపై కత్తితో దాడి చేసి మెడపై గాయపరిచినట్లు లోకనాథం శనివారం చీరాల ఏరియా వైద్యశాలలోని అవుట్‌పోస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు నమోదు చేసుకున్నారు.

నేడు మహిళలకు ఉచిత వైద్యశిబిరం

చీరాలరూరల్ : చీరాలలోని టీటీఎంఏ బిల్డింగ్ సమీపంలోని సత్యసాయిమందిరంలో ఆదివారం మహిళలకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో షుగరు, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించి అవసరం అయిన వారికి మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రేపు జయంత్యుత్సవ సభ

చీరాలఅర్బన్ : జాండ్రపేట నేతాజీనగర్ షిరిడిసాయిబాబా మందిరంలో ఈ నెల 14వ తేదీ ఉదయం 9గంటలకు జగద్గురు శ్రీకృష్ణ పరమాత్మ జయంత్యుత్సవ సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులైన విశ్వహిందూ పరిషత్ సహకార్యదర్శి ఇరపని సాంబశివరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు పెన్నులు, నోట్‌పుస్తకాలు పంపిణీ చేయటం జరుగుతుందని, కృష్ణతత్వంపై ఉపన్యాసం, నామసంకీర్తన ఉంటాయని, భక్తులు హాజరు కావాలని ఆయన కోరారు.

రేపు ఉట్టికొడదాం రండి

చీరాలరూరల్ : చీరాల పట్టణం పాపరాజుతోటలో గల శ్రీకృష్ణగోశాలలో టీటీడీ, హిందూ ధర్మప్రచార పరిషత్‌వారి సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణాష్టమిని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ప్రకటనలో తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

హెడ్‌పోస్ట్‌మాస్టర్‌గా శ్యామ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

చీరాలటౌన్ : చీరాల ప్రధాన తపాలా కార్యాలయం హెడ్‌పోస్ట్‌మాస్టర్‌గా జె.శ్యామ్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కందుకూరు ప్రధాన తపాలా కార్యాలయం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తామన్నారు.

కాళహస్తీశ్వర ఆలయ వార్షికోత్సవం

కురిచేడు : కాళహస్తీశ్వర ఆలయ పంచమ వార్షికోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు పూజలు చేశారు. ఉదయాన్నే మహిళలు పొంగళ్ళు నైవేద్యంగా సమర్పించారు. శివ కల్యాణాన్ని ఆలయ అర్చకులు కన్నుల పండువగా నిర్వహించారు. సాయంత్రంపూట ఉత్సవ మూర్తులను ఆలయం ఆవరణలో ఊరేగించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేడం నాగేశ్వర రావు, పువ్వాడ చలపతి రావు, కట్టమూరి నాగేశ్వరరావు, పాల్గొన్నారు.



వీధుల్లో కుక్కల స్వైరవిహారం

కురిచేడులో కుక్కల బెడద

కురిచేడు : మండలంలో కుక్కల బెడద నెలకొంది. వాటి నియంత్రణకు చర్యలు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి ఎన్నిసార్లు మొరపెట్టుకునా ఫలితం లేకపోయిందని పలువురు పేర్కొంటున్నారు. మండలంలో 15 పంచాయతీలు ఉండగా గత కొద్ది కాలం నుంచి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుక్క కాటుతో వచ్చే వారి సంఖ్య నిత్యం ఉంటున్నది. కుక్కల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు మండల వాసులు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయాలలో కుక్కల అరుపులకు నిద్ర కరువు అవుతున్నట్లు ఫిర్యాదు చేస్తున్నారు. కురిచేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వాహన దారుల వెంట కుక్కలు అరుస్తూ పరుగెత్తి వాహన దారులను వాహనాల నుంచి క్రింద పడవేసి గాయాల పాలు చేస్తున్నాయి. వాటి దెబ్బకు భయపడి గ్రామస్తులు రాత్రి సమయాలలో కర్ర వెంటపెట్టుకుని బజారుకు వస్తున్నారు. కురిచేడు బోయపాలెంకు చెందిన అనుగొండ సాంబశివ రావు పాఠశాలకు వెళ్ళి వస్తుండగ వీధి కుక్కలు దాడి చేశాయి. స్థానికులు బాలుడిని రక్షించారు. అతడి కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. పెద్దవరం గ్రామానికి చెందిన శివాది నాగలక్ష్మి బహిర్భూమికి వెళ్ళగా కుక్కలు దాడి చేశాయి. బాలిక అరుపులకు స్థానికులు వెళ్ళి రక్షించారు. లేకపోతే ప్రాణాపాయం ఉండేదని కుటుంబ సభ్యులు అంటున్నారు. బాలిక శరీరం మొత్తం తీవ్ర గాయాలయ్యాయి. బాలికకు వెంటనే కురిచేడు పిహెచ్‌సిలో ప్రాథమిక వైద్యం చేయించి దర్శి సిహెచ్ వైద్యశాలకు తరలించారు.



శివ కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు - కురిచేడు

కనీస వేతనాల అమలుకు చర్యలు

ఒంగోలు కలెక్టరేట్ : కార్మికులకు కనీస వేతనాలను అమలు చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక చర్యలు తీసుకున్నారని సెంట్రల్ మినమమ్ వేజస్ అడ్వయిజరీ బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్ పేర్కొన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఐదేళ్లకు ఒకసారి కూడా కనీస వేతనాల ధరల స్థిరీకరణ జరిగేది కాదన్నారు. అయితే మోదీ వచ్చిన మూడేళ్ల కాలంలో కార్మికులకు 42 శాతం మేర వేతనాలు పెరిగాయన్నారు. వేతనాలతో పాటు ఈఎస్ ఐ వైద్య సేవలు కూడా గతంలో కార్మికులకు మాత్రమే ఉండేదని ప్ర స్తుతం కార్మికుని కుటుంబ సభ్యులకు కూడా అవకాశం కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కార్మికుల ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్)లో కూడా సమాన మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. గతం లో కార్మికులు పనిచేసే యజమాని మారితే పీఎఫ్ ఇబ్బందికరంగా ఉండేదని, అయితే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం యూనివర్శిల్ నెంబర్ ఇచ్చి కార్మికుడే సొంతంగా పీఎఫ్ చెల్లించే విధంగా వెసులుబాటు కల్పించిందని తెలిపారు. వెజ్‌బోర్డును క్యాబినెట్ అమోదం తెలిపిందన్నారు. ఈ చట్టం ద్వా రా కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలతో పాటు కార్మికులకు భద్రత ఉంటుందని తెలిపారు. వినమ్ వెజ్‌బోర్డు యాక్టును కూడా కేం ద్ర ప్రభుత్వం అమలులోకి తేనుందని, తద్వారా కార్మికులకు అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా కనీస వేతనాల నిర్ధారక కమిటీ ఏర్పాటు చేయకపోవడం దారుణంగా ఉందన్నారు. గతంలో డొక్కా మాణిక్యప్రసాద్‌ను కమిటీ చైర్మన్‌గా నియమించారని, అయితే ఆయన ఎమ్మెల్సీ అయిన తర్వాత ఇంత వరకు కమిటీని ఏర్పాటు చేయలేదన్నారు. కార్మికుల సంక్షేమం కోసం 74 షెడ్యూల్స్ కనీస వేతనాలపై ఉన్నాయని తెలిపారు. వాటిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.



వనం-మనం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఫారెస్టు రేంజర్ జ్ఞానప్రకాశరావు

వృక్ష సంపదను కాపాడుదాం

ఫారెస్టు రేంజర్ జ్ఞానప్రకాశరావు

ఎర్రగొండపాలెం: మొక్కలు నాటి, దాన్ని పెద్దవి చేసి వృక్ష సంపదను కాపాడుకుందాం అని ఫారెస్ట్ రేంజర్ జ్ఞానప్రకాశరావు అన్నారు. శనివారం కొలుకుల గ్రామంలో 68వ వన మహోత్సవం సందర్భంగా అటవీ శాఖ అధికారులు వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చెట్టు కొట్టకుండా జీవనం లేదా? అన్న అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జ్ఞానప్రకాశరావు మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షతః అని అన్నారు. ఎక్కడైతే చెట్లు ఎక్కువగా ఉంటాయో అక్కడ వానలు కురిసి, పర్యావరణం, ప్రకృతి ప్రశాంతంగా ఉంటుందన్నారు. ముందుతరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు విరివిగా నాటి, వాటిని మహా వృక్షాలుగా పెంచాలన్నారు.

అడవులతోనే వన్యప్రాణుల మనుగడ ఉంటుందన్నారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎఫ్‌బీవో నాగరాజారావు, గ్రామపెద్దలు డి.మల్లయ్య, బి.వెంకటయ్య, రమణమ్మ, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



చెట్లనీడలో కొనసాగుతున్న విద్యాబోధన

విద్యాలయం కోసం వర్గపోరు

దొనకొండ : చందవరం-దేశిరెడ్డిపల్లె గ్రామాల మధ్య వర్గపోరు నెలకొంది. 15 ఏళ్ల కిందట ఏర్పడిన ఈ వివాదం విద్యార్థులకు శాపంగా తయారైంది. చందవరం పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల విద్యార్థుల సౌకర్యార్థం 2005లో ప్రాథమికోన్నత పాఠశాలను జెడ్పీ ఉన్నత పాఠశాలగా మార్చారు. వాటి భవన నిర్మాణానికి 2006లో రూ.22లక్షలు మంజూరు చేశారు. అయితే ఉన్నత పాఠశాల భవనాలు తమ గ్రామంలో జరగాలని రెండు గ్రామాల నాయకులు పోటీపడడంతో పలు సమస్యలు నెలకొన్నాయి. దీంతో నిర్మాణాలకు బ్రేకులు పడ్డాయి. పాఠశాలకు భవనాలు ఏర్పాటు కాకపోవడంతో వరండాలోనూ, చెట్లకింద విద్యాబోధన కొనసాగిస్తున్నారు. దీంతో పాఠశాలలో కంప్యూటర్లకు భద్రత కరువైంది. మరుగుదొడ్లు లేకపోవంతో విద్యార్థులు, ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం 170మంది విద్యార్థులకు 8మంది ఉపాధ్యాయులు విద్యా బోధన సాగిస్తున్నారు. .

అగ్రిగోల్డ్ బాధితుల న్యాయం కోసం

16 నుంచి బస్సు యాత్ర

- ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

త్రిపురాంతకం: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు ఉద్యమిస్తామని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డీ శ్రీనివాస్ అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ఖాతాదారుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసిన అగ్రిగోల్డ్ యాజమాన్యం వారికి డబ్బులు చెల్లించకపోవడంతో మానసిక ఆందోళనతో బాధితులు ఆత్మహత్యలకు పూనుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులందరికీ న్యాయం చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేరడం లేదని అన్నారు. అగ్రిగోల్డ్ బాధితులందరికీ న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 16వ తేదీన శ్రీకాకుళం, నుంచి అనంతపురం వరకు బస్సు యాత్ర చేసి బాధితులను చైతన్య పరుస్తామన్నారు. సమావేశంలో బాధితుల సంఘం నాయకులు బీవీ సుబ్బయ్య, పిచ్చయ్య, నారాయణ, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా భాషా పండితుల బదిలీల రీ కౌన్సెలింగ్

ఒంగోలు విద్య : జిల్లాలో పనిచేస్తున్న గ్రేడ్-2 తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితుల బదిలీల రీకౌన్సెలింగ్ శనివారం ప్రశాంతంగా ముగిసింది. తెలుగు, హిందీ భాషా పండితులకు ఒకేసారి రెండు కౌంటర్ల ద్వారా రెండు ప్రత్యేక స్క్రీన్లు ఏర్పాటు చేసి కౌన్సెలింగ్ నిర్వహించారు.

ఉన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ అయిన భాషా పండితుల పోస్టులను శుక్రవారం పదోన్నతులు ద్వారా భర్తీ చేశారు. పనిచేసేదుకు పాఠశాలల్లో ఖాళీ లేక 59 మంది తెలుగు, 39 మంది హిందీ భాషా పండితులు డీఈవో పూల్‌లో ఉన్నారు. అప్‌గ్రేడెడ్ పోస్టులకు పదోన్నతులు ఇచ్చిన తరువాత ఇటీవల బదిలీ అయి వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న వారు డీఈవో పూల్‌లో ఉన్న భాషా పండితులందరికీ రీకౌన్సెలింగ్ నిర్వహించి కొత్తగా స్థానాలు కేటాయించమని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు ఆదివారం భాషా పండితులందరికీ రీకౌన్సెలింగ్ నిర్వహించారు. డీఈవో విజయభాస్కర్ శనివారం ఉదయం నుంచే బదిలీల రీకౌన్సిలింగ్ నిర్వహించే పాత జడ్పీ సమావేశంహాలులోనే ఉండి తెలుగు, హిందీ ఖాళీలను మదింపు చేశారు. మధ్యాహ్నం ఒంటి గంటకు తెలుగు, హిందీ పండితుల ఖాళీల వివరాలు బదిలీల సీనియారిటీ జాబితాలు ప్రకటించారు.

జాబితాలపై ఉపాధ్యాయు ల సంఘాల నాయకులు, ఉపాధ్యయుల నుం చి నేరుగా అభ్యంతరాలు స్వీకరించి పరిశీలించి మార్పులు చేర్పులు చేసి మధ్యాహ్నం రెండు గంటలకు తుది జాబితాలను ప్రకటించారు. ప్రస్తుత బదిలీల రీకౌన్సెలింగ్‌ను ఆప్‌లైన్ పద్ధతిలో జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు, డీఈవో బి.విజయభాస్కర్‌లు ఆధ్వర్యంలో నిర్వహించారు. కౌన్సెలింగ్‌లో స్పౌజ్ పాయింట్లతో స్థానాలు కోరుకున్న ఉపాధ్యాయులను తమ స్పౌజ్ పనిచేస్తున్న పాఠశాలకు దగ్గరి స్థానాలనే కోరుకొనేందుకు అనుమతించారు. తెలుగు భాషా పండితులకు మొత్తం 365 ఖాళీలను ప్రకటించారు. మొత్తం 348 మంది రేషనలైజేషన్, 8 సంవత్సరాలు పూర్తయిన వారు తప్పనిసరిగా కోరుకోవాల్సి ఉంది. వీరి కోరుకోగా మరో 17 స్థానాలు ఖాళీగా మిగిలిపోవాల్సి ఉంది.

హిందీ భాషాపండితులకు 239 ఖాళీలు చూపించారు. ఉర్దూ పండితులు ముగ్గురు స్థానాలు కోరుకున్నారు. మొత్తం మీద భాషా పండితుల బదిలీల రీకౌన్సిలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దీంతో జిల్లాలో మొత్తం ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ పూర్తయినట్లయింది. రా ష్ట్రంలో మరే ఇతర జిల్లాలో జరగని విధంగా ప్రకాశం జిల్లాలో మొత్తం కౌన్సెలింగ్ ప్రక్రియ ఎటువంటి వివాదాలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించి అధికారులు ఉపాధ్యాయుల మన్ననలు పొందారు.

ఆర్టీసీ తీరుతో అగచాట్లు

దొనకొండ : ఆర్టీసీ యంత్రాంగం వేళలు పాటించడం లేదు. దీంతో ప్రయాణికులు పలు అగచాట్లు ఎదుర్కొంటున్నారు. సమయానికి బస్సు రాకపోవడంతో వేళకు గమ్యస్థానానికి చేరుకోలేక పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్షన్లు లేవన్న నెపంతో కొన్ని సర్వీసులను రద్దు చేయడంతో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. దొనకొండకు చేరుకునేందుకు పొదిలిలో సాయంత్రం 5-30 దాటితే బస్సు ఉండడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. పొదిలి-దొనకొండ నైట్ హాల్ట్ బస్సును ఏర్పాటు చేయాలని ఎన్నో సార్లు కోరినా ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఉదహరిస్తున్నారు.

దర్శిలో సంతాప సభ

దర్శి : దళితుల సమస్యల పరిష్కారానికి జిల్లా దళితసేన ప్రథమ కార్యదర్శి ఈదర చంద్రమౌళి ఎంతో కృషి చేశారని రాష్ట్ర దళితసేన నియోజక వర్గ అధ్యక్షుడు కె. మార్కు అన్నారు. చంద్రమౌళి సంతాప సభను స్థానిక వీహెచ్‌పీఎస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కు మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం ఆయన అనేక పోరాటాలు చేశారని ప్రస్తుతించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర దళితసేన నియోజక వర్గం ప్రధాన కార్యదర్శి జి. ప్రేమ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు గండి మోషే, వికలాంగుల సంక్షేమ సంఘం నాయకుడు పూసల ఓబయ్య పాల్గొన్నారు.

యోబుకు కన్వీనర్ పదవి

దర్శి : నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఆర్గనైజేషన్ దర్శి మండల కన్వీనర్‌గా ఆర్‌అండ్‌బీ ఉద్యోగి గర్నెపూడి యోబు ఎంపికయ్యారు. జిల్లా సంఘ అధ్యక్షుడు వి.రాజారావు లేఖ అందజేశారు.ఈసందర్భంగా యోబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు తనవంతు కృషిచేస్తానన్నారు. పదవి అప్పగించిన జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అవగాహన సదస్సు



మాట్లాడుతున్న ఎంపీడీవో రాజేందర్

దొనకొండ : రుణ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అనుమల్ల రాజేందర్ సూచించారు. తన కార్యాలయంలో రుణ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రుణాలు పొందినవారు వాయిదాలను సక్రమంగా చెల్లిస్తే మరికొందరికి రుణాలు మంజూరు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.

మళ్లీ నెమలిగుండం ఉగ్రరూపం

రాచర్ల : జె. పుల్లలచెరువు గ్రామ సమీపాన నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన నెమలిగుండ్ల రంగనాయక ఆలయంవద్ద నీటి ప్రవాహం పెరిగింది. శు క్రవారం నుంచి పెళ్లిళ్ల ముహూర్తాలు కావడంతో భక్తుల సంఖ్య పెరిగింది. 3 రోజుల క్రితం నెమలి గుండంకు భారీ నీరు రావటంతో ఒక పెళ్లి బృందం చిక్కుకున్న సంగతి విధితమే. శనివారం కూడా ఉదయం 8 గంటల సమయంలో ఊహించని విధంగా నెమలి గుండానికి నల్లమల అటవీ ప్రాంతం నుంచి వర్షపు నీరు ఒక్కసారిగా గుండంలోకి వచ్చింది. అయితే ముందు జాగ్రత్తగా ఎస్సై నాగ శ్రీను చర్య లు చేపట్టారు. ఉదయం 6 గంటల నుంచే అనేక మంది భక్తులు ఆలయానికి చేరుకున్నారు. 8 గంటల ప్రాంతంలో గుండం నుంచి భారీగా నీరు రావడంతో గుండ్లకమ్మ బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహం పెరిగింది. దీంతో పోలీసులు తాళ్ల స హాయంతో అటువైపు ఉన్న భక్తులను ఇవతల ఒడ్డుకు చే ర్చారు. నీరు తగ్గుముఖం పట్టడంతో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

వంద మందికి జ్వరాలు

శామంతపూడి, నిమ్మారెడ్డిపాలెంలో డెంగ్యూ, మలేరియా విజృంభణ : ఒంగోలు, గుంటూరులో చికిత్సలు



మంచంపట్టిన జ్వరపీడితులు



మందులు సరఫరా చేస్తున్న వైద్యాధికారులు

దర్శి : మండలంలోని శామంతపూడి, నిమ్మారెడ్డిపాలెంలో సుమారు వందమందికి జ్వరాలు సోకాయి. వారిలో 40 మంది వరకూ ఒంగోలు, గుంటూరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారిలో కొందరు డెంగ్యూ,మలేరియా లక్షణాలతో బాధపడుతున్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామంలో వైద్యశిబిరం నిర్వహిస్తున్నప్పటికీ, జ్వరాలు తగ్గుముఖం పట్టలేదు. పారిశుధ్యం క్షీణించడం.. మురుగు నీరు ఎక్కడకక్కడ పేరుకుపోవడంతో వ్యాధుల వ్యాప్తికి కారణమని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటికైనా జ్వరాలను అదుపులోకి తేవాలని పలువురు కోరుతున్నారు..

నిమ్మారెడ్డిపాలెం సందర్శన

జ్వరాలు పట్టిపీడిస్తున్న నిమ్మారెడ్డిపాలెం, శామంతపూడి గ్రామాలను జిల్లా అదనపు డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ శకుంతల, ఆర్‌ఆర్ టీమ్ సభ్యులు సాగర్, రవిరాజు సందర్శించారు.అక్కడ నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని పరిశీలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,. మురికినీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

డెంగ్యూ, మలేరియాతో ఇక్కట్లు

కిలారి తిరుపతయ్య, శామంతపూడి



శామంతపూడిలో 15 రోజుల నుంచి జ్వరాలు విజృంభిస్తున్నాయి. రోగులకు అవసరమైన మందులను ఇక్కడ సరఫరా చేయకపోవడంతో గుంటూరు, ఒంగోలు ప్రాంతాలకు వెళ్లవలసి వస్తోంది. ఇప్పటికే డెంగ్యూ, మలేరియా వ్యాధులతో చాలామంది బాధపడుతున్నారు.కరువు కాలంలో అప్పులు తెచ్చి వైద్యం చేయించుకుంటున్నారు. ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించిఉంటే లక్షలాది రూపాయలు వ్యయమయ్యేది కాదు.

వైద్యానికి రూ.50వేలు

పి. వెంకట్రావు, శామంతపూడి



మా కుటుంబంలో తనతోపాటు భార్య, ఇద్దరు పిల్లలకు జ్వరాలు సోకాయి. ఇక్కడ జ్వరాలు తగ్గకపోవడంతో ఒంగోలు కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నాం. అక్కడ వైద్యం కోసం సుమారు రూ.50వేలు ఖర్చు చేయాల్సి వచ్చింది. గ్రామంలో మురికి నీరు పేరుకుపోవడం ...దోమల బెడద నెలకొనడంతో వందిమందికిపైగా జ్వరాలు సోకాయి.

హామీలు అమల్లో బాబు విఫలం

• **మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి**

ముండ్లమూరు : ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతున్నారని, రానున్న ఎన్నికల్లో వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని దర్శి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. ఉమామహేశ్వర అగ్రహారంలో మహలక్ష్మమ్మ జాతర సందర్భంగా శుక్రవారం రాత్రి వైసీపీ నాయకులు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు లోకేష్ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్నారన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలం చెందారన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, మండల మాజీ కన్వీనర్ సుంకర బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ముండ్లమూరులో మోస్తరు వర్షం

ముండ్లమూరు : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై సాయంత్రానికి వర్షం కురిసింది. సింగనపాలెం, ముండ్లమూరు, పెద ఉల్లగల్లు, పసుపుగల్లు, కెల్లంపల్లి, వేముల, ఉమామహేశ్వర అగ్రహారంలో వర్షం కురిసింది.

వైభవంగా రంగనాయక స్వామికి కల్యాణం

రాచర్ల : మండలంలోని జె.పుల్లలచెరువు గ్రామ సమీపాన గల నెమలి గుండ్ల రంగనాయక స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. ఆర్యవైశ్య సత్రంలో స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్య క్రమానికి అనేక మంది భక్తులు తరలి వచ్చారు.

ఇంటర్వ్యూ



- బీవీవీ ప్రసాదరావు, పీఆర్ ఏఈ, దర్శి

రూ.2కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం

ప్ర : పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో ఏ యే పనులు నిర్వహిస్తున్నారు?

జ : దర్శి మండలంలో రూ.2కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాం. డీఎంఎఫ్ నిధులు 40శాతం, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు 50శాతం, పంచాయతీ 10శాతం నిధులతో ఈ పనులు ప్రారంభించాం. ఎస్‌డీఎఫ్ కింద విడుదలైన రూ.80లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాం

ప్ర : అంగన్‌వాడీ భవనాలు నిర్మాణం చేపట్టారా?

జ : దర్శిలో 10 అంగన్‌వాడీ భవనాల నిర్మాణాన్ని చేపట్టాం. సీఎంఎస్ నిధులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల మ్యాచింగ్‌తో 8 భవనాలకు రూ.60లక్షలు విడుదలయ్యాయి. డీఎంఎఫ్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ మ్యాచింగ్ నిధులతో రెండు భవనాలకు రూ.18లక్షలు విడుదలయ్యాయి.

ప్ర : మార్కెట్ నిధులతో లింక్‌రోడ్ల నిర్మాణం చేపట్టారా?

జ : మార్కెట్‌యార్డు నిధులు, ఎన్‌ఈఆర్‌జీఎస్ నిధులు రూ.44లక్షలతో 23 గ్రామాల్లో లింకు రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాం. రూ.1.25కోట్లతో మారెడ్డిపల్లి, చెరువుకొమ్ముపాలెం, కొత్తరెడ్డిపాలెం నుంచి ఇతర ప్రాంతాలకు మెటల్ రోడ్లు నిర్మిస్తున్నాం.

- దర్శి

క్రమబద్ధీకరణకు పోరాటం

మార్కాపురం వన్‌టౌన్ : విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులైజేషన్ కోసం పోరాటాలకు సిద్ధం కావాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఒంగోలు రీజియన్ కార్య దర్శి వైవీఎస్ నరేష్ పిలుపునిచ్చారు. స్థానిక కోమటి కుంట సబ్ స్టేషన్ ఆవరణలో మార్కాపురం డివిజన్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం శనివారం షేక్ పెద్దబాష అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఈ నెల 16న విజయవాడలో విద్యుత్ యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేయడానికి రాష్ట్రంలోని అన్ని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘాలు హాజరు కావాలన్నారు

దర్శి సినిమాలు

వెంకటేశ్వర	:	ఫిదా
శ్రీనివాస	:	నక్షత్రం
శివశంకర్	:	గౌతమ్‌నంద
భాస్కర్	:	బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్

మాలకొండ ఆదాయం 6,64,561 రూపాయలు

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తుల నుండి 6,64,561 రూపాయి ఆదాయం లభించినట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి దేవస్థానం ఛైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రిలు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. అంతే గాకుండా హైదరాబాదుకు చెందిన హర్షవర్ధనారాయణ, పద్మావతిలు అన్నదానంనకు 57వేల రూపాయలు విలువ గల డీడీని అందజేశారు.

అటకెక్కిన రాళ్లపాడు ప్రాజెక్టు సర్వే పనులు

● ఏడాది నుంచి పట్టించుకోని నెల్లూరు జిల్లా రెవెన్యూ అధికారులు



లింగసముద్రం: రాళ్ళపాడు ప్రాజెక్టు భూముల ఆక్రమణలను తొలగించేందుకు ప్రాజెక్టు అధికారులు గత ఏడాది సెప్టెంబర్‌లో సర్వే పనులకు శ్రీకారం చు ట్టారు. ఇందుకోసం ముందుగా వారు నెల్లూరు జిల్లా కొండాపురం మండలం నేకునాంపేట పరిధి లోని ప్రాజెక్టును సర్వే చేసి హద్దులను చూపిం చాలని కొండాపురం మండల రెవె న్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. అయితే కొంతకాలం తరువాత కొండాపురం మండల రెవెన్యూ అధికారులు ప్రాజెక్టు నీరు ఉన్న సమీ పంలోకి హద్దులు చూపించడంతో ప్రాజెక్టు అధి కారులు ఇందుకు అంగీక రించలేదు. ప్రాజెక్టు నీరు పారేంత వరకు ప్రాజెక్టుకు సంబంధించిన భూ ములను ఇందుకోసం పాత రికా ర్డులను పరిశీలించి హద్దులు ఏర్పా టు చేయాలని అప్పట్లో ఈఈగా చిక్కన్న, డీఈ శ్రీ నివా సమూర్తిలు కావలి ఆర్డీఓను కలిసి విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రాజెక్టు భూములలో ఎవరికైనా పట్టాలు ఇచ్చి ఉన్నా కూడా రద్దు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో ఆర్డిఓ 50 సంవత్సరాల నాటి పాత రెవిన్యూ రికార్డులను పరిశీలించి హద్దులు ఏర్పాటు చేయాలని కొండాపురం మండల తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు డీఈ శ్రీనివాసమూర్తి చెప్పారు. హద్దులు చూపించడంలో జాప్యం చేసిన రెవెన్యూ అధికారు లకు కూడా ఆర్డిఓ మెమోలు జారీ చేశారని తెలిపా రు. ఇప్పటికే నేకునాంపేట నుండి మర్రిగుంట సమీపం వరకు ఉన్న ప్రాజెక్టు భూములు సుమారు 200ల ఎకరాలకు పైగా ఆక్రమణలకు గురైనట్లు తెలుస్తోంది. వీటిని కొందరు ఆక్రమణదారులు ట్రా న్స్‌ఫార్మర్లు, విద్యుత్‌లైన్లు ఏర్పాటు చేసుకొని బోర్లు వేసుకొని పైర్లకు దర్జాగా నీరు పారించుకుం టు న్నారు. రెవెన్యూ అధికారులు ప్రాజెక్టుకు హద్దులు ఏర్పాటు చేస్తే వీటిని తొలగించేందుకు వీలుంటుం దని అధికారులు చెబుతున్నారు. అంతేగాకుండా ప్రా జెక్టులోని నీటిని తమ పొలాలకు పారించుకు నేందుకు కొద్దికొద్ది కాలువలు కూడా ఏర్పాటు చేసుకున్నారు. ప్రాజెక్టులో అడుగంటిన నీటిని కూడా ఈ కాలువల ద్వారా పొలాలకు సమీపంలోకి తెచ్చుకొని ఇంజన్ల ద్వారా పైర్లకు పారించుకుం టున్నారు.

నిరుపయోగంగా ట్రెంచ్ ఏర్పాటు నిధులు

ప్రాజెక్టు చుట్టూ 9 కిలోమీటర్లు ఉంటుందని ఈ 9 కిలోమీటర్ల పొడవున ట్రెంచ్ ఏర్పాటు చేసేందుకు గతంలో ప్రాజెక్టు అధికారులు 9లక్షల రూపాయలు విడుదల చేశారు. అయితే సర్వే పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా తయారవడంతో ఈ నిధులు నిరుపయోగంగా ఉన్నాయి. సర్వే పనులు పూర్తయి హద్దులు ఏర్పాటు చేస్తే ఈ 9కిలోమీటర్ల చుట్టూ 5 అడుగుల వెడల్పు, 3 అడుగుల లోతున ట్రెంచ్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రాజెక్టు అధికారులు చెప్పారు. సంబంధిత అధికారులు స్పందించి ఇప్పటికైనా ప్రాజెక్టు ఆక్రమణలను తొలగించేందుకు సర్వే పనులు సత్వరమే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ప్రాజెక్టు ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

క్షయవ్యాధి నివారణకు ప్రత్యేక వైద్యం

గుడ్లూరు: క్షయవ్యాధి నివారణకు ప్రత్యేక వైద్యం అమలు చేయాలని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డా. సందీప్ తెలిపారు. స్థానిక వైద్య ఆరోగ్య కేంద్రంలో క్షయవ్యాధి నివారణపై క్షయవ్యాధి రోగులతో అవగాహన సదస్సు శనివారం జరిగింది. మండలంలో ఇప్పటి వరకు గుర్తించిన క్షయవ్యాధి రోగులకు క్షయవ్యాధి నివారణా మందులు ప్రతి రోజు సేవించాలని వైద్యనిపుణులు నిర్ణయించారు. మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆశా కార్యకర్తలు నిరంతరం అందుబాటులో ఉండాలని డా. సందీప్ ఆదేశించారు. మండలంలో 23 మంది క్షయవ్యాధి రోగులు ఉన్నట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంతోటి ఆశావర్కర్లు, పర్యవేక్షణలో క్షయవ్యాధి నివారణకు వైద్యసేవలందించేందుకు హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణ, ఏఎన్‌ఎంలు విజయలక్ష్మి, శైలజాకుమారి పాల్గొన్నారు.


జంగంరెడ్డిపాలెంలో అంతర్గత మట్టిరోడ్డుపై నిలిచిన నీరు

జంగంరెడ్డిపాలెంలో అధ్వానంగా అంతర్గత రోడ్లు

లింగసముద్రం: లింగసముద్రం పంచాయతీలో జంగంరెడ్డిపాలెం గ్రామంలో అంతర్గత మట్టి రోడ్ల పరిస్థితి చినుకు పడితేచిత్తడే అన్నట్టుగా తయారైంది. వర్షాలు కురిసిన సమయంలో అంతర్గత మట్టిరోడ్లపై వర్షపు నీరు నిలిచి వాహనాలు, పాదాచారులు నడిచేందుకు ఇబ్బందిగా మారింది. గ్రామంలోని పలు అంతర్గత రోడ్లు వర్షాలకు నడిచేందుకు వీలు లేకుండా తయారయ్యాయి. ఈ రోడ్లను సిమెంటు రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఎన్‌ఆర్‌ఈజీఎస్, పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే గ్రామంలోని అంతర్గత మట్టి రోడ్లను సిమెంటు రోడ్లుగా అభివృద్ధిపరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

కందుకూరు : కందుకూరు రోటరీ క్లబ్ సెంట్రల్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఆదిత్య పంక్షన్ హాలులో శుక్రవారం రాత్రి నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నికతో పాటు పలువురు నూతన సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారని క్లబ్ అధ్యక్షుడు కంచర్ల శ్రీకాంత్ చౌదరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రోటరీ క్లబ్ సెంట్రల్ కార్య దర్శిగా తానికొండ సురేష్, కోశాధికారిగా చెక్కా వెంకట కేశవరావు, నూతన సభ్యులుగా విశ్రాంత ప్రదానోపాధ్యాయుడు ఇప్పగుంట మల్లిఖార్జునరావు, హెచ్‌ఎం బండి సుబ్బారావు తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన రోటరీ క్లబ్ గవర్నర్ జె. అబ్రహం మాట్లాడుతూ గత సంవత్సరం రోటరీ క్లబ్ ద్వారా చేసిన సేవలను కొనియాడారు. కంచర్ల శ్రీకాంత్ చౌదరి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా సమాజానికి వీలైనంత సేవలు చేస్తామన్నారు. కార్యక్రమంలో రీజనల్ ఛైర్మన్ బండారు లక్ష్మి, నారాయణ, ఈదర భరత్, మర్రిపూడి శ్రీను, పాపారావు, కాటా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రధాన డ్రైనేజీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

కందుకూరు : జిల్లాకు భారీ వర్షసూచన ఉన్నట్లు వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి, ఆర్డీఓ జి.మల్లిఖార్జునరావు ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రధాన డ్రైనేజిలలో పూడికతీత కార్యక్రమం చేపట్టినట్లు ఇన్‌ఛార్జ్ కమీషనర్ సిహెచ్ శ్రీనివాసన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని స్లమ్ ఏరియాలు, లోతట్టు ప్రాంతాలలో వర్షపునీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేలా ముందస్తుగా కాలువలను శుభ్రం చేయించటంతో పాటు ప్రధాన డ్రైనేజిలలో నీరు ఆటంకం లేకుండా ప్రవహించే విధంగా చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని 12, 17, 24 వార్డులలో ప్రధాన డ్రైన్లలో పూడిక తొలగించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ డి.కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.




డ్రైనేజీల్లో చెత్తను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఇంటి సౌకర్యం లేని వారి వివరాల సేకరణకు మెప్మా సర్వే

కందుకూరు : కందుకూరు పట్టణంలో ఇంటి సౌకర్యం లేకుండా నివసిస్తున్న జనాభాను గుర్తించేందుకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించేందుకు ప్రత్యేక యాప్ రూపొందించినట్లు మున్సిపల్ ఇన్‌ఛార్జ్ కమీషనర్ సిహెచ్ శ్రీనివాసన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌ఆర్‌డిహెచ్‌ఏ అనే సంస్థ నియమించిన వాలంటీర్ల ద్వారా పట్టణంలో ఇల్లు లేకుండా నిరాశ్రయులై ఉండి బస్టాండ్‌లు, ఆలయాలు, ఇతరత్రా ప్రాంతాలలో తలదాచుకుంటూ జీవిస్తున్న వారి వివరాలు సేకరించి ప్రత్యేక మొబైల్ యాప్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. నిరాశ్రయుల పేరు, వయస్సు, స్వస్థలము, కుటుంబ సభ్యులు తదితర వివరాలు సేకరించి ఫోటోతో సహా జియోట్యాగ్ చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేయిస్తున్నట్లు ఇన్‌ఛార్జ్ కమీషనర్ వివరించారు. ఇప్పటికి పట్టణంలో 13 మంది నిరాశ్రయుల వివరాలు సేకరించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని టిఎంసి సురేంద్ర పర్యవేక్షిస్తుండగా వాలంటీర్లు వి. మాల్యాద్రి, జి. ఫణీంద్ర, బి.మురళిలు సర్వే చేస్తున్నారని తెలిపారు.


సర్వే నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది, వలంటీర్లు

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

లింగసముద్రం: మండలంలోని మొగిలిచర్ల మన్నేరులో అక్ర మంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను లింగసముద్రం పోలీసులు పట్టుకున్నారు. శనివారం సాయంత్రం మన్నేరు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం అందుకున్న లింగసముద్రం ఎస్‌హెచ్‌ఓ కమలాకర్ సిబ్బందితో వెళ్ళి రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇసుక ట్రాక్టర్లు పట్టుకొనే విషయం తహసీల్దార్ టి.వెంకటేశ్వర్లుకు తెలియజేశామని ఆయన సూచన మేరకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.


పోలీసుస్టేషన్‌కు తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు

● సినిమాలు

కందుకూరు

రాజ్	- ఫిదా
యువరాజ్	- నేను లోకల్
ప్రశాంతి	- నక్షత్రం
కోటేశ్వర	- నేనే రాజు నేనే మంత్రి
రాఘవ స్క్రీన్-1	- గౌతమ్‌నంద, జయ జానకి నాయక
రాఘవ స్క్రీన్-2	- లై

ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

కందుకూరు : పట్టణంలోని పలు కార్పొరేట్ పాఠశాలల్లోను, ప్రైవేటు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సోమవారం కృష్ణాష్టమి కాగా పాఠశాలలకు వరుస సెలవులు రావటంతో శనివారం పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కోవూరు రోడ్డు శ్రీచైతన్య పాఠశాలలోను, రవీంద్రభారతి తదితర పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సం దర్భంగా ఉట్టికొట్టే ఉత్సవంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొనగా చిన్ని కృష్ణులు, గోపికల వేషధారణలో చిన్నారులు అలరించారు.


కృష్ణాష్టమి వేడుకలలో చిన్నారులు

ఆంధ్రజ్యోతి
5
కందుకూరు
ప్రకాశం ● ఆదివారం 13 ఆగస్టు 2017
కందుకూరు | లింగసముద్రం | గుడ్లూరు | ఉలవపాడు | వలేటివారిపాలెం

భక్తిశ్రద్ధలతో గంగమ్మ, బంగారమ్మ విగ్రహాల ప్రతిష్ఠ

గుడ్లూరు: గుడ్లూరు శివాలయం దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన ఆలయాల్లో బంగారమ్మ, గంగమ్మ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో శనివారం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఘనంగా వేడుకలు జరిగాయి. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ నలుమూలల నుంచి భారీ ఎత్తున భక్తులు పాల్గొనడంతో ప్రతిష్ట కార్యక్రమం కోలాహలంగా జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ ఉన్నం వేమన ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వానలు కురిసి సకాలంలో పంటలు పండాలని గ్రామస్థులు వేడుకున్నారు.

తీవ్ర వర్షాభావానికి అడుగంటిపోయిన మంచినీటి బోర్లు

- ఎంతసేపు బోరు కొట్టినా నీరు రాదు
- చేతులు కాయలు కాసి నొప్పులు పుడుతున్నాయంటున్న గ్రామస్తులు

లింగసముద్రం: నాలుగేళ్ళ నుంచి మండలాన్ని తీవ్ర వర్షాభావం వెంటాడుతుండడంతో మంచినీటి బోర్లు అడుగంటిపోయి ఒట్టిపోయాయి. దీనికి తోడు రాళ్ళపాడు-రోళ్ళపాడు, చుండి-చెర్లోపాలెం భారీ మంచినీటి పథకాల నుంచి కూడా సక్రమంగా నీరు రాకపోవడంతో ప్రజలు మంచినీటికి తీవ్ర ఇక్క ట్లు పడుతున్నారు. ఇటీవల ఓ మోస్తరుగా అడపదడపా వర్షాలు కురుస్తున్నప్పటికి భూగర్భ జలాల నీటిమట్టం పెరగలేదు. దీంతో లింగసముద్రం, జంపాలవారిపాలెం, వాకమళ్లవారిపాలెం, జంగంరెడ్డిపాలెం, వెంగళాపురం, తిమ్మారెడ్డిపాలెం, మొగిలిచర్ల ఇంకా పలు గ్రామాలలో మంచినీటి బోర్లలో నీరు అడుగంటిపోయాయి. ఎంతసేపు కొట్టిన బోర్లలోని నీరు బిందెల్లోకి రావడం గగనమైపోయింది. బిందె నీరు నిండాలంటే కనీసం 15 నిమిషాలు పడుతుందని మహిళలు వాపోతున్నారు. మంచినీటి పథకాల నుంచి నీరు రాకపోవడంతో ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం బోరింగులు కొట్టికొట్టి చేతులు కాయలు కాసి నెప్పి పుడుతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రాళ్లపాడు రోళ్లపాడు, చుండి-చెర్లోపాలెం మంచినీటి పథకాల నుంచి నీరు సక్రమంగా అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


వాకమళ్ళవారిపాలెం పాఠశాల వద్ద అడుగంటిపోయిన బోరు


జంగంరెడ్డిపాలెంలో సక్రమంగా నీరు రాని బోరు


హైవే అథారిటి పీడీతో మాట్లాడుతున్న జాలిరెడ్డి

కరేడు ర్యాంపు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

ఉలవపాడు (కందుకూరు): మండలంలోని కరేడు ర్యాంపు వద్ద నేషనల్ హైవే కింద అండర్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ ఒంగోలులో నేషనల్ హైవే అధారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ ఏవీ రావును కరేడు గ్రామానికి చెందిన వైయస్సార్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి, రావిశెట్టి శ్రీనివాసులు మరికొంత మంది గ్రామస్థులు కలిసి కరేడు ర్యాంపు వద్ద అండర్‌బ్రిడ్జి నిర్మించాల్సిన ఆవశ్యకత ను గురించి ఆయనకు విన్నవించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఏవి రావు మాట్లాడుతూ ఫస్ట్ ఫేజ్‌లో అండర్ బ్రిడ్జి నిర్మించడం వీలుకాదని సెకండ్ ఫేజ్‌లో అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయుటకు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఈ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన వివరించినట్లు వారు తెలిపారు.

రాళ్లపాడు ఎడమ కాలువ భూసేకరణకు 16 నుంచి సామాజిక సర్వే

కందుకూరు : రాళ్లపాడు ఎడమ కాలువ పొడిగింపు పనులకు అవసరమైన భూసేకరణకై ఆయా గ్రామాలలో ఈనెల 16 నుండి సామాజిక ప్రభావము అధ్యయన సర్వే నిర్వహించనున్నట్లు కందుకూరు ఆర్డీఓ జి. మల్లిఖార్జునరావు తెలిపారు. ఈ సామాజిక అధ్యయన సర్వేకి కందుకూరు ఆర్డీఓ, ఎడిఏలతో పాటు డిఆర్‌డిఏ పిడిలను సర్వే అధికారులకు నియమిస్తూ జిల్లా కలెక్టరు ఉత్తర్వులు జారీ చేయటంతో శనివారం సాయంత్రం ఆర్డీఓ సంబంధిత అధికారులతో స్థానిక క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16న ఉదయం పెంట్రాల, చీమలపెంట రైతులతో పెంట్రాల పంచాయతీ కార్యాలయంలోను, మధ్యాహ్నం గంగపాలెం రైతులతో గంగపాలెం పంచాయితీ కార్యాలయంలోను, సాయంత్రం మూడు గంటలకు విశ్వనాథపురం గ్రామ రైతులతో విశ్వనాథపురం పంచాయితీ కార్యాలయంలోను సమావేశాలు ఏర్పాటు చేసి భూములు కోల్పోతున్న రైతుల అభిప్రాయాలు సేకరిస్తామని తెలిపారు. 17న ఉదయం పదిన్నరకు మాలకొండరాయునిపాలెం రైతులతో గ్రామ పంచాయితీ కార్యాలయంలోను, మధ్యాహ్నం వీఆర్ కోట, తూర్పు రాజుపాలెం రైతులతో విఆర్ కోట పంచాయితీ కార్యాలయంలోను, మధ్యాహ్నం రెండున్నరకు శాఖవరం గ్రామ రైతులతో శాఖవరం పంచాయితీ కార్యాలయంలోను సమావేశాలు నిర్వహించటం జరుగుతుందని ప్రకటించారు. లింగసముద్రం, వలేటివారిపాలెం తహసిల్దార్లు, మండల సర్వేయర్లు ఆయా గ్రామాల విఆర్‌ఓలు సమగ్ర సమాచారంతో, సంబంధిత రికార్డులతో ఈ గ్రామ సభలకు హాజరు కావాలని కోరారు. ఎడమ కాలువ పొడిగింపు పనులలో భూములిచ్చే రైతులంతా విధిగా ఈ గ్రామసభలకు హాజరై తమ అభిప్రా యాలను తెలియజేయాలని కోరారు.


అధికారులతో సమీక్షిస్తున్న ఆర్డీఓ మల్లికార్జునరావు

15న సోమేశ్వరాలయంలో మంగళగౌరి వ్రతం

కందుకూరు : స్కంధపురి సోమేశ్వరాలయంలో వేంచేసియున్న పార్వతీదేవి అమ్మవారికి ఈనెల 15న మంగళగౌరి వ్రతం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ చీతిరాల గోపాల్, ఈవో ఎన్‌టి రామ్‌కుమార్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు అఖండ ప్రతిష్ట, మహాగణపతి పూజలతో కార్యక్రమాన్ని ప్రారంభించి మధ్యాహ్నం వరకు మంగళగౌరి వ్రతం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయటం జరుగుతుందని తెలిపారు. శ్రావణమాసంలో నిర్వహిస్తున్న పవిత్ర పూజా కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.


ఎమ్మెల్యే పోతులని సత్కరిస్తున్న స్వర్ణకార సంఘం నాయకులు

వృద్ధ స్వర్ణకారులకు సన్మానం

కందుకూరు : కందుకూరు పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో వృద్ధ స్వర్ణకారులకు సన్మాన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అభ్యుదయ పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పోతుల రామారావు ముఖ్య అతిథిగా హాజరై పలువురు స్వర్ణకారులను సత్కరించారు. 60 సంవత్సరాలు పైబడిన స్వర్ణకారులను ఈ సందర్భంగా సంఘ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పోతుల రామా రావుని స్వర్ణకారులు ఘనంగా సత్కరించారు.

స్టెప్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం

కందుకూరు : సమాజంలో చోటు చేసుకుంటున్న దురాచారాలకు, అవినీతి అక్రమాలకు తక్షణం స్పందించి వాటిని నిర్మూలించి శాంతియుత సమాజ స్థాపనలో యువత కీలకపాత్ర పోషించాలని ప్రకాశం జిల్లా స్టెప్ సీఈవో బి.రవి విద్యార్థులకు సూచించారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వేడుకలలో భాగంగా ప్రకాశం జిల్లాస్థాయి యువజనోత్సవ వేడుకలను జిల్లా స్టెప్ ఆధ్వర్యంలో కందుకూరు ప్ర కాశం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహిం చారు. రెడ్‌క్రాస్ సంస్థ సహ భాగస్వామిగా వ్యవహరించిన ఈ వేడుకలలో రవి ప్రసంగిస్తూ దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యాన్ని పెంచటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు చేప డుతున్నాయని, వాటిని సద్వినియోగపరచు కోవాల్సిన అవసరం యువతపై ఉందన్నారు. విద్య పరమార్థం ఉపాధి మాత్రమే కాదని, క్రీడలు, సాంస్కృతిక కార్య క్రమాలు, కళలు వంటి వాటిపై దృష్టి కేంద్రీకరించే విధంగా యువత దృక్పథాన్ని మార్చుకోవాలన్నారు. ప్రతి వ్యక్తిలోను ఏదో ఒక ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందని, దానిని సమర్థవంతంగా వెలికితీ యగ లిగితే అద్భుతాలు చేయగల శక్తి యువత స్వంతం అని రవి అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ట్రెజరర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు అని, భవిష్యత్తు భారతానికి దిశా నిర్ధేశం చేయాల్సిన గురుతుర బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. జిల్లాలో తమ కళాశాలను ఎంపిక చే సి తమ ప్రాంగణంలో ఈ వేడుకలను నిర్వహించినందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. యువత ఉపాధి లక్ష్యంగా కాకుండా ఉపాధి కల్పన లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ప్రతి వ్యక్తిలో ఉన్న అవలక్షణాలను తొలగించుకోగలిగితే లక్ష్యసాధన సులభతరమవుతుందని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు డి. ఆంజనేయులు అన్నారు.

ఈ వేడుకలలో ముందుగా దాదాపు వెయ్యిమంది విద్యార్థులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం, సాంస్కృతిక పోటీలలో విజేతలకు ప్రశంసాపత్రాలను, బహుమతులను అందజేశారు. ఈ వేడుకలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.లక్ష్మణరావు, అకడమిక్ ఇన్‌ఛార్జ్ ఎస్ఎన్ మీరావలి, వైస్ ప్రిన్సిపాల్ వి. హరిబాబులతో పాటు అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


యువజనోత్సవాలను ప్రారంభిస్తున్న రవికుమార్, కంచర్ల శ్రీకాంత్


బహుమతులు అందజేస్తున్న స్టెప్ సీఈవో తదితరులు


చిరికూపాడులో అభివృద్ధికి నోచుకోని శ్మశానవాటిక

అభివృద్ధి పనులు నత్తనడక

- ప్రజాప్రతినిధుల్లో కొరవడిన చొరవ
- నిధులున్నా.. సాగని పనులు
- వసతులకు నోచుకోని పాఠశాలలు, శ్మశాన వాటికలు

జరుగుమల్లి : అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఇదే మంచి తరుణం. అయితే ప్రజాప్రతినిధుల్లో ఐక్యత, చొరవ కొరవడడడంతో కోట్లాది ఊపాయల పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఎక్కడ పనులు అక్కడే అన్నట్లుగా మారడంతో నిధులు మూలుగుతున్నాయి. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద శ్మశానవాటికలకు, పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి ప్రభుత్వం కోట్ల రూపాయల ని.దులు కేటాయించింది. చకచకా వాటిని అభివృద్ధి చేసే నాధుడే లేడు. ఇప్పటికైనా పనులు ముందుకు నడిపిస్తే గ్రామాల స్వరూపం మారుతుంది. ప్రజలకు వసతుల కల్పన జరుగుతుందని కోరుతున్నారు.

మంజూరు రూ.కోట్లలో.. ఖర్చు వేలల్లో

గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు భారీగా నిధులు కేటాయిస్తున్నారు. ఈ నిధుల్లో 30 శాతం పనులు కూడా ప్రారంభం కాని పరిస్థితి నెలకొంది. దీంతో లక్ష్యం మేరకు అభివృద్ధి జరగలేదన్న వానదలు వినిపిస్తున్నాయి. గత కొన్నాళ్ల కిందట శ్మశానాలు, క్రీడా మైదానాల అభివృద్ధికి భారీ ఎత్తున నిధులు కేటాయించారు. పలు గ్రామాల్లో భూ వివాదాల నేపథ్యంలో నేటికీ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. పలు చోట్ల నిర్మాణ పనులు కొన్నాళ్ల కిందట ప్రారంభమైనా నత్తనడకన సాగుతున్నాయి. దీంతో కేటాయించిన నిధులు ఖర్చు కాక మూలుగుతున్నాయి. శ్మశానవాటికల అభివృద్ధికి గతంలో ఎప్పుడూ ఇంతపెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన దాఖలాలు లేవు. కొండపి నియోజకవర్గంలో 112 పంచాయతీలు ఉన్నాయి. వీటిలో మెదటి విడతలో 105 పంచాయతీలకు ప్రతిపాదనలు పంపగా 225 శ్మశాన వాటికలు మంజూరు కాగా ప్రతిపాదనలకే మంజూరయ్యాయి. ఒక్కో శ్మశాన వాటిక అభివృద్ధికి ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షల చొప్పున మంజూరయ్యాయి. ఇందులో దహన సంస్కారాలకు అవసరమైన నిర్మాణాలు, నీటి సదుపాయం ఇతర వసతులు కల్పించనున్నారు. పనులకు అనుమతులు ఇచ్చి నెలలు గడుస్తున్నా వేగంగా జరగడం లేదు.

ఇంత వరకు కొండపి నియోజకవర్గంలోని 74 పంచాయతీల్లో నేటి వరకు ఒక్క శ్మశాన వాటిక నిర్మాణం ప్రా రంభం కాలేదు. శ్మశానాల అభివృద్ధికి ప్రభుత్వం అవకాశం కల్పించినా ప్రజాప్రతినిధుల విభేదాలు, వారిలో చొరవ కొరవడిన కారణంగా నియోజకవర్గం అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. పనులు గ్రామ సర్పంచ్‌లు చేయాల్సి ఉంది. వారి ఖాతాలకే నిధులు జమ అవుతాయి. మండల స్థాయిలో ప్రజా ప్రతినిధుల పనులు ముందుకు నడిపించే విషయంలో దృష్టి సారిస్తే పరుగులుతీస్తాయని పలువురు అంటున్నారు.

మండలం	మంజూరైనవి	పూర్తయినవి	ప్రారంభంకానివి	నిర్మాణంలో ఉన్నవి
జరుగుమల్లి	21	2	15	4
కొండపి	29	4	10	15
పొన్నలూరు	62	4	40	18
మర్రిపూడి	40	4	26	10
శింగరాయకొండ	50	30	8	12
టంగుటూరు	53	3	40	10


వసతులు లేని కె.బిట్రగుంట జడ్పీ ఉన్నత పాఠశాల

క్రీడా మైదానాలపైనా లేని దృష్టి

గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో క్రీడా మైదానాల అభివృద్ధికి నిధులు కేటాయించారు.

నియోజకవర్గంలో 38 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల మైదానాల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపించగా 32 మైదానాలకు మాత్రమే మంజూరయ్యాయి. ఒక్కో పాఠశాల మైదానంలో 3 కోర్టుల నిర్మాణానికి రూ.3.30 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో వాలీ బాల్, కోకో, కబడ్డీ కోర్టులు నిర్మించాల్సివుంది. ఒక్క పాఠశాలలో కూడా పనులు ప్రారంభించలేదు. గ్రామాల్లో ఉన్నత పాఠశాలల్లో వ్యాయమ ఉఫాధ్యాయులు ఉన్నా క్రీడా వసతులు లేక విద్యార్థులకు ఆటలకు దూరమవుతున్నారు.


చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

'వనం-మనం'పై చిత్రలేఖన పోటీలు

ఇలవర (కొండపి): జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశానుసారం మండలంలోని ఇలవర (నేతివారిపాలెం) జడ్పీహెచ్‌ఎస్‌లో 'వనం- మనం'లో భాగంగా మానవాళి మనుగడలో వృక్షాల పాత్ర' అనే అంశంపై చిత్రలేఖన పోటీలు విద్యార్థులకు శనివారం నిర్వహించారు. 6 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించగా, 7, 9,10 తరగతుల బాలికలకు వరుసగా మూడు స్థానాలు సాధించారని స్కూల్ హెచ్‌ఎం బి. అనుపమ తెలిపారు. విజేతలకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేస్తామని ఆమె వివరించారు.

కార్మిక సంక్షేమ నిధులు పక్కదారి

కొండపి : భవన నిర్మాణ ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు నుంచి 400 కోట్లు రూపాయల నిధులు ఇతర కార్యక్రమాలకు ప్రభుత్వం వినియోగించడం దారుణమని డీబీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కోండ్రు కోటయ్య, పీవైఎల్ జిల్లా కార్యదర్శి ఎన్. నాగరాజు ఒక ప్రకటనలో విమర్శించారు. ఉద్దానం కిడ్నీ బాధితులకు కేటాయించారని తెలుస్తోందని, వారిని ఆదుకోవాల్సిందేనని, ప్రభుత్వం వారికి నిధులు కేటాయించాల్సింది పోయి భవన నిర్మాణ కార్మికుల నిధులు ఖర్చు చేయడం తగదన్నారు. చంద్రన్న బీమాకు 234 కోట్లు తరలించిందని, విమర్శించారు.

మంచి నీటి సమస్య లేకుండా చేస్తా

ఎంపీ వైవీ సుబ్బారెడ్డి


ఫ్లైఓవర్ నిర్మించేందుకు పరిశీలిస్తున్న ఎంపీ వైవీ

సింగరాయకొండ రూరల్: గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా కృషి చేస్తానని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. పాకల పంచాయతీ పరిధిలో శనివారం పలు కార్య క్రమాలకు ఆయన హాజరయ్యారు. ముందుగా వైఎస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైవీ మాట్లాడుతూ రూ.4 లక్షల ఎంపీ నిధులతో ఆర్వో ప్లాంట్ ద్వారా మంచినీటిని అందిస్తామన్నారు. రెండుమూడు నెలల్లో పాకల రోడ్ రైల్వే వోవర్ బ్రిడ్జి(187 రైల్వే గేట్) నిర్మాణానికి అనుమతులు తెస్తానని పల్లె పాలెం నుంచి బీచ్‌కు వె ళ్లే దారిలో సిమెంటు రోడ్డు లేక పర్యాటకు లు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఆ రోడ్డుకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాలని నాయకులకు సూచించారు. మొదటగా సింగరాయ కొండ నుంచి పాకల వెళ్ళే మార్గంలో పాకల రైల్వే గేటు ఉండగా ఆ రైల్వే గేటు దగ్గర ఫ్లైఓవర్ నిర్మించేందుకు పరిశీలించి ఫ్లైఓవర్ రప్పి స్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చా రు. ముఖ్యమంత్రి చంద్రబాబు మోసపూరిత మైన వాగ్దానాలతో కాలంవెళ్లదీస్తున్నారని విమర్శించారు. జగన్‌తో అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్య దర్శి వెంకటేశ్వర్లు, యువజన ప్రధానకార్యదర్శి రవి కుమార్, టెలికాం మెం బర్ రవీంద్ర బా బు, మాజీ సర్పంచ్ మాధవ రావు, టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు జాలిరెడ్డి, వైసీపీ కన్వీనర్ వరికూటి అశోక్‌బాబు, క్రిష్ణారెడ్డి, రాము, సుందరరామిరెడ్డి, శంకర్‌రెడ్డి, శేషా రెడ్డి, గొత్తుల భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

దళితుల దరిచేరని స్వేచ్ఛ, హక్కులు

టంగుటూరు: 70ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో ఏ ఒక్కటీ నేటికీ దళితుల దరిచేరనే లేదని దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రం విమర్శించారు. శనివారం టంగుటూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మత స్వేచ్ఛ, ఆహార స్వేచ్ఛ, జీవించే హక్కు, విద్యాహక్కు దళితులకు లేనేలేవన్నారు. బీజేపీ పాలనలో ఆర్‌ఎస్‌ఎస్ అజండా అమలవుతుందని, వీరిపాలనలో దళితులపై దాడులు తీవ్రమయ్యాయన్నారు. అంటరానితనం నిషేధించినా ఆధునిక రూపంలో కార్పొరేట్ సంస్థల్లో కుల వివక్షత కొనసాగుతూనే ఉందన్నారు. దళితులు పోరాడి సాధించుకున్న ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లిస్తున్నాయని ఆయన అన్నారు.

రవీంద్రభారతిలో ముందస్తు కృష్ణాష్టమి


గోపికల వేషధారణలో చిన్నారులు

సింగరాయకొండ : శ్రీ కృష్ణుడి వృత్తాంతం జగత్ ప్రసిద్ధం అని రవీంద్రభారతి ఒలింపియాడ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎంవీ.అర్జునరావు పేర్కొన్నారు. స్థానిక రవీంద్రభారతి ఒలింపియాడ్ స్కూల్‌లో శనివారం ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని జన్మ వృత్తాంతాన్ని, భగవద్గీత సారాంసాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు కృష్ణుడు, గోపిక వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో రవీంద్రభారతి పాఠశాలల డీన్ రెడ్డి ప్రవీణ్, ఏజీఎం వేణు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి


రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న సుబ్బారావు

సింగరాయకొండ: రైల్వే స్టేషన్ పరిసరాల పారిశుధ్య కార్యక్రమాలపై అధికారులు దృష్టి పెట్టాలని రైల్వేశాఖ డిప్యూటీ సీఈవో యు.సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక రైల్వే స్టేషన్‌లో శనివారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వేప్లాట్‌ఫాంపై నిర్వహిస్తున్న దుకాణాలలోని తినుబండారాల నాణ్యతను, ధరలను అడిగి తెలుసుకున్నారు. బుకింగ్ కౌంటర్‌లను, వెయిటింగ్ రూమ్‌లను తనిఖీ చేసి ప్లాట్‌ఫాం తాగునీటి సౌకర్యాలపై ప్రయాణికులను అడిగి వివరాలు తెలుసు కున్నారు. మరుగుదొడ్లు సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఇటీవల పలు మార్లు పట్టాలు తప్పిన 187 రైల్వే గేటు వద్ద పరిస్థితి సమీక్షించారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. రైల్వే ప్రయాణికులకు సుఖవంతమైన ప్రయాణాన్ని అందజేయడమే రైల్వేశాఖ ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌పిఎఫ్ ఎస్‌ఐ కొండయ్య, స్థానిక స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు మనగుడి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

కొండపి : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి సహకారంతో కొండపిలోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం ప్రాంగణంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నామని హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యుడు కప్పగంతుల జయరామయ్య, శ్రీవారి సేవకుడు పి. సుందరకుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం గోపూజ, అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం జరుగుతుందని భక్తులు పాల్గొనాలని వారు కోరారు.

పొగనారు మడులకు రైతుల సమాయత్తం


పొగనారుమళ్లలో విత్తనాలు వేసిన దృశ్యం

కొండపి: పొగాకు అమ్మకాలు ముగి సాయి. వచ్చేనెల చివర నుంచి తిరిగి ఎర్ర నేలల్లో పొగాకు సాగు ప్రారంభమవుతుంది. ఇప్పుడిప్పుడే చెదురు, మదురు వర్షాలు పడుతుండటంతో కొండపి ప్రాంతంలో పొగాకు నారు మడులు పెట్టేందుకు రైతులు సమాయత్త మవుతున్నారు. ఇప్పటికే కొండపి, కేజీ కండ్రిగ, పెరిదేపి, ముప్పరాజుపాలెం, గ్రామాల్లో మడులు తయారు చేస్తుండగా, చినకండ్లగుంట, పోలిరెడ్డిపాలెం గ్రామాల్లో దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో పొగాకు నారు మడులు తయారు చేసి విత్తనాలు వారం రోజుల క్రితమే వేశారు. మొక్కలు వస్తున్నాయి. చినకండ్లగుంట, పోలిరెడ్డిపాలెం తువ్వ నేలల్లో బోర్లు ఆధారంగా పొగాకు నారు మడులు రైతులు పెడుతున్నారు. 40 నుంచి 50 రోజుల్లో పొగాకు నారు నాటు కోవడానికి సిద్ధం కావాలి. ఎర్ర నేలల్లో రైతులు వచ్చే నెల చివరలో పొగాకు పంట వేస్తారు. గడచిన ఏడాది ఎర్రనేలల్లో పొగాకు సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. ఇందుకు కారణం సకాలంలో వర్షం పడకపోవడమే. గడిచిన ఏడాది డిశెంబర్ నెల రెండోవారంలో వర్షం పడటం వల్లనే నల్లరేగడి నేలల్లో పొగాకు సాగు చేశారు. ఎర్ర నేలల్లో పొగాకు సాగు తగ్గిపోవడం వల్ల గడిచిన ఏడాది బోర్డు అనుమతించిన మేరకు కొండపి పొగాకు వేలం కేంద్రం పరి ధిలో పొగాకు ఉత్పత్తి కాలేదు. ఈ ఏడాది వ ర్షాలు సంవృద్ధిగా పడతాయన్న అంచనాకు రైతులు వస్తున్నారు. పొగాకు నారుమడులు ఎక్కువగా పెడుతున్నారు. పొగాకు బోర్డు అధికారులు మాత్రం ప్రత్యామ్నాయ పంటలే మేలని చెప్తున్నారు. ఇప్పటికే నా రు మడులు పెడుతున్న వారి వద్దకు ప్రముఖ పొగాకు కొనుగోలు కంపెనీ ప్రతినిధులు వచ్చి నారుమడులు పెడుతున్న రైతులకు నెట్‌లు, ఇతర నారుమడులకు అవసరమైన వస్తు వులు సబ్సిడీతో ఇస్తామని నారుదొడ్ల యజ మానుల వద్దకు తిరుగుతున్నారు. గడచిన ఏడాది పొగాకు సాగుకు వాతావరణం అను కూలంగా లేక సాగు విస్తీర్ణం తగ్గింది. ఈ ఏడాది పొగాకు నారు మడులు పెరిగాయి. సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.


మోటార్‌ల నుంచి నీరు పెడుతున్న దృశ్యం

బోర్ల కింద 50 ఎకరాల్లో మడులు పెడుతున్నాం



చినకండ్లగుంట, పోలిరెడ్డి పాలెం గ్రామాలకు చెందిన రైతులు అట్లేరు సమీపంలోని తువ్వ నేలల్లో వేసిన బోర్లు ఆధారంగా దాదాపు 50 ఎకరాల్లో పొగాకు నారు పెట్టడానికి మడులు సిద్ధం చేశాం. ఏటా నారు మడులు పెట్టేదే. గడచిన ఏడాది వర్షాలు లేక నారు మడులు పెట్టడం ఆలస్యం అయింది. ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడతా యన్న అంచనాతో నారు మడులు సిద్ధం చేస్తున్నాం.

- బాలచెన్నయ్య


మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఘనంగా పీఎన్‌సీఏలో ఫ్రెషర్స్‌డే వేడుకలు

సింగరాయకొండరూరల్: పీఎన్‌సీఏ డిగ్రీ కళాశాల నందు శనివారం ద్వితీయ, తృ తీయ సంవత్సరాల డిగ్రీ విద్యార్థినీ, విద్యార్థులు ప్రథమ సంవ త్సరం విద్యార్థులకు ఘనంగా ఫ్రెషర్స్‌డేను నిర్వహించారు. కళాశాల చైర్మన్ పీ.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ విద్యార్థులు ఎన్నో ఆశలతో ప్రవేశిస్తారని ఆ ఆశలను నెర వేర్చుకున్న వారే ఉత్తములని తెలియ జేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు వారి నృత్యాలు ఆనందప జేశాయి. తమ కళాశాలలో ఆగస్టు 23న రాష్ట్ర ప్రభుత్వం వారు జాబ్‌మేళా నిర్వ హిస్తున్నారని దాదాపు 20 మల్టీ నేషనల్ లెవల్ కంపెనీలు పాల్గొంటాయని ఆయన తెలి పారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.నాగేశ్వ రరావు, కరస్పాం డెంట్ గీతారాణి, వైస్ ప్రిన్సిపాల్ ఎం.రమణయ్య, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి వనరుల్లో జలకళ

పచ్చటి పైర్లతో కళకళ

వరుణుడి కరుణపై రైతుల్లో ఆనందం


పొలంలో పచ్చని పైర్లు

మర్రిపూడి : వరుణుడు కరుణించాడు. జలవనరులు జలకళను సంతరించుకున్నాయి. వాన పలుకరించడంతో పుడమి పులకరించింది. నిన్నటి దాకా నీటి జాడ లేక వెలవెలబోయిన వాగులు, వంకలు జలకళను సంతరించుకున్నాయి. వర్షభావంతో వాడుముఖం పట్టిన పైర్లు జీవం పోసుకున్నాయి. వందలాది ఎకరాలలో సాగులో ఉన్న సజ్జ, కంది, పైర్లు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. మండలంలో 365 హెక్టార్లలో ఈ ఏడాది సజ్జ పైరు సాగు చేశారు. 2500 హెక్టార్లలో కంది పైరు సాగులో ఉంది. నిన్నటిదాకా వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, మరోపక్క తీవ్ర ఎండలతో పంట భవితపై నీలి నీడలు అలముకున్నాయి. ఒక దశలో గత పరిస్థితులే పునరవృతం అవుతాయని రైతుల్లో ఆందోళన నెలకొంది. భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోర్ల కింద సాగు చేసిన సజ్జ కూడా ఎండుముఖం పట్టాయి. మండలంలో 5 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు కావడంతో చెక్‌డ్యాంలు, గుంటలు, వాగులు వాన నీటితో నిండాయి. మరోపక్క పశువులకు గ్రాసం కొరత సైతం తీరనుంది. పొలాల్లో చుక్కనీరు లేక దాహంతో వెనుదిరిగే మూగజీవాలకు వాగులు, వంకలో తాగు నీరు దొరకుతుంది. జళ్ళ వాగు పొంగి ప్రవహించడంతో కెల్లంపల్లి మిస్సమ్మ చెరువుకు నీరు చేరింది. అయ్యావారిపాలెంలో చెక్‌డ్యాంలు జలకళను సంతరించుకోవడంతో భూ గర్భ జలాలు పెరుగుతాయని ఎం పీటీసీ సభ్యుడు జి.సుబ్బయ్య తెలిపారు.

పంటలు జీవనం పోసుకోవడం తో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భూములు పదునెక్కడంతో రైతులు, రైతుకూలీలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతున్నారు. మొత్తం మీ్మద గడువు దాటిన తర్వాతనైనా కురి సిన వానలతో పంటలు, కుంటలు కళకళలాడుతున్నాయి.


వాన నీటితో నిండిన చెక్‌డ్యాం

నయవంచకుడిపైనే చర్చ!

టంగుటూరు: ఫేస్‌బుక్‌లు, వాట్సాప్ మేసేజ్‌లు, ఈమెయిల్స్, ఫ్రెండ్స్ రిక్వెస్ట్ అంటూ ఆన్‌లైన్ ద్వారా అమాయిక బాలికను చెరపట్టి, ఏడాదిన్నరపాటు బాలికకు, ఆ కుటుంబానికి నిద్ర లేకుండా చేసిన నయవంచకుడి ఉదంతంపైనే టంగుటూరు వాసులు చర్చించుకుంటున్నారు. రాజమండ్రికి చెందిన చింతపల్లి బాబువరప్రసాద్ వంచనకు గురైన ఆ బాలిక కుటుంబ వివరాలు పోలీసులు బయటపెట్టకుండా జాగ్రత్త పడినప్పటికీ ఆకుటుంబం ఎవరా అని కొందరు ఆరా తీశారు. మైనర్ బాలికప జరిగిన వేధింపుపై అందరూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యంగా బాలికలకు సెల్‌ఫోన్లు ఇవ్వడం, వారు దానిని ఏవిధంగా ఉపయోగిస్తున్నదీ దృష్టి సారించకపోవడంతోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అంటున్నారు. నెట్ సౌకర్యం ఉన్న ఫోన్లు కొందరి జీవితాలను పెడదారి పట్టిస్తోందన్నది వాస్తవమే. ఇంజనీరింగ్ లాంటి కొన్ని చదువులకు అన్ని ఆప్షన్లు ఉన్న సెల్‌ఫోన్ కచ్చితం కూడా అవుతుంది. ఈపరిస్థిల్లో సెల్‌ఫోన్లలో అమ్మాయిల్లో కొందరు అవరసరానికి మించిన విషయాల్లో తలదూర్చడం వలనే పరిస్థితి చేయిజారిపోతోంది. నయవంచుకుడైన యువకుడు ఫేస్‌బుక్ ద్వారా పరిచయమై, ఫ్రెండ్స్ రిక్వెస్ట్ రూపంలో దగ్గరయ్యాడు. అతని అన్ని రకాల చేష్టలకు బాలిక తెలిసోతెలియకో రెస్పాండ్ అయినందునే వాడు తన మాట అంగీకరించని ఆబాలికను బెదిరించే స్థాయికి తీసుకుపోయాడు. చిన్న వయస్సు, ప్రేమేదో, ఆకర్షణ ఏదో తెలియని పరిస్థితి. ఈ క్రమంలో బాలికలు మానసిక దాడులు ఎదుర్కొంటున్నారు. బాధిత బాలిక నయవంచకుడి నిజస్వరూపం తెలియగానే తప్పుకునేందుకు తీవ్రంగా పోరాడి చివరకు తన కుటుంబ సభ్యులకు చెప్పింది. ఆమె చెప్పగానే వారు స్పందించి ఉన్నా పరిస్థితి ఇంత దాకా వచ్చేది కాదు. పరువు కోసమంటూ విషయం దాచుకొని ఇక తప్పదు అనుకున్న తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈక్రమంలో ఆ కుటుంబం తీవ్ర భయబ్రాంతులకు గురైంది. సాంకేతిక పరిస్థితుల్లో పిల్లల పెంపకంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకూ అవగాహన ఎంతైన అవసరం.


నయవంచకుడు

చెక్కు చెదరని భవనం

మోపాడు రిజర్వాయర్ అతిథి గృహానికి 120 ఏళ్లు

పామూరు : పామూరు మండలం మోపాడు రిజర్వాయర్ వద్ద బ్రిటీష్ పాలకులు నిర్మించిన అతిథి భవనానికి 120 ఏళ్లు పూర్తయ్యాయి. తెల్లదొరలు అద్భుత కలా నైపుణ్యంతో నిర్మించిన ఆ భవనం నేటికి చెక్కుచెదర లేదు. మోపాడు రిజర్వాయర్ నిర్మాణ సమయంలో నాటి ఇంజనీరింగ్ అధికారులు విశ్రాంతి తీసుకునేందుకు 1906లో దానిని నిర్మించారు.భవన నిర్మాణంలో బర్మా టేకును ఉపయోగించారు. విశాలమైన డైనింగ్‌హాల్, అతిథి భవనంతో పాటు విశాలమైన మరుగుదొడ్డి, స్నానపు గదులు నిర్మించారు. వేసవిలో సైతం చల్లని వాతావరణం తలపించేలా భవనం ఏర్పాటైంది. ప్రస్తుతం ఇరిగేషన్ భవనాల్లో సంబంధిత అధికారులు ఎవరూ ఉండకపోవడంతో విలువైన బర్మా కలప, తదితర వస్తువులను అపరహణకు గురవుతున్నాయి. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి ఆ భవనాన్ని మరింత శోభాయమానంగా తీర్చిదిద్దాలని పలువురు కోరుతున్నారు.


బ్రిటీష్ హయాంలో నిర్మించిన భవనం

మహిళ ఆత్మహత్యాయత్నం

పామూరు : కుటుంబ సభ్యుల వేదింపులు భరించలేక ఓ మహిళ ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఈ సంఘటన శనివారం జరిగింది. ఏఎస్‌ఐ ఎస్డీ మీరాసాహెబ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రావిగుంటపల్లికి చెందిన ఎండ్లూరి సూరమ్మ(49) తన కుమారుడు, కొడలు ఆస్తికోసం మానసికంగా, శారీరకంగా వేధించడంతో ఎలుకల మందు తాగింది. వారిపై చర్యలు తీసుకోవాలని కోరడానికి పోలీసు స్టేషన్‌కు వచ్చి కుప్పకూలిపోయింది. దాంతో ఉలిక్కిపడిన పోలీసు సిబ్బంది హుటాహుటీన స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యంకోసం కనిగిరి ప్రభుత్వశాలకు తరలించినట్టు ఏఎస్‌ఐ తెలిపారు.


శిక్షణ శిబిరంలో శ్యామల కాశిరెడ్డి తదితరులు

శిక్షణతో టీడీపీ పటిష్ఠం

వెలిగండ్ల(కనిగిరి) : టీడీపీ శ్రేణులకు ఇస్తున్న శిక్షణతో పార్టీ మరింత పటిష్ఠపడుతుందని మండల పార్టీ అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కందుకూరులో శనివారం వెలిగండ్ల మండల పార్టీ కార్యకర్తల శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా కాశిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని 21 గ్రామ పంచాయతీల గ్రామకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, క్రియాశీలక సభ్యులు, కార్యవర్గసభ్యులు శిక్షణలో పాల్గొన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలన్న అంశాలపై శిక్షణ ఇచ్చారు. 2019లోనూ టీడీపీ అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. శిబిరంలో మండల టీడీపీ ఉపాధ్యక్షుడు గోనా ప్రతాప్,గజ్జల నాగిరెడ్డి, మల్లెబోయిన మీరాకుమారి తదితరులు పాల్గొన్నారు.

నేడు టీడీపీ సమావేశం

వెలిగండ్ల(కనిగిరి) : మండల టీడీపీ కార్యకర్తల సమావేశం పార్టీ కార్యాయంలో ఆదివారం జరుగుతుందని మండల టీడీపీ అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డితెలిపారు. మండలంలోని పార్టీ కార్యకర్తలు, క్రియాశీలక సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొలని కోరారు.

రేపటి నుంచి టీడీపీ శ్రేణులకు శిక్షణ

పీసీపల్లి : మండలంలోని టీడీపీ శ్రేణులకు ఈ నెల 14 నుంచి మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు మండల టీడీపీ అధ్యక్ష,కార్యదర్శులు కరణం తిరుపతిరావు, ఎంపీఎస్ ప్రసాద్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. కందుకూరు ప్రకాశం కాలేజీలో మండల పార్టీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులతో పాటు 18 పంచాయతీల గ్రామకమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సహాయకార్యదర్శులు, ఇతర టీడీపీ అనుబంధ సంఘాలకు శిక్షణ ఉంటుందన్నారు.

ప్రత్యేక పూజలు

మార్కాపురం వన్‌టౌన్ : లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం చెన్నకేశవ స్వామి రాజ్యలక్ష్మికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు, నంద్యాల తిరుమలాచార్యులు స్వామి మూల విరాట్‌కు సుప్రభాతసేవ, విశేష పూజలు, మహా నైవేద్యం చేపట్టారు.

సినిమాలు

కనిగిరి

శ్రీనివాస : జయ జానకి నాయక

ధర పతనం



జామాయిల్ ముడి కర్ర టన్ను రూ 11 వందలు

వాసం కర్ర టన్ను రూ 18 వందలు

తగ్గిపోతున్న సాగు : ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు

కనిగిరి : జామాయిల్ ధరలు కుప్పకూలాయి. సంప్రదాయ పంటల కంటే జామాయిల్‌పైనే రైతులు ఆశలు పెట్టుకోగా అడియాసలయ్యాయి. గిట్టుబాటు ధర కరువై జామాయిల్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గత రెండేళ్ళుగా రైతులు జామాయిల్ సాగు తగ్గిస్తున్నారు. తోటలను నరికించి తిరిగి ఇతర పంటలు సాగుకు సిద్ధమవుతున్నారు. గత ఏడాది టన్ను రూ 2 వేలు ధర ఉండగా, నాలుగు నెలలుగా ముడి కర్ర టన్నుకు రూ. 11 వందలు, వాసం కర్ర రూ.18 వందలకు తగ్గిపోయింది. సంప్రదాయ పంటలు గిట్టుబాటు ధర ఇవ్వకపోవడంతో జామాయిల్ సాగుపై చాలామంది రైతులు మొగ్గు చూపినా ఫలితం లేకపోయింది. వాటికి మార్కెట్ లేక రైతులు డీలా పడ్డారు. గత దశాబ్దం నుంచి కనిగిరి ప్రాంతంలో జామాయిల్ సాగు విస్తరించింది. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే సత్తా జామాయిల్‌కు ఉండడంతో చాలా మంది రైతులు దాని సాగుపై మొగ్గు చూపారు. కనిగిరి ప్రాంతంలో సుమారు 30 వేల ఎకరాల్లో వాటిని సాగు చేస్తున్నట్టు అంచనా. ఒక్కప్పుడు ఇసుక ప్రాంతాలైన హనుమంతునిపాడు మండలంలోనే వాటిని సాగు చేసేవారు. కనిగిరి, పీసీపల్లి, పామూరు, సీఎస్‌పురం, వెలిగండ్ల మండలాల్లో నేడు జామాయిల్‌ను సాగు చేస్తున్నారు. నీటి తడులు,పెట్టుబడులు పెద్దగా లేకపోవడంతో రైతులు దానిపై శ్రద్ధ చూపిస్తున్నారు. ధరలేకపోవడంతో జామాయిల్ తోటలు తొలగించి మినుము, పెసర, సజ్జ వంటి వాటిని సాగు చేస్తున్నారు.

పడిపోయిన ఘుడికర్ర ధర

జామాయిల్ ముడి కర్ర టన్ను రూ 11 వందలకు దిగజారింది. వాసం కర్ర టన్ను రూ18 వందలు ధర పలుకుతోంది. గత ఏడాది ఇదే సీజన్‌లో ఉన్న ధర ప్రస్తుతం లభించడం లేదు. జామాయిల్ ధరలు ఈ ఏడాది నుంచి పెరగాల్సి వుండగా మార్చి నుంచి మార్కెట్ క్రమేపి తగ్గటం ప్రారంభమైంది. కాగా, కొండారెడ్డిపల్లి, హాజీపురం,వేములపాడు,గాయంవారిపల్లి, కూటాగుండ్ల,హెచ్‌ఎంపాడు కోటతిప్పల, రశీదుపురం, తదితర గ్రామాల్లో జామాయిల్ కోన్ను వందల ఎకరాల్లో సాగు చేశారు. వాసం కర్ర టన్ను రూ 25 వందలు ఉన్నా, వాటిరి కొట్టడానికే రైతు రూ 700ల వరకూ చెల్లించాల్సి వస్తోంది.

దళారుల బెడద : దళారుల జోక్యంతో జామాయిల్ ధరలు పెరడం లేదు. వారంతా కుమ్మక్కై ధరను దిగజారిస్తున్నారు. జామాయిల్ కాటాల వద్ద వారు కమీషన్ తీసుకొని భద్రాచలం పేపరు మిల్లుకు తరలిస్తున్నారు. ప్రస్తుతం పెట్టుబడులు కూడా రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరా జామాయిల్ సాగుకు రైతులు రూ.20 వేలు వెచ్చిస్తున్నారు.

గిట్టుబాటు కరువు

రేణిమడుగు వెంకటేశ్వర్లు, కొండారెడ్డిపల్లి



జామాయిల్ సాగుకు గిట్టుబాటు ధర లభించడం లేదు. జామాయిల్ ముడి కర్ర టన్ను రూ. 1100లు ఉండగా, వాసం కర్ర టన్ను రూ. 1800లు మాత్రమే పలుకుతోంది. రోజురోజుకు ధరలు దిగజారుతున్నాయి. పెట్టుబడులకు వడ్డీలు కూడా రావటం లేదు. వేరేదారి లేక జాయిల్ తోటలను నరికి ఇతర పంటలను సాగుచేస్తున్నాం.

ప్రభుత్వమే ధర కల్పించాలి

- జె. కొండమరాజు, కొటతిప్పల



జామాయిల్ పంటకు ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించాలి. రెండేళ్ళుగా ధరలు లేక జామాయిల్ సాగు తగ్గిపోతుంది. జామాయిల్ స్థానంలో మినుము, ఆలసంద సాగుచేస్తున్నాం. ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వకపోతే జాయాయిల్ సాగు నిలిచిపోయే ప్రమాదం ఉంది.

ఏనీ టైమ్ మూతే..



మూసివున్న ఎస్‌బీఐ ఏటీఎం

పామూరు : మండలంలోని కొన్ని బ్యాంకుల ఏటీఎంలు నిరంతరం మూతపడుతునే ఉన్నాయి. ఒకవేళ తెరిచినా నో సర్వీస్సు బోర్డులు దర్శనం ఇస్తున్నాయి. పామూరులో స్టేట్ బ్యాంకు, ఆంధ్రా, సిండికేట్, ఇండియా బ్యాంకులతోపాటు బొట్లగూడూరులో ఇండియన్ బ్యాంకు శాఖల ఏటీఎంలు ఉన్నాయి. నగదు అవసరాల కోసం ఏటీఎం వద్దకు వెళ్తే నిరాశతో వెను తిరిగాల్సి వస్తోందని ఖాతాదారులు వాపోతున్నారు. పామూరు స్టేట్ బ్యాంకుకు సంబంధించి మూడు ఏటీఎంలు, ఆంధ్రాబ్యాంకు, సిండికేట్, ఇండియా 1 బ్యాంకులకు సంబంధించి ఒక్కొక్క ఏటీఎంలు పట్టణంలోని పలు కూడలి ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఆంధ్రాబ్యాంకు చెందిన ఏటీఎం బ్యాంకు అవరణలోనే ఏర్పాటుచే శారు. ఒకవేళ బ్యాంకుకు సెలవు వస్తే ఏటీఎం కూడా మూసివేస్తారు. బ్యాంకు వర్కింంగ్ టైమ్‌లోనే ఆ ఏటీఎం పనిచేస్తుండడంతో ఖాతాదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పెద్ద నోట్లు రద్దు అయ్యి 10 నెలలు గడుస్తున్నా, నేటికీ నగదు కష్టాలు తీరడం లేదని పలువురు ధ్వజమెత్తుతున్నారు. వరుసగా నాలుగురోజులపాటు బ్యాంకులకు సెలవు రావడం, ఏటీఎంలు సరిగ్గా పనిచేయకపోవడంతో బ్యాంకు ఖాతాదారుల పరిస్థితి వర్ణాణాతీతంగా మారింది. 12న రెండో శనివారం, 13న ఆదివారం, 14న కృష్ణాష్టమి, 15న స్వాతంత్ర్య దినోత్సవం కావటంతో బ్యాంకులకు సెలవులు ప్రకటించారు. పెళ్ళిళ్ళ సీజన్ కావడంతో పలు గ్రామాల నుంచి వచ్చి ప్రజలు నగదు కోసం నానా తంటాలు పడుతున్నారు. ఏటీఎం కేంద్రాల్లో నో సర్వీస్సు బోర్డును చూసి నిరాశ చెందారు.

ఒక్కటీ పనిచేయడం లేదు

బీవీ భోజయ్యాచారి, బంగారం వ్యాపారి, పామూరు.

పామూరులో ఏడు ఏటీఎంలు ఉన్నప్పటికీ, ఒక్కదాంట్లో కూడా నగదు లేదు. దీంతో ఇబ్బందులు ఎదు ర్కోవలసి వచ్చింది. అత్యవసర సమయంలో నగదు అందకపోవడంతో సామాన్యులు విలవిల్లాడిపోవలసి వస్తోంది. నగదు లేకపోతే వ్యాపారాలు కూడా మందగించే అవకాశం ఉంది.

ఖాతాదారులకు ఇబ్బందులు

ఉసా మధుసూదన్‌రావు, కొబ్బరి బొండాల వ్యాపారి, పామూరు

ఏటీఎంల్లో నగదు లేకపోవడంతో ఖాతాదారులు ఇబ్బందులు పడున్నారు. పెద్దనోట్లు రద్దయి పదినెలలు గడుస్తున్నా, సామాన్యులకు ఇంకా నగదు కష్టాలు తీరలేదు. ఏటీఎంల్లో నగదు నిల్వలు లేకపోవడంతో సామాన్యులు ఇక్కట్లు పడుతున్నారు.

తృతీయ రాజకీయ శక్తికి సన్నాహాలు

పామూరు : ఎన్నికల హామీలను విస్మరించిన బీజేపీ రహస్య అజెండాలను అమలుచేసి ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎంఎల్ నారాయణ చెప్పారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో తమ పార్టీ పోరాడుతుందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా తమ పార్టీ తృతీయ రాజకీయ శక్తి ఏర్పటుకు సన్నద్ధమవుతున్నట్టు తెలిపారు. స్థానిక జీవైఆర్ భవనంలో మండల సమితి సమావేశం శనివారం పీ. రఘునాధరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతాంగానికి ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నంద్యాల ఉప ఎన్నికలపైనే దృష్టిసారించిందని ఎద్దేవా చేశారు. అక్కడ గెలవడానికి తాపత్రయం పడుతున్న మంత్రులు రైతు సమస్యలపై దృష్టిసారించడం లేదన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు ఎస్డీ మౌలాలి, కార్యదర్శి నీరుకట్టు నాయబ్‌రసూల్, బీ లక్ష్మిరెడ్డి, వజ్రాల సుబ్బారావు, షేక్ మాబుసాహెబ్, ఇర్రి వెంకటరెడ్డి, షేక్ సత్తార్, ఎం. నాగార్జున, పీ. చెన్నయ్య, పీ అబ్బిశెట్టి,కె.చెన్నయ్య,షేక్ నాగూర్, రమణారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ నారాయణ

ఆంధ్రజ్యోతి

కనిగిరి

5

ప్రకాశం • ఆదివారం 13 ఆగస్టు 2017

కనిగిరి | హనుమంతునిపాడు | వెలిగండ్ల | సీఎస్‌పురం | పామూరు | పీసీపల్లి

ఘనంగా అంకాలమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

సీఎస్‌పురం(పామూరు) తుమ్మగుంటలో అంకాలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం జలదిస్థానం, ప్రత్యేక పూజలు, సాయంత్రం పూట అమ్మవారి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఆదివారం అన్నదానం చేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్థులు నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు.



కూరగాయల మార్కెట్ ఏర్పాటు కలేనా?



నేలపై కూర్చొని ఆకుకూరలు విక్రయిస్తున్న వ్యాపారులు

కార్యరూపం దాల్చని ప్రతిపాదనలు

కనిగిరి : కనిగిరిలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు కలగానే మిగిలింది. అయినప్పటికీ, మున్సిపాలిటీ కొత్తపాలక వర్గం స్పందించడం లేదు.గార్లపేట బస్టాండులోని పార్కు స్థలంలో మార్కెట్ ఏర్పాటు చేయాలని గత ఒకటిన్నర దశాబ్దాకాలం కిందట ప్రతిపాదించినా అమలుకు నోచుకోలేదు. పట్టణంలో ప్రస్తుతం బొడ్డుచావడి వద్ద ఉన్న కూరగాయల మార్కెట్ ప్రజలకు ఇబ్బందిగా తయారైంది. రోడ్డు మార్జ న్‌లో చాపలు వేసుకొని వాటికింద కూరగాయాల విక్రయాలు సాగిస్తున్నారు. అసలే ఇరుకు ప్రాంతం... ఆపై ట్రాఫిక్ సమస్య నెలకొనడంతో వ్యాపారులు మరెన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రద్దీగా ఉండే బొడ్డుచావడి ప్రాంతానికి వెళ్ళి కూరగాయాలు కొనుగోలు చేయడం ప్రజలకు సమస్యగా తయారైంది. ఆక్రమణలతో కుచించుకు పోయిన ఆ రోడ్డుపై ప్రయాణం ప్రాణ సంకటంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. గతంలో గార్లపేట బస్టాండులోని శిథిలావస్థకు చెందిన పార్కు స్థలాన్ని కూరగాయల మార్కెట్‌కు కేటాయిస్తూ పూర్వపు పంచాయతీ చేసిన తీర్మానం అమలుకు నోచుకోలేదు. పార్కులో మార్కెట్ ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్య వంతంగా ఉంటుందని, కొత్తపా లక వర్గం ఆ దిశగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఇరుకు స్థలంలో మార్కెట్

చింతం శ్రీనువాసులు, కౌన్సిలర్, కనిగిరి



పట్టణంలో బోడ్డుచావిడి వద్ద ఉన్న కూరగాయల మార్కెట్ ఇరుకు స్థలంలో ఏర్పాటు కావడంతో పలు సమస్యలు ఏర్పడుతున్నాయి. గార్లపేట రోడ్డులోని పార్క్‌వద్ద కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది. పార్కుస్థలంలో పక్కాభవనాలు ఏర్పాటు చేసి కూరగాయల మార్కెట్‌ను నిర్మించాల్సి వుంది.

భవనాలు నిర్మించేందుకు చర్యలు

కేవీ పద్మావతి, నగర పంచాయతీ కమిషనర్, కనిగిరి



ప్రస్తుతం ఇరుకు స్థలంలో కూరగాయల మార్కెట్ నిర్వహించడంతో పలు సమస్యలు ఏర్పడుతున్నాయి. బోడ్డుచావిడి వద్ద తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. గార్లపేట రోడ్డులోని పార్కుస్థలంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటుచేయాలని గతంలోనే పాలకవర్గం నిర్ణయించింది. కూరగాయల మార్కెట్‌కు పక్కాభవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం.



అధ్వానంగా ఆయుర్వేద వైద్యశాల

కంభాలదిన్నె ఆయుర్వేద వైద్యశాలకు సిబ్బంది కొరత

పామూరు : కంభాలదిన్నెలో ఐదు దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన ఆయుర్వేద వైద్యశాలకు సిబ్బంది కొరత పట్టిపీడిస్తోంది. డాక్టర్ లేకపోవటంతో విలువైన మందులు నిరుపయోగంగా మారుతున్నాయి. కంభాలదిన్నె ఆయుర్వేద వైద్యశాలను ఏర్పాటు చేసిన అధికారులు పూర్తిస్థాయిలో డాక్టర్లను నియమించలేదు. సుమారు ఐదేళ్ల కిందట ప్రభుత్వ వైద్యాధికారిగా డాక్టర్ గద్దే ఏడుకొండలను నియమించారు. రోజుకు 70 నుంచి 100 మంది రోగులు వచ్చి మందులు తీసుకెళ్ళేవారు. అక్కడి వైద్యశాల పురాతనది కావడంతో శిథిలావస్థకు చేరుకుంది. వర్షం వస్తే వైద్యశాలలోని గదులన్నీ తడిసిపోతున్నాయి. మందులు పాడవ్వడమే కాకుండా గదులన్నీ కారిపోతున్నాయి. డాక్టర్ ఏడుకొండలు సీఎస్‌పురం మండలం అరివేములకు బదిలీ కావడంతో ఇక్కడ వైద్యసేవలు స్తంభించిపోయాయి. దాంతో కాంపౌండరే రోగులకు దిక్కయ్యారు. ఆరివేముల డాక్టర్ ఏడుకొండలను కంభాలదిన్నెలో వారానికి రెండు రోజులపాటు వైద్యసేవలు అందిస్తున్నారు. రోగులకు కనీస సదుపాయలు లోపించాయి. పర్యవేక్షించే నాథుడే లేకపోవడంతో మూగ జీవాలు ఆస్పత్రి పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నాయి. ఇప్పటికైనా కంభాలదిన్నె ఆయుర్వేద వైద్యశాలకు పూర్తిస్థాయి వైద్యుడిని నియమించాలని పలువురు కోరుతున్నారు.

చెక్కు చెదరని భవనం

మోపాడు రిజర్వాయర్ అతిథి గృహానికి 120 ఏళ్లు

పామూరు : పామూరు మండలం మోపాడు రిజర్వాయర్ వద్ద బ్రిటీష్ పాలకులు నిర్మించిన అతిథి భవనానికి 120 ఏళ్లు పూర్తయ్యాయి. తెల్లదొరలు అద్భుత కలా నైపుణ్యంతో నిర్మించిన ఆ భవనం నేటికి చెక్కుచెదర లేదు. మోపాడు రిజర్వాయర్ నిర్మాణ సమయంలో నాటి ఇంజనీరింగ్ అధికారులు విశ్రాంతి తీసుకునేందుకు 1906లో దానిని నిర్మించారు. భవన నిర్మాణంలో బర్మా టేకును ఉపయోగించారు. విశాలమైన డైనింగ్‌హాల్, అతిథి భవనంతోపాటు విశాలమైన మరుగుదొడ్డి, స్నానపు గదులు నిర్మించారు. వేసవిలో సైతం చల్లని వాతావరణం తలపించేలా భవనం ఏర్పాటైంది. ప్రస్తుతం ఇరిగేషన్ భవనాల్లో సంబంధిత అధికారులు ఎవరూ ఉండకపోవడంతో విలువైన బర్మా కలప, తదితర వస్తువులను అపరహణకు గురవుతున్నాయి. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి ఆ భవనాన్ని మరింత శోభాయమానంగా తీర్చిదిద్దాలని పలువురు కోరుతున్నారు.



బ్రిటిష్ హయాంలో నిర్మించిన భవనం

ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

మార్కాపురం వన్‌టౌన్: మండలంలోని రాయవరం అం గన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ రూరల్ సీడీపీవో షేక్ రమిజా భాను ఆధ్వర్యంలో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వే డుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన సంప్రదాయంలో పండుగలు, కొలుపులు, ఉత్సవాలు, జాతరలు ఒక భాగమని, వీటిని నిర్వహించడం ద్వారా ప్రజల్లో మంచి వాతావరణం ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ భారతీయ సంస్కృతి కాపాడి, ముందు తరాల వారికి అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. తొలుత చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో చేసి న నృత్యాలు, ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. ఉట్టి కొట్టే కార్యక్రమం సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. కార్య క్రమంలో సూపర్‌వైజర్ ఎం.అన్నపూర్ణపాల్గొన్నారు.



భూమి పూజలో బ్రాహ్మణ సంఘ నాయకులు

బ్రాహ్మణ భవన్‌కు భూమి పూజ

కనిగిరి టౌన్ : స్థానిక కోనుపూడి నరసింహారావు, అన్నపూర్ణమ్మ కల్యాణ మండపంలో బ్రాహ్మణ భవన్ నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో తాలుకా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పీ సత్యగోపాల్ దంపతులు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బ్రాహ్మణ భవనం ఏర్పాటైతే బ్రాహ్మణుల సమస్యలపై చర్చించేందుకు, సమావేశాలు ఏర్పాటు చేసేందుకు వీలుంటుందన్నారు. ఈ భవన నిర్మాణానికి అందరూ సహకరించాలని సత్యగోపాల్ కోరారు. కార్యక్రమంలో హనుమంతునిపాడు జెడ్పీటీసీ సభ్యుడు పల్లాల నారపరెడ్డి, ఏఎంసీ వైస్ ఛైర్మన్ ఐవీ నారాయణ, వైసీపీ నాయకులు ఐటీసీ శ్రీనివాసులు, బ్రాహ్మణ సంఘం కార్యదర్శి అరుణ ప్రసాద్, ఎంవీ భాస్కర్, బీ మల్లికార్జున, మాచవరపు బాలసుబ్రహ్మణ్యం, చీమలమర్రి ప్రసాద్‌రావు, నూకరాజు రాధాకృష్ణమూర్తి, చక్కిలం మురళి, సురభి కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్‌ఎఫ్ వార్షికోత్సవం



జెండాను ఆవిష్కరిస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

కనిగిరి టౌన్ : ఏఐఎస్‌ఎఫ్ వార్షికోత్సవ వేడుకలు ఎంఎన్‌ఎం డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జెండాను యూనియన్ నాయకులు జీపీ రామారావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్ర్య పోరాటంలో ఏఐఎస్‌ఎఫ్ కీలక పాత్ర పోషించిందన్నారు. ఏఐఎస్‌ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి గులాం హాసన్ మాట్లాడుతూ ఎల్‌కెజీ నుంచి పీజీ వరకు ప్రభుత్వమే ఉచిత విద్యను అందించాలని కోరారు. కామన్ విద్యా విధానాన్ని అమలు చేయాలని, కేంద్ర బడ్జెట్‌లో 10శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 30శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బండి అశోక్, సురేంద్ర, విజయ్ కుమార్, నరేంద్ర, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పట్టడంలేదు

ఒంగోలు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నంద్యాలలో జరుగుతు న్న ఉప ఎన్నికలపై దృష్టి పెట్టడం తప్ప వి ద్యారంగ సమస్యలు పట్టడంలేదని పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రామకృష్ణ ధ్వజమెత్తారు. స్థానిక పీడీఎస్‌యూ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని నా లెడ్జి హబ్‌గా మారుస్తానంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మరో వైపు రాష్ట్రంలో ప్రభు త్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలను మూసి వేసేందుకు కుట్రపూరితంగా 14,29 జీవోలను తెచ్చారన్నారు. అమరావతి రాజధా ని పేరిట ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించిన భూమిలో ఒక ఎకరం కూడా ప్రభుత్వ విద్యా సంస్థకు కేటాయించకపోవడం దారుణ మన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం

ఇంకొల్లు : మండలంలోని దుద్దుకూరు గ్రామంలో శ్రీమాతాగోవిందాంబ సమేత శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠామహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. అయినాల నాగేశ్వరరావు ఆచారి సిద్ధాంతి ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రాలతో వేలమంది భక్తుల మధ్య శ్రీవిఘ్నేశ్వరస్వామి, ఈశ్వరీదేవి, సిద్దయ్యస్వామి, వేంకటేశ్వరస్వామి పాదాలను ప్రతిష్ఠించారు. 7వేల మంది భక్తులకు దేవస్థానకమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ చేశారు.


వర్షంతో గుంతలలోనిలిచిన నీరు


రోడ్డుపై పడిన గుంతలు

అధ్వానస్థితిలో ఐకే రోడ్డు

చినగంజాం : ఇంకొల్లు - కడవకుదురు రోడ్డు (ఐకె రోడ్)అధ్వానస్థితికి చేరింది. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనచోదకులకు నరకం కనిపిస్తున్నది. రోడ్డంతా గుంతలమయం కావడం, వర్షాలకు ఆ గుంతలలో నీరు చేరటం వలన నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇంకొల్లు నుంచి కడవకుదురు వరకు 13కిలోమీటర్లు దూరం ఉంది. 10 కిలోమీటర్లు పరిధిలో రోడ్డు అంతా అస్తవ్యస్తంగా ఉంది. ఆ రోడ్డున భారీ వాహనాలు రానప్పటికి ఇసుక ట్రాక్టర్లు, లారీలు, ద్విచక్రవాహనాలు, ఆటోలు అధికంగా తిరుగుతాయి. గుంతలో వర్షాలకు నీరు ఉండటం వలన నీళ్ళల్లో ట్రాక్టర్లు వెళ్లి గుంతలు మరింత పెద్దవి అయ్యాయి. రాళ్ళు లేచి తారు రోడ్డు రాళ్ళ రోడ్డుగా మారిపోయింది. ఇంకొల్లు - కడవకుదురు రోడ్డులో ప్రయాణించే చింతగుంపల్లి, గొనసపూడి, తిమ్మసముద్రం, సంతరావూరు తదితర గ్రామాలకు చెందిన ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఇబ్బంది లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ట్రాక్టరు నడపాలంటే అవస్థలు



మన్నేపల్లి ప్రసాద్, కడవకుదురు

ఐకె రోడ్డులో ట్రాక్టరు నడపాలంటే భగవంతుడు కనిపిస్తున్నాడు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియక అరచేతిలో ప్రాణాన్ని పెట్టుకుని వాహనాలు నడుపుతున్నాం. ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని త్వరితగతిన రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

గుంతలను పూడ్చాలి



కేశన బాలయ్య, కడవకుదురు

కడవకుదురు గ్రామంలోని ఇంకొల్లు - కడవకుదురు రోడ్డులో చెరువులను తలపించే విధంగా వర్షం నీరు ఉంది. గుంతలను పూడ్చి నీరుబయటకు వెళ్లే మార్గంలేదు. గుంతలలో నీరు నిలిచి ఆ దుర్గంధం పీల్చలేక ఇబ్బందులు పడుతున్నాం. దోమలకు కూడా అవాసకేంద్రాలుగా నిలిచాయి. వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలి.



మాట్లాడుతున్న ఈదర హరిబాబు

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్య

జడ్పీ చైర్మన్ ఈదర

ఇంకొల్లు : 2020 నాటికి ప్రతి ప్రభుత్వ జిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో విద్యను అం దించటం తమ ముందున్న లక్ష్యమని జిల్లాపరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు అన్నారు. శనివారం మండలంలోని ఇడుపులపాడు విద్యాపరిషత్‌ఉన్నత పాఠశాలలో ప్రవాసాంధ్రుల సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతుల ప్రారంభంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో సుమారు 300జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉండగా జడ్పీ నిధుల కింద పాఠశాలల అభివృద్ధి కోసం ఇప్పటి వరకు రూ.35కోట్లు వెచ్చించామన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ గురించి అడిగిన ప్రశ్నకు ఏ ఒక్క విద్యార్థి సమాధానం చెప్పకపోవడంతో ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వడ్డె కాలనీలోని అసంపూర్తిగా ని ర్మాణం ఆగిన కమ్యూనిటీ భవనాన్ని పరిశీలించారు. పాఠశాల హెచ్ఎం పిడపర్తి పేరిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో జడ్పీటీసీ సభ్యుడు గుంజి వెంకట్రావు, ఎంపీపీ షేక్ మెహర్‌తాజ్, గ్రామసర్పంచ్ అంబటి పార్వతమ్మ, టీజీఎంఎస్ సభ్యులు పాలిబోయిన కిరణ్, బండారు రత్నకిషోర్, పేర్ని బాపయ్య, గోరంట్ల అచ్చయ్యచౌదరి, షేక్ రసూల్, ఈదర శ్రీనివాసరావు, రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


దక్షిణం వైపు ఉన్న చెక్ డ్యామ్ నుంచి బయటకు వెళ్తున్న వర్షపునీరు

చెక్ డ్యామ్‌కు గండి

మార్టూరు: వారం రోజుల నుంచి మండలంలో అడపా దడపా వాన జల్లులు కురుస్తున్నాయి. ఎగువన కురిసిన వర్షానికి 5 చెక్ డ్యామ్‌లలో నీళ్ల చేరాయి. మార్టూరు నుంచి గన్నవరం వైపు వెళ్లే మార్టూరు వాగుకు దక్షిణాన ఉన్న 3 చెక్ డ్యామ్‌లు, ఉత్తరాన ఉన్న 2 చెక్‌డ్యామ్‌లలో నీళ్లు చేరాయి. నీళ్ల లేక ఎండిపోయిన మార్టూరు వాగులో వర్షపు నీరు చేరింది. వాగుపై ఉన్న బ్రిడ్జికి దక్షిణం వైపు ఉన్న చెక్ డ్యామ్ కు గండి పడటంతో నీళ్లు బయటకు వెళ్లి పోతున్నాయి. వాస్తవంగా ఇంతకు ముందే ఈ చెక్ డ్యామ్‌కు గండి పడింది. కాని దానిని పూడ్చడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు అశ్రద్ధ చేశారు. దీని పరిధిలో గల రైతులు కూడా పట్టించుకోలేదు. దీంతో చెక్ డ్యామ్ వర్షపు నీళ్లతో కళకళలాడుతున్నప్పటికి గండి నుండి నీళ్ల బయటకు వెళ్లిపోతున్నాయి. చెక్ డ్యామ్‌లోకి నీళ్ల చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాని కళ్లముందే చెక్ డ్యామ్ నుండి గండి ద్వారా నీళ్ల బయటకు వెళ్లిపోవడంతో రైతులు చూస్తు ఊరుకోవడం తప్ప ఏమి చేయలేని పరిస్థితులలో ఉన్నారు.

పర్చూరు చెరువుకు జలకళ

భారీగా చేరిన నీరు

పర్చూరు: పర్చూరులో ఉన్న రెండు మంచినీటి చెరువులు అడుగంటంతో ప్రజలు నీటి కోసం నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈచెరువులను వాగుద్వారా నింపుకోనే విధంగా సౌకర్యం ఉంది. అయితే వర్షాలు లేకపోవటంతో వాగుల్లో చుక్కనీరు కూడా అందుబాటులో లేనిపరిస్థితి. దీంతో కారంచేడు కొమ్మమూరు కాలువ నుంచి నీటిని పైప్ లైన్ ద్వారా చెరువుకు నింపే విధంగా అధికారులు చర్యలు చేపట్టినప్పటికీ ఫలించక పోవటంతో ఉన్న కొద్దిపాటి నీటిని మూడు రోజులకు ఒక సారి పంచా సరఫరా చేస్తు న్నారు. ఈతరుణంలో వరుణుడు కరుణించి రెండు రోజుల పాటు భారీగా వర్షాలు కురవటంతో పర్చూరు వాగులకు భారీగా నీరు చేరింది. దీంతో స్థానిక పంచాయతీ అధికారులు వాగు సమీపంలో భారీ మోటార్లను ఏర్పాటు చేసి నీటిని చెరువులకు మళ్లించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. దీంతో ఉన్న రెండు చెరువులకు పూర్తిస్థాయిలో నీరు చేరటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చెరువుల్లో చేరిన నీటితో మరో ఆరు నెలల వరకు నీటి ఎద్దడి ఉండదని కార్యదర్శి కొసనా సత్యన్నారాయణ తెలిపారు.


వర్షపు నీరు చేరికతో కళకళలాడుతున్న పర్చూరు చెరువు

దేవరపల్లిలో తవ్విన చెరువుల పూడ్చే పనులు ప్రారంభం

పర్చూరు: ఇటీవల పర్చూరు మండలం దేవరపల్లిలో వివాదానికి కారణమైన తవ్విన చెరువు ప్రాంతాన్ని శనివారం అధికారులు పూడ్చే పనులను ప్రారంభించారు. పలు ఎక్స్‌కవేటర్‌ల సహాయంతో త్వరిత గతిన పూడ్చేందుకు అధికారుల పర్యవేక్షణలో పనులు శరవేగంగా సాగుతున్నాయి. చెరువును పూడ్చే విషయంలో గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు ఇంకొల్లు సర్కిల్ పరిధిలో పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు.


చెరువును పూడుస్తున్న ఎక్స్‌కవేటర్

ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

విద్యార్థులు,తల్లిదండ్రుల సమావేశంలో బి.ఎ.ఆర్.టి.ఎల్. యాజమాన్యం వెల్లడి

పర్చూరు: పర్చూరులోని బి.ఎ.ఆర్., టి.ఎ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి గుర్తింపు లేకుండా అనధికారికంగా నిర్వహిస్తున్న ఆక్స్‌ఫర్డ్ జూనియర్ కళాశాలను ఇటీవల తనిఖీచేసిన ఆర్.ఐ.వో మనోహరబాబు కళాశాలలో విద్యార్థులను చేర్పించవద్దని, అనుమతులు లేవని, సంబంధిత యాజమాన్యంపై చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు స్థానికంగా ఉన్న ఎయిడెడ్ జూనియర్ కళాశాల ద్వారా అవకాశం కల్పించే విధంగా ఆదేశించారు. ఈనేపథ్యంలో విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళన నేపథ్యంలో స్పందించిన ఎయిడెడ్ కళాశాల ప్రతినిధులు శనివారం ఆక్స్‌ఫర్డ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. యాజమాన్య ప్రతినిధి భవనం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ మాదిరాజు రామ్మోహన్‌రావు సారథ్యంలో చర్యలు చేపడతామన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రత్నకుమారి, ప్రాంతీయ విద్యాభివృద్ధి సంఘం ప్రతినిధులు క్రిష్ణంశెట్టి అజేయ్‌బాబు, పాబోలు ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి మనగుడి కార్యక్రమాలు

చినగంజాం : మండలంలోని పెదగంజాం భావనారాయణస్వామి ఆలయంలో శనివారం నుంచి సోమవారం వరకు మనగుడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల సమరసతఫౌండేషన్ కన్వీనర్ దండుప్రోలు శ్రీనివాసరావు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో సమరసతఫౌండేషన్ ఆధ్వర్యంలో మనగుడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భావనారాయణస్వామి ఆలయంలో శుక్రవారం మనగుడి కార్యక్రమంలో భాగంగా ఆలయశుద్ధి కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. 13వ తేదీ నగరసంకీర్తన, 14న గోపూజ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.


సుదర్శన నారసింహా విగ్రహాలతో నగరోత్సవం

ఘనంగా నూతన విగ్రహాల నగరోత్సవం

చినగంజాం : స్థానిక భావనారాయణస్వామి దేవస్థాన నూతన ఉత్సవమూర్తుల నగరోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. మహాకుంభాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకుని నూతన ఉత్సవమూర్తులు, సుదర్శన నారసింహ విగ్రహాలను ట్రాక్టరుపై అలంకరించి చినగంజాం, సోపిరాల గ్రామాలలోని పుర వీధుల్లో నగరోత్సవం నిర్వహించారు. ఉదయం వేద పండితులచే అగ్ని ప్రతిష్ఠాపన,పంచగవ్యాధివాసము, క్షీరాధివాసము, జలాధివాసము, శయనాధివాసము, పుష్పాధివాసము, సంతానగోపాల హోమం తదితర కార్యక్రమాలు జరిపారు.

టిప్పర్ కింద పడి వ్యక్తి మృతి

మార్టూరు: స్థానిక కొణిదెన రోడ్డులో క్వారీ కుంటల ఎదురుగా టిప్పర్ కింద పడి చావలి భాస్కరరావు(62) మృతి చెందాడు. స్థానిక అంబేద్కర్ కాలనీకి చెందిన భాస్కరరావు రోడ్డు పక్కన నడుచుకుంటూ వస్తుండగా పక్కనే వస్తున్న టిప్పర్ కింద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఆయనను మార్టూరు ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించినప్పటికి ఫలితం లేకుండా పోయింది. టిప్పర్ గుంటూరు జిల్లాకు చెందినదిగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

ఉప్పుగుండూరు అభివృద్ధికి చేయూత

జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు
పార్కు ప్రహరీకి భూమి పూజ

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు) : ఉప్పుగుండూరు గ్రామ అభివృద్ధికి చేయూతనిస్తామని జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు చెప్పారు. అవసరమైన మౌలిక సదుపాయల కల్పనకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో రూ. 10లక్షలో చేపట్టిన పార్క్ ప్రహరీగోడ నిర్మాణానికి శనివారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జడ్పీ నిధులతోపాటు, గ్రామస్థుల సహకారంతో పార్కును అభివృద్ధి చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఒమ్మెవరం రహదారిని అభివృద్ధి చేయాలని గ్రామస్థులు జడ్పీ చైర్మన్‌కు వినతి పత్రం అందజేశారు. పార్కుసమీపంలో ధనియాల కలర్ మిల్లులు వలన కాలుష్యం ఏర్పడుతుందని వాటిని వేరే ప్రాంతానికి తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముప్పవరపు వీరయ్యచౌదరి, జడ్పీటీసీ సభ్యురాలు షేక్ ఇమాంబీ, గ్రామసర్పంచ్ ఎం. పెద్దబ్బాయి, ఎంపీటీసీ సభ్యుడు కొప్పర్తి సుబ్బారావు, ఉపసర్పంచ్ మక్కెన బాబు, టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ ఖాజావలి, పార్కు అభివృద్ధి కమిటీ సభ్యులు మున్నంగి వెంకటరావు, తాతినేని జగన్‌మోహనరావు, కనగాల శ్రీను, కె.సెల్వం, కొంజేటి వెంకట సురేష్ బాబు, గుమ్మడి వెంకటేశ్వర్లు, గోగినేని ఆంజనేయులు, జన్మభూమి కమిటీ సభ్యులు బెల్లం వెంకటేశ్వర్లు, పాలపర్తి ప్రసాద్, బాబు, కిరణ్ పాల్గొన్నారు.



పార్కు ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న జడ్పీ చైర్మన్ హరిబాబు



మందులు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుబ్బారెడ్డి

రోగులకు ఉచితంగా మందుల పంపిణీ

చీమకుర్తి: బీవీఎస్ఆర్ ట్రస్టు ద్వారా నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో గుర్తించిన 345 మంది శంకర నేత్రాలయం వారి సహకారంతో శస్త్ర చికిత్సలు చేయించారు. వారందరికీ శనివారం స్థానిక బీవీఎస్ఆర్ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి మందులు పంపిణీ చేశారు.

అమ్మనబ్రోలు చెరువుకు గుండ్లకమ్మ నీరు

అమ్మనబ్రోలు (నాగులుప్పలపాడు): గుండ్లకమ్మ నది నీటితో అమ్మనబ్రోలు చెరువును నింపే కార్యక్రమం శనివారం నుంచి మొదలైంది. ఇందుకోసం నదికి అడ్డంగా ఇసుక బస్తాలు వేశారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు ఈ ఏర్పాట్లు చేసినట్లు ఎంపీపీ వీరయ్య చౌదరి తెలిపారు.

ఊరూరా అంబేడ్కర్ విగ్రహాలు ప్రతిష్ఠించాలి

నాగులుప్పలపాడు : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహాలను ఊరూరా ప్రతిష్ఠించాలని కంచర్ల పున్నమ్మ ట్రస్టు చైర్మన్, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి కంచర్ల హరి ప్రసాద్ అభిప్రాయపడ్డారు. శనివారం నాగులుప్పలపాడు ఎస్సీ కాలనీలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో చేబ్రోలు సృజనరాజ్, చప్పిడి కోటేశ్వరరావు, చేకూరుపాడు స్పంచ్ చిన్నయ్య, పెరికల ఆనందరాజు, పసుమర్తి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



క్వారీయింగ్‌ను పరిశీలిస్తున్న గనుల అధికారులు

ముగిసిన భద్రతా వారోత్సవాలు

చీమకుర్తి: గనుల భద్రతా వారోత్సవాలు శనివారంతో ముగిశాయి. జిల్లావ్యాప్తంగా ఉన్న 80కి పైగా క్వారీలను ఏడు బృందాలు తనిఖీ చేశాయి. అక్కడ భద్రతా చర్యలను పరిశీలించాయి. చివరి రోజైన శనివారం కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కె.కె.హెచ్.ఎం. శ్యామ్‌సుందర్ రామతీర్థం పరిసరాల్లో గెలాక్సీ క్వారీలను పరిశీలించారు. అక్కడి వసతులను అడిగి తెలుసుకున్నారు. పల్లవ, రాసన్, షాహిద్, మీనన్, ఆర్ఆర్, ఎంజీఎం, జమ్, స్వాతి గ్రానైట్ క్వారీల్లో పర్యేక్షణ బృందాలు తనిఖీ నిర్వహించాయి. భదతా వారోత్సవాల కమిటీ ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్‌రెడ్డి, అజిమ్, మైన్స్ మేనేజర్లు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు సక్రమంగా చెల్లించాలి

చీమకుర్తి : క్వారీల్లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలను యజమానులు సక్రమంగా చెల్లించాలని కేంద్ర కార్మిక కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ ఆవులగోవర్దన్ సూచించారు. శనివారం ఆయన చీమకుర్తి సమీపంలోని క్వారీల్లో పర్యటించారు. కార్మికులతో మాట్లాడారు. అనంతరం రామతీర్థం వద్ద ఉన్న వీటీసీలో క్వారీ యాజమాన్య, కార్మికులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేఎంఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండా శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు జి.వి. కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి టెక్కం శ్రీనివాసరావు, ఎం. బాబూరావు, చలువాది బదరీనారాయణ, అజిమ్, భాస్కర్‌రెడ్డి, నాగార్జున, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బండ్లమూడి విద్యార్థుల ప్రతిభ

చీమకుర్తి : జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మండల పరిధిలోని బండ్లమూడి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు.. పాఠశాల విద్యార్థి డి. సునీల్‌కుమార్, లాంగ్‌జంప్‌లో ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వెంకటలక్ష్మి 100 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం పొందారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులతోపాటు, పీడీ శేషగిరిని ప్రధానోపాధ్యాయుడు రామలింగారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

20న యాదవుల సంస్కృతి సదస్సు

చీమకుర్తి : యాదవులు జీవిత చరిత్ర, సంస్కృతి పరిశీలనపై ఈనెల 20న చీరాలలో సదస్సు నిర్వహిస్తున్నట్లు యాదవ రచయితల సంఘం జిల్లా కన్వీనర్ పిన్నిక శ్రీనివాస్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ జె. తిరుమలరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. యాదవ రచయితలు, కళాకారులు, ప్రముఖులు హాజరై జయప్రదం చేయా లని కోరారు.

గ్రంథపాలకుడికి సన్మానం

సంతనూతలపాడు : గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక గ్రంథపాలకుడు జి. నిత్యకల్యాణరావుకు ఇంటిగ్రేటెడ్ మోడల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఘన సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దుంపా చెంచిరెడ్డి, సొసైటీ కార్యదర్శి కె. నరసింహారావు, ఆయుర్వేద డాక్టర్ కె. సుధారాణి, వైసీపీ నాయకుడు వద్ది శ్రీనివాసులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పని సరి

మద్దిపాడు : వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని మద్దిపాడు ఎస్సై రాజేష్ స్పష్టం చేశారు. నిబంధనలు పాటించి ఘర్షణలు చోటు చేసుకోకుండా చూసుకోవాల్సిన బాధ్యత కమిటీలదేనన్నారు. ఎక్కడైనా శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

వర్షంతో రైతుల్లో హర్షం

మద్దిపాడు : మండలంలో మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు రైతుల్లో ఆనందం నింపాయి. ఎండిపోతున్న పైర్లకు జీవం పోశాయి. అక్కడక్కడా నీటి వనరుల్లో జల కళ కన్పిస్తుండటం ఖరీఫ్ సాగుపై ఆశలు పెంచుతోంది.

ఉప్పుగుండూరులో జాబ్‌మేళా

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు) : మండలంలోని ఉప్పుగుండూరులో ఐటీసీ ఆధ్వర్యంలో శనివారం ఉద్యోగ మేళా నిర్వహించారు. 100 మంది నిరుద్యోగ, యువతీ యువకులు హాజరయ్యారు. 8 నుచి డిగ్రీ, ఆపైన చదివిన వారి సామర్థ్యాన్ని బట్టి వివిధ కంపెనీలకు ఎంపిక చేశారు.

మంత్రి శిద్దాకు మద్దిపాడు నేతల శుభాకాంక్షలు

మద్దిపాడురూరల్ : షష్ఠ్యబ్ది వేడుకలను పూర్తి చేసుకున్న మంత్రి శిద్దా రాఘవరావును శనివారం మద్దిపాడు మండల టీడీపీ నేతలు కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బి.ఎన్.విజయకుమార్, తెలుగు యువత మండల అధ్యక్షుడు పోతినేని శ్రీనివాసరావు, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు వడ్డెంపూడి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మొనపాటి రామకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి అక్కయ్య, తెలుగు రైతు అధ్యక్షుడు బోయపాటి వెంకయ్య, గడ్డం రవికుమార్ తదితరులు ఉన్నారు.



శిద్దాకు శుభాకాంక్షలు చెప్తున్న మద్దిపాడు నేతలు

పతంజలి ఉత్పత్తులను నిషేధించాలి

ఒంగోలు కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వానికి గురువైన రాందేవ్‌బాబా పతంజలి ఉత్పత్తులను నిషేధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీ హేతువాద సంఘం అధ్యక్షుడు నార్నే వెంకట సుబ్బయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టం కింద ఓ కార్యకర్త అడిగిన దానికి సమాధానంగా పతంజలి 82 రకాల ఉత్పత్తులలో సగానికి పైగా నాసిరకమేనని తేలిందని పేర్కొన్నారు. ఏడు రకాల వస్తువులను నేపాల్ దేశం నిషేధించిందని, అలాంటి వస్తువులను మనదేశంలో కూడా నిషేధించాలన్నారు.

బస్సును నిలిపివేసిన మోటారుసైక్లిస్టు

ఒంగోలు క్రైం: ఒంగోలు నుంచి కందుకూరు వెళుతున్న డబుల్ స్టాప్ బస్సు నగరంలోని నెల్లూరు బస్టాండ్‌లో రాజధాని హోటల్ వద్ద ఓ మోటారుసైకిలిస్టు బస్సుకు అడ్డుగా ఆపి నానా హైరానా చేశాడు. తాను ఆర్టీవో కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తుంటానని బస్సుడ్రైవర్‌తో వాగ్వివాదానికి దిగాడు. బస్సు వెళ్ళే సమయంలో మోటారుసైకిల్‌ను ఢీకొట్టిందని కానిస్టేబుల్‌గా చెప్పుకునే మోటారుసైకిలిస్టు ఆరోపణ. సుమారు 20 నిమిషాల పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. పరిసర ప్రాంతంలో ఉన్న వారు ఇరువురికి నచ్చచెప్పి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

62 మందికి ఫ్యాటీ లివర్ పరీక్షలు

ఒంగోలు నగరం: నగరంలోని 60 అడుగుల రోడ్డులో శనివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో 62 మంది రోగులకు ఉచితంగా ఫ్యాటీ లివ ర్ పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ డి.వెంకటేశ్వర్లు ఈ పరీక్షలు నిర్వహించారు. ప్రతి శనివారం ఆసుపత్రిలో నిర్వహించే ఫైబ్రో స్కాన్ పరీక్షలను కూడా నిర్వహించారు. దీర్ఘకాలిక లివర్ సంబంధిత వ్యాధులు గుర్తించేందుకు ఈ పరీక్షలు నిర్వహించారు. దీంతో పాటు 43 మంది రోగులకు హెపటైటిస్-బి, హెపటైటిస్-సి నిర్ధారణ పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించారు. ఇద్దరికి హెపైటిటిస్-బి పాజిటివ్ వచ్చినట్లు వైద్యులు తెలిపారు. వైద్యశిబిరానికి వచ్చిన 46 మంది వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లివర్ వ్యాధులను ముందుగానే గుర్తిస్తే చికిత్స సులభంగా ఉంటుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాదపడే వారు, ఆల్కహాలు ఎక్కువగా తీసుకునే వారు, మధుమేహం ఇతర జబ్బులతో బాధపడే వారు లివర్ గట్టితనాన్ని పరీక్షించుకునేందుకు ఫైబ్రోస్కాన్ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. హెపటైటిస్‌ను ముందుగా గుర్తించకపోతే రోగికి ప్రాణాలకు ప్రమాదం ఉంటుందని తెలిపారు.

సినిమాగైడ్

థియేటర్ --- సినిమా

సత్యం --- ఫిదా
రత్నమహల్---లై
గోపి ---జయజానకి నాయక
సాయిసరోజ్ -- లై
తులసీరాం --- జయ జానకి నాయక
జయరాం ---దువ్వాడ జగన్నాథం
గోరంట్ల సినిమాస్ స్క్రీన్స్‌లలో----
నక్షత్రం, గౌతమ్‌నంద, లై, జయజానకి నాయక, టాయ్‌లెట్

వైభవంగా ఆదిశంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ఠ


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వేద పండితులు

ఒంగోలు కల్చరల్: జగద్గురు ఆదిశంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శనివారం ఉదయం ఒంగోలు బాపూజీ గోసంరక్షణ శాల ఆవరణలో వైభవంగా జరిగింది. ప్రతిష్ఠలో భాగంగా శనివారం ఉదయం నుంచి గణపతి పూజ, పుణ్యాహ వాచనం, పంచగవ్య ప్రాసన, యోగినీ నక్షత్ర నవగ్రహ వాస్తు మండపారాధన, ధాన్యాధివాసం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠను వేదపండితులు వేమూరి సంతోష్‌శర్మ ఆధ్వర్యంలోని పండిత బృందం శాస్త్రోక్తంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బాపూజీ గోసంరక్షణ సంఘం అధ్యక్షుడు గ్రంధి వెంకటసుబ్బారావు, జ్ఞానసింధు అధ్యక్షుడు పరమాత్ముని రామచంద్రమూర్తి, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కో ఆర్డినేటర్ కామరాజుగడ్డ కుసుమకుమారి, గాయత్రి ఆధ్యాత్మిక మండలి అధ్యక్షుడు మైనంపాటి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్మయామిషన్‌కు చెందిన శీలానంద మాతాజీ, హృషీకేశ చైతన్యలు ప్రసంగాలు చేశారు.

మహాలక్ష్మి ఆలయ జీర్ణోద్ధరణకు శంకుస్థాపన


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జనార్దన్ దంపతులు

ఒంగోలు కల్చరల్: కొత్తపట్నం రోడ్డులోని మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం జీర్ణోద్ధరణ వీలైనంత త్వరగా పూర్తిచేసి పూర్తిచేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అన్నారు. శనివారం ఉదయం జరిగిన దేవస్థాన జీర్ణోద్ధరణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ దేవస్థాన జీర్ణోద్ధరణను డోనర్ పథకం కింద పూర్తిచేసి దేవాదాయ శాఖకు అప్పగించే విధంగా దేవాదాయ శాఖ కమిషనరు ఉత్తర్వులు ఇచ్చినట్లు సహాయ కమిషనరు వెండిదండి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దీని ప్రకారం దేవస్థాన ట్రస్టుబోర్డు చైర్మన్ మంచాల వెంకటేశ్వర్లు జీర్ణోద్ధరణ పనులు చేసి దేవస్థానాన్ని తిరిగి దేవాదాయ శాఖకు అప్పగిస్తారు. వేదపండితులు జీర్ణోద్ధరణ శంకుస్థాపనను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ గుంటూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సి.హెచ్.శ్రీనివాసులు, ఒంగోలు సహాయ కార్యనిర్వాహక ఇంజనీరు ఎ.మురళీమోహన్, ఆలయ కార్యనిర్వహణాధికారి బోడపాటి శ్రీనివాసరావు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు శాంతి ర్యాలీ

ఒంగోలు కలెక్టరేట్ : మత విశ్వాసం మానవులు శాంతియుతంగా, సామరస్యంతో జీవనం చేయడానికి దోహదపడాలని కోరుతూ ఆదివారం నగరంలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జమియతుల్ ఉలమా జిల్లా అధ్యక్షుడు మౌలానా సయ్యద్ రఫీఖాస్మి తెలిపారు. స్థానిక సంస్థ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం గల మనదేశంలో సర్వమానవ సోదర భావం, పరస్పర సదవగాహన, సద్భావన, జన సామాన్యంలో అంతర్వాహినిలా ప్రవహించాలన్నారు. ఈ ర్యాలీ ఆదివారం ఉదయం 11 గంటలకు స్థానిక పోలీస్ క్వార్టర్స్ మసీదు దగ్గర ఉన్న జమియతుల్ ఉలమా కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో కులమతాలకు అతీతంగా ప్రజానీకం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మౌలానా అబ్దుల్ రహీం రషాది, కార్యదర్శి హఫీజ్ అహ్మద్ షరీఫ్, జాయింట్ సెక్రటరీ హఫీజ్ సయ్యద్ అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీలో జీఎస్టీని రద్దు చేయాలి

ఒంగోలు కలెక్టరేట్ : లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఎల్ఐసీ)లో ప్రవేశపెట్టిన జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఎల్ఐసీ ఏఓఐ జోనల్ కార్యదర్శి పి.ఎల్.నరసింహారావు డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల కార్యాలయంలో శనివారం జరిగిన ఎల్ఐసీ ఏజెంట్ల ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ ఏఓఐ) డివిజన్ సమావేశానికి డివిజన్ అధ్యక్షుడు నల్లూరి వెంకటరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో నరసింహారావు మాట్లాడుతూ పీఎల్ఐ పాలసీలకు జీఎస్టీ రద్దు చేశారని, అందువల్ల ఎల్ఐసీ పాలసీలపై కూడా రద్దు చేయాలని కోరారు. ఎల్ఐసీ ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 2వ తేదీన నిర్వహించిన ధర్నా విజయవంతంగా ముగిసిందని, అదే స్ఫూర్తితో సమస్యల పరిష్కారం కోసం ముందుకు పోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి సిహెచ్.అప్పలనాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.బాలచంద్రం, ఎం.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా చీదెళ్ళ సుబ్బారావు, జి.శ్రీనివాసులు, అధ్యక్షుడిగా రాగిపిండి రామకోటిరెడ్డి, కార్యదర్శిగా షేక్ మస్తాన్, ఉపాధ్యక్షుడిగా ఎం.మల్లికార్జునరెడ్డి, సహాయ కార్యదర్శిగా ఎసకే బాషా, కోశాధికారిగా ఎం.చిన్నయ్యతో పాటు మరో ఆరుగురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

నేడు పశుగణాభివృద్ధి నూతన భవనం ప్రారంభోత్సవం

ఒంగోలు కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక రంగరాయుడు చెరువు వద్ద నూతనంగా నిర్మించిన భవనాన్ని ఆదివారం ఉదయం ప్రారంభించనున్నారు. ఈ భవనాన్ని శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాద్ ప్రారంభించనుండగా ముఖ్యఅతిథులుగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ, మార్కెటింగ్ శాఖ మంత్రి సిహెచ్.ఆదినారాయణరెడ్డి, అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్‌లు పాల్గొనున్నారు. విశిష్ట అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు, ఒంగోలు లోక్‌సభ సభ్యుడు వై.వి.సుబ్బారెడ్డి, శాసనమండలి సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, మాగుంట శ్రీనివాసులురెడ్డి తదితరు ప్రముఖులు పాల్గొననున్నారు.

బీసీల ప్రయోజనాల కోసం రాజధానిలో వంద ఎకరాలు కేటాయించాలి

ఒంగోలు కలెక్టరేట్ : బీసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర రాజధానిలో వంద ఎకరాల భూమిని కేటాయించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కానుగుల నాగేశ్వరరావు కోరారు. స్థానిక ఉగ్గలకుంటలోని బీసీ కులాల అరామ క్షేత్రంలో బీసీ సంఘాల ఐక్యవేదిక సమావేశానికి కో కన్వీనరన్ మద్దులూరి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని జనాభాలో బీసీలు 50 శాతానికి పైగా ఉండి 139 ఉపకులాలు ఉన్నాయని తెలిపారు. వెనుకబడిన వర్గాల అరాధ్య దైవమైటువంటి జ్యోతిరావుపూలే స్మారక అధ్యయన కేంద్రం ఏర్పాటు చేసి బీసీ కులాల సామాజిక ప్రయోజనాల కోసం బీసీ భవన సముదాయాన్ని ఏర్పాటు చేసే విధంగా ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ పిల్లుట్ల సుధాకరరావు మాట్లాడుతూ రాజధానిలో వంద ఎకరాల భూమిని కేటాయించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్ ద్వారా ముఖ్యమంత్రిని కలిసేందుకు ప్రయత్నాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్.కె.మీరామొహిద్దీన్, ఎస్.కె.మీరావలి, నట్టం పురంధర దాసు, కె. ఈశ్వరయ్య, స్వర్ణ మల్లికార్జునరావు, చేజర్ల రామలింగం, వి.వి.హరనాథ్, చేజర్ల మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ట్రావెల్ బస్సు అతివేగం

తప్పిన పెనుముప్పు

ఒంగోలు క్రైం : ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అతివేగంగా నడపడం వల్ల ప్రమాదం జరిగింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం లేకుండా పెను ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఒంగోలు వైపు నుంచి విజయవాడకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అతివేగంగా వెళుతూ శనివారం జాతీయ రహదారిపై మంగమ్మ కళాశాల సమీపంలో ముందు ఉన్న లారీని ఢీకొట్టింది. అదే సమయంలో బస్సు వెనుక ప్రయాణిస్తున్న గూడ్స్ క్యారియర్ లారీ వేగాన్ని ఆపుకోలేక బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సు ముందుభాగం, వెనుక భాగం దెబ్బతింది. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగలేదు. బస్సుడ్రైవర్ వేగంగా నడపడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని లారీడ్రైవర్ తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



దెబ్బతిన్న ట్రావెల్ బస్సు వెనుక భాగం

15న మదర్సాలలో పతాకాలను ఎగురవేయాలి

ఒంగోలు కలెక్టరేట్ : భావి భారతపౌరులుగా తీర్చిదిద్దడంతో పాటు దేశభక్తిని చాటి చెప్పేందుకు ఈనెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మదర్సాలలో నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి షేక్ ఖలీఫాతుల్లా బాషా కోరారు. ఒంగోలులో శనివారం జరిగిన మైనార్టీ మోర్చా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వేడుకలను మదర్సాలలో కూడా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్.డి.గౌస్, పఠాన్ సాజిద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రవీంద్రభారతిలో కృష్ణాష్టమి వేడుకలు

ఒంగోలు విద్య : అంజయ్యరోడ్డులోని రవీంద్రభారతి స్కూలులో శనివారం ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీన్ రెడ్డి ప్రవీణ్, ప్రిన్సిపాల్ టి.పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.